THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

డిసెంబర్, 2008

వెల. రూ. 7-00

అమరజీవి చెన్నుపాటికి జోహార్లు

సమస్యల పరిష్కారానికి ..నై..నై..! అరెస్టులకు మాత్రం..సై..సై..!

యుటిఎఫ్ సామూహిక నిరాహార దీక్షల దృశ్యాలు

రంగారెడ్డి జిల్లా

కృష్ణా జిల్లా

నల్గొండ జిల్లా

ప్రకాశం జిల్లా

గుంటూరు జిల్లా

వరంగల్ జిల్లా

అనంతపురం జిల్లా

ఆదిలాబాద్ జిల్లా

తూర్పు గోదావరి జిల్లా

మెదక్ జిల్లా

శ్రీకాకుళం జిల్లా

డిప్యూటీ డిఇఓగా ఎంపికైన బి. వెంకటనర్సమ్మ ఎస్.ఎ.
జెడ్‌పిహెచ్ఎస్ కేసనకుర్రు పాలెం, తూర్పుగోదావరి జిల్లా

ఉద్యోగ విరమణ అభినందనలు

ఎన్.జె. లివింగ్స్టన్ దంపతులు
హెచ్.ఎం. జెడ్.పి. హైస్కూల్, పాలచర్ల,
తూర్పుగోదావరి జిల్లా, రాష్ట్ర అవార్డు గ్రహిత

వివాహ శుభాకాంక్షలు



వి. చంద్రారెడ్డి కుమారుడు
రాజశేఖర్‌రెడ్డి, భార్గవిల వివాహం
పీలేరు, చిత్తూరు జిల్లా.

రేపల్లె రామకోటేశ్వరరావు కుమారుడు
సురేష్, లావణ్యల వివాహం
కొల్లిపర, గుంటూరు జిల్లా.

ఉద్యోగ విరమణ అభినందనలు

బొమ్మన భాస్కరరావు
పెద్దాపురం (టౌన్), తూర్పుగోదావరి జిల్లా.

1 uvo1A484

ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

డిసెంబర్, 2008

సంపుటి : 34 సంచిక : 12

సంపాదక వర్గం

చావ రవి, ప్రధాన సంపాదకులు

ఐ. వెంకటేశ్వర రావు

మోతుకూరి సంయుక్త

ఎ.వి. సత్యనారాయణ

ఆర్. నరసింహాచారి

ఈ సంచికలో .....

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా సి. కమల కుమారి - 2
ఉద్రిక్తంగా మారిన చలో అసెంబ్లీ -3
పిఆర్‌సికి యుటియఫ్ ప్రతిపాదనలు - 4
విద్యా బిల్లుకు మోక్షం ఎప్పుడు? - 5
ప్రియమైన అమ్మకు (బహుమతి పొందిన 'కథ') - 7
బదిలీలు, ప్రమోషన్లపై యుటియఫ్ సూచనలు - 9
బహుమతి పొందిన కవితలు - 10
ముంబాయి దాడులు, భారత్ అనుసరించాల్సిన.... - 11
ఎం.జె. మాణిక్య రావు సంతాప సభ - 13
పాఠశాల విద్య ముక్కలైతే నష్టం - 13
అప్రెంటీస్ సమస్యలపై నిరంతర పోరాటం - 14
నల్గొండలో రాష్ట్ర మహాసభల ఏర్పాట్లు -14
మహాసభలు - మన కర్తవ్యాలు - 15
ఉద్యోగులు - ఆదాయపు పన్ను - 16
సమ్మెలో ఉపాధ్యాయుల గెలుపు - జాక్టో ఓటమి -18
ప్రశ్నోత్తరాలు - 19
యుటియఫ్‌పై దుష్ప్రచారాన్ని త్రిప్పి కొట్టండి - 20
ఉద్యమ వార్తలు - 23
మండల శాఖల ఎన్నికలు - 30
ప్రభుత్వ ఉత్తర్వులు -31

సంవత్సర చందా : రూ. 70-00

విడిప్రతి : రూ. 7-00

SBI Online A/c No. 30206957939

ఐక్య ఉపాధ్యాయ

గగన్ మహల్ రోడ్ నెం. 7,

దోమల్‌గూడ, హైదరాబాద్-29.

Ph.No. : 040-27636840
Fax. No. : 040-27650366
MobileNo. : 9490300573
Website : www.aputf.org.
E-mail : ikyopadhyaya@yahoo.co.in
ikyopadhyaya@gmail.com

చెన్నుపాటి వారసత్వం కొనసాగించుదాం!

ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు, అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య భౌతికంగా మరణించి 40 సం॥లు గడించింది. అయినా ఆయన ఆశయాలు, ఆలోచనలు యుటియఫ్ రూపంలో సజీవంగానే ఉన్నాయి. చెన్నుపాటి ఆశయాల వారసత్వంతో సమైక్య ఉపాధ్యాయ ఉద్యమ సంస్థగా ఆవిర్భవించినదే ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్. గత 35 సం॥లుగా పాలకుల వర్గ స్వభావాన్ని సక్రమంగా అంచనా వేసుకొని, వారి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు, ఉపాధ్యాయుల ప్రయోజనాల పరిరక్షణకై సమరశీల పోరాటాలను నిర్వహిస్తున్నది. తద్వారా చెన్నుపాటి భావాలకు ఏకైక వారసత్వం యుటియఫ్‌దేనని ఆచరణాత్మకంగా నిరూపించుకున్నది. ప్రతి పరీక్షా సమయంలోనూ ఉపాధ్యాయులను అంటి పెట్టుకొని వుండటం అందరికీ అంత సులభం కాదు. అవకాశవాదులు, అసూయాపరులు అడుగడుగునా కల్పించే ఆటంకాలను, ఏ విలువలకూ కట్టుబడి వుండలేని వారితో ఐక్య ఉద్యమాలలో ఎదురయ్యే ఇబ్బందులను, స్వార్ధపరుల కుతంత్రాలను, పాలకుల కుట్రలను అర్థం చేసుకొని, అప్రమత్తంగా ఎదుర్కొని, స్వంత వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూ అజేయంగా పురోగమించటం సమాజ గమనం పట్ల శాస్త్రీయ అవగాహన కలిగిన యుటియఫ్‌కు మాత్రమే సాధ్యమన్న విషయం ఇటీవల ఉపాధ్యాయుల సమ్మె సందర్భంగా మరొకసారి రుజువైంది.

పాలకుల ఉత్తుత్తి హామీలను నిజమని తాము భ్రమపడి, ఉపాధ్యాయులను భ్రమింప జేయజూసిన కొందరు, ఆ భ్రమలకు లోనుగాకుండా ఉపాధ్యాయుల ప్రయోజనాల కోసం నిలబడిన యుటియఫ్‌పై నిందలు వేయజూస్తున్నారు. ఉపాధ్యాయుల ఐక్య ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి పాలకులు పన్నిన కుట్రలో పావులుగా మారిపోతున్నారు. రాజుని మించిన రాజ భక్తిని ప్రదర్శిస్తున్నారు. ఉపాధ్యాయుల చారిత్రాత్మకమైన సమ్మె సందర్భంగా నవంబర్ 3న ముఖ్యమంత్రి తో జరిగిన చర్చలలో 12 సమస్యలలో 10 సమస్యలు పరిష్కారమైనాయని ప్రకటించారు. అప్రెంటిస్ సమస్యలపై గట్టి హామీ లభించిందన్నారు. (మినిట్స్‌లో అలాలేదనుకోండి) సమ్మె ముగిసి నెల రోజులు గడిచిన తర్వాత కూడా సమ్మె జీతం మినహా ఏ జి.ఓ. ఇంత వరకు రానేలేదు. డిసెంబర్ 3న యుటియఫ్ నిర్వహించిన చలో అసెంబ్లీ పోరాటం సందర్భంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అప్రెంటిస్ సమస్యలపై శాసనమండలిలో 311 నిబంధన క్రింద ఇచ్చిన నోటీస్‌పై జరిగిన చర్చకు విద్యామంత్రి ఇచ్చిన సమాధానంలో కూడా వచ్చే ఆర్థిక సంవత్సరంలో పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మాత్రమే అనగలిగారు. ఆ మేరకైనా ప్రభుత్వం కట్టుబడి సానుకూల నిర్ణయం తీసుకుంటుందన్న నమ్మకం ఆచరణలో కన్పించటంలేదు.

1989 నుండి 94 వరకు అధికారంలో వున్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ళలో ఒక్క డిఎస్‌సి కూడా నిర్వహించలేకపోయింది. 94లో ఎన్నికలకు ముందు హడావుడిగా డిఎస్‌సిని ప్రకటించింది. 221 జి.ఓ. ద్వారా అప్రెంటిస్ విధానాన్ని తీసుకువచ్చింది. ఆ జి.ఓ.లోని రూల్ 19లో 2 సం॥ల అప్రెంటిస్ సర్వీస్ ప్రొబెషన్‌కు పరిగణించబడుతుందని చెప్పబడింది. గత 14 సం॥లుగా అదే విధానం కొనసాగించ బడింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఈ ప్రభుత్వం తన ఐదేళ్ళ కాలంలో రెండో డిఎస్‌సిని ఎన్నికలకు 4 నెలల ముందుగా 50 వేలకుపైగా ఖాళీలతో భారీ డిఎస్‌సిని ప్రకటించింది. ఈ పోస్టుల భర్తీ కోసం జి.ఓ. 221లోని నియామక నిబంధనలను కాదని జి.ఓ. 161ని తీసుకువచ్చింది. ఈ జి.ఓ.లోని రూల్ 18లో "రెండు సం॥ల అప్రెంటిస్ విధానాన్ని కొనసాగిస్తూ, ఆ కాలాన్ని "ప్రొబెషన్‌కు పరిగణిస్తామనే" మాటను మాత్రం ఎగురగొట్టేసింది. ఇప్పటివరకు ఆ సర్వీసు ప్రొబెషన్‌కు పరిగణించబడినందు వల్ల రెగ్యులరైజేషన్‌కు, సీనియార్టీకి, రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా సెలవులు పొందడానికి అవకాశం ఉండింది. ఇక మీదట అలాంటి అవకాశం లేకుండా అప్రెంటిస్ సర్వీస్ రెండేళ్ళ కాలం ఎందుకూ కొరగాకుండా పోయే ప్రమాదం దాపురించింది.

అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని, నష్టపోయిన సర్వీసుకు రక్షణ కల్పించేందుకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, పెన్షన్‌కు పరిగణించాలని ఉపాధ్యాయులు, సంఘాలు పోరాడుతూవుంటే సానుకూలంగానే ఉన్నానని నమ్మబలుకుతున్న ప్రభుత్వం అసలు రంగు ఈ జి.ఓ. ద్వారా వెల్లడైంది. ఇదొక్కటేనా! ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం తీసుకువచ్చింది. ఏకపక్షంగా యాక్ట్ 1/2005, 37/2005లను తీసుకువచ్చి వెనుకటి తేదీల నుండి పండితులు, ఎయిడెడ్ టీచర్లు పొందిన ప్రయోజనాలను రద్దు చేసింది. ఏకీకృత సర్వీసు రూల్స్ నెపంతో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించకుండా కాలహరణం గావిస్తున్నది. సమస్యలు పరిష్కరించమని కోరుతూ ఉద్యమించిన ఉపాధ్యాయులపై లాఠీలు, అరెస్టులు ప్రయోగించి అణచి వేస్తున్నది. మీదు మిక్కిలి సంఘాలను చీల్చి, ఐక్య వేదికలను విచ్ఛిన్నం చేసి సంఘటిత శక్తిని బలహీనపర్చేందుకు ఉద్దేశ్యపూర్వకంగా ప్రయత్నాలు చేస్తున్నది. ఇవన్నీ చాలవా ఈ ప్రభుత్వ స్వభావాన్ని అంచనా వేయటానికి ?

బ్రిటీష్ ప్రభుత్వం విభజించు పాలించు నీతిని అమలు జరిపిన క్రమంలో చేసిన చట్టాలను ఆసరాగా చేసుకొని 1951లో అప్పటి ప్రభుత్వం ఉపాధ్యాయులకు రాష్ట్ర వ్యాపిత సంఘం పెట్టుకునే హక్కు లేదని ప్రకటించి వేధింపులకు పాల్పడితే మద్రాసు హైకోర్టులో సవాలు చేసి సంఘ స్వాతంత్ర్యాన్ని సాధించి విశ్వవ్యాప్త ప్రశంసలు పొందిన ఘనచరిత్ర ఆనాటి చెన్నుపాటి నాయకత్వంలోని ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌ది. తుది శ్వాస వరకు నిజాయితీ, నిబద్ధతలతో పీడితోపాధ్యాయుల పక్షాన నిఖరంగా పోరాడి సంఘం ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మేరునగ ధీరుడు కామ్రేడ్ చెన్నుపాటి . ఆయన వారసత్వాన్ని కొనసాగించటమంటే సంవత్సరానికొక్కసారి ఆయన వర్ధంతిని మొక్కుబడిగా నిర్వహించుకోవటం కాదు. సంఘం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో, నాయకులు వేసే ప్రతి అడుగులోన,చేసే ప్రతి ఆలోచన వెనుక కామ్రేడ్ చెన్నుపాటి ఆశయాలు, ఆలోచనా విధానం అంతర్లీనమై వుండాలి. అటువంటి పోరాట వారసత్వం యుటియఫ్‌కు మాత్రమే స్వంతమైనందుకు గర్వపడుతూ దానిని తుదివరకు కొనసాగించుదాం! ♦

ఉత్తర తెలంగాణా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి

శ్రీమతి

సి.కమల కుమారి

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గానికి ఉప ఎన్నికలు డిసెంబర్ 15న జరుగనున్నాయి. ఈ ఎన్నికలలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల అభ్యర్థిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి సి.కమల కుమారి రంగంలో నిలిచారు.

58 సంవత్సరాల వయస్సుగల కమల కుమారి గత 34 సంవత్సరాలుగా ఆదిలాబాద్ జిల్లాలో ఉపాధ్యాయినిగా పని చేస్తూ 2008 అక్టోబర్ 31న జడ్‌పియస్‌యస్ బెల్లంపల్లి నుండి ఉద్యోగ విరమణ పొందారు. అభ్యుదయ భావాలతో వృత్తిలో చేరిన నాటి నుండే ఉపాధ్యాయ ఉద్యమంలో చురుకుగా పని చేశారు. గత 25 సంవత్సరాల నుండి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల పోరాటాలన్నింటిలో భాగస్వామిగా వున్నారు. యుటిఎఫ్ మహిళా విభాగం కన్వీనర్‌గా వ్యవహరిస్తూ మహిళా ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారానికి నిర్వహించిన పలు ఉద్యమాలకు నాయకత్వం వహించారు. అక్షరాస్యత, ప్రజాసైన్స్, సారావ్యతిరేక ఉద్యమాలలో సైతం చురుకుగా పాల్గొన్నారు. యుటిఎఫ్‌తో పాటు పలురాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, వీరి అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నాయి. పోటీ చేస్తున్న వారిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల, కార్మికుల, మహిళల ఏకైక ప్రతినిధి ఈమె ఒక్కరే కావడంతో సంఘాలు అనుబంధాల కతీతంగా పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు కమల కుమారి గారికి మద్దతు పలుకుతున్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలోని పట్టభద్రులందరూ కమల కుమారి గారికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని యుటిఎఫ్ విజ్ఞప్తి చేస్తున్నది.

రాష్ట్ర కార్యదర్శి సి.కమలకుమారి గెలుపును కాంక్షిస్తూ యంఎల్‌సి ఎన్నికల నిధికి విరాళాలివ్వండి

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సి.కమల కుమారి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల ప్రతినిధిగా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆమె గెలుపును కాంక్షిస్తూ యుటిఎఫ్ ఎమ్మెల్సీ ఎన్నికల నిధికి దాతల నుండి ఆర్థిక సహకారాన్ని అర్థిస్తున్నాము.

దాతలు నేరుగా లేదా యం.ఓ / డిడి ద్వారా లేదా ఆంధ్రాబ్యాంక్ ఆన్‌లైన్ యుటిఎఫ్ అకౌంట్ నెం. 15677కు జమ జేయటం ద్వారా తమ విరాళాలు పంపవచ్చు. దాతల వివరాలు ఐక్య ఉపాధ్యాయలో ప్రచురించబడతాయి. డిసెంబర్ 7వ తేది నాటికి రాష్ట్ర కేంద్రానికి అందిన విరాళాలు ప్రకటిస్తున్నాము.

1.	**జి. ఉషారాణి,** జిల్లా కార్యదర్శి,నల్గొండ	5000
2.	**ఎం. సంయుక్త,** హైదరాబాద్	5000
3.	**బోడేపూడి విజ్ఞాన కేంద్రం,** ఖమ్మం	1500
4.	**బాలాజీ వరప్రసాద్,** జడ్‌పిహెచ్‌యస్,కేసనకుర్రు తూ॥గో	1120
5.	యుటిఎఫ్ తాళ్ళరేవు (మం) శాఖ, తూ॥గో	1000
6.	**బి.మల్లీశ్వరి,** యంపిడిఓ, దుమ్ముగూడెం, ఖమ్మం	1000
7.	యుటిఎఫ్ ఖమ్మం టౌన్ కమిటీ, ఖమ్మం	1000
8.	**బి.వెంకటరమణ,** మొలకల చెరువు,చిత్తూరు	1000
9.	యుటిఎఫ్ దుర్గి, మండలశాఖ,గూంటురు	600
10.	యుటిఎఫ్ ముమ్మిడివరం, మండల శాఖ,తూ॥గో	500
11.	యుటిఎఫ్ ప్రత్తిపాడు, మండల శాఖ,తూ॥గో	500
12.	యుటిఎఫ్ కిర్లంపూడి,మండల శాఖ,తూ॥గో	500
13.	యుటిఎఫ్ రావులపాలెం, మండల శాఖ,తూ॥గో	500
14.	యుటిఎఫ్ కొత్తపేట,మండల శాఖ,తూ॥గో	500
15.	యుటిఎఫ్ రాయవరం, మండల శాఖ,తూ॥గో	500
16.	**పి.జె.వి. అరుణ్ పాణి,** భద్రాచలం, ఖమ్మం	500
17.	**యం.నర్సింహారావు,** చంద్రుగొండ, ఖమ్మం	500
18.	**ఐ.వెంకటేశ్వరరావు,** హైదరాబాద్	500
19.	**యన్.నారాయణ,** హైదరాబాద్	500
20.	**సిహెచ్. సుభాస్ చంద్రబోస్,** హైదరాబాద్	500
21.	**సిహెచ్. రమాకుమారి,** హైదరాబాద్	500
22.	**ఎ. రమాదేవి,** కామేపల్లి, ఖమ్మం	500
23.	**యం. ఇందిరా జ్యోతి,** పాల్వంచ, ఖమ్మం	500
24.	**పి. కృష్ణమూర్తి,** హైదరాబాద్	500
25.	**ఎన్. రమణయ్యశాస్త్రి,** హైదరాబాద్	500
26.	**ఎం.ఏ.కె. దత్,** హైదరాబాద్	500
27.	**వి.ఎల్. నరసింహరావు,** ఇరగవరం (మం॥) ప॥గో	300
28.	**జి. ఉమాదేవి,** కామేపల్లి, ఖమ్మం	216
29.	**సిహెచ్. నర్సింహాచారి,** ఏన్కూరు, ఖమ్మం	200
30.	**వి.సోని,** జడ్‌పిహెచ్‌యస్, కేసన కుర్రుపాలెం, తూ॥గో	100
31.	**వి.వి. శ్రీరామ మూర్తి,** పశువుల్లంక,ఐపోలవరం (మం॥),తూ॥గో	100
32.	**జి.వెంకటేశ్వర్లు,** జడ్‌పిహెచ్‌యస్, పొద్దుటూర్, రంగారెడ్డి	100
33.	**యస్.విజయ భారతి,** వైరా, ఖమ్మం	100

ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించని ప్రభుత్వం

ఉద్రిక్తంగా మారిన యుటీయఫ్

చలో అసెంబ్లీ

ఉపాధ్యాయుల అప్రెంటిస్ సమస్యలు, స్పెషల్ విద్యావాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ చేపట్టిన దశల వారీ ఆందోళనల్లో భాగంగా డిసెంబర్-3న జరిగిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమం ఉద్రిక్తంగా సాగింది. కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు కల్పించింది. బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు నుండి ఉపాధ్యాయుల మహా ర్యాలీ ప్రారంభం కావాల్సి వుండగా పోలీస్ అధికారులు ర్యాలీకి అనుమతి ఇవ్వకుండా అవరోధం కల్పించడంతో ఇందిరాపార్క్ వద్దే బహిరంగ సభ నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ. వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో టిడిపి నాయకులు కడియం శ్రీహరి, పి.విజయరామా రావు, సిపిఎం శాసనసభాపక్ష ఉప నాయకుడు గఫూర్ తదితరులు ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండించారు. సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం ఉద్యమానికి రాజకీయ రంగు పులుముతున్నదని విమర్శించారు. ఉపాధ్యాయుల పోరాటానికి మద్దతు ప్రకటిస్తూ, సమస్యల్ని శాసనసభలో ప్రస్తావిస్తామని హామీ యిచ్చారు. శాసన మండలి సభ్యులు కె. నాగేశ్వర్, కె. జార్జివిక్టర్, కె.ఎస్. లక్ష్మణరావు, ఎంవిఎస్. శర్మ, వి. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన అస్థిత్వంపై గ్యారెంటీ లేని ప్రభుత్వం ఏప్రిల్ తర్వాత ఉపాధ్యాయుల సమస్యల్ని సానుభూతితో పరిశీలిస్తాననడం హాస్యాస్పదం అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే ఉపాధ్యాయులు ప్రభుత్వం పట్ల కనీస సానుభూతి కూడా చూపెట్టరని హెచ్చరించారు. కొందరు ఎమ్మెల్సీలు తామే ఉపాధ్యాయులకు అసలుసిసలు ప్రతినిధులమని భ్రమల్లో ఉన్నారనీ, కానీ అన్ని క్యాడర్ల ఉపాధ్యాయులు ఓట్లు వేసిన తామే ఉపాధ్యాయులకు అసలైన ప్రతినిధులమన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్. నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కన్నా, ఉపాధ్యాయ ఉద్యమాన్ని చీల్చడానికి ఎక్కువ శ్రద్ధ చూపెడుతున్నదని విమర్శించారు. ముఖ్యమంత్రి ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు సంఘాల సభలకు వచ్చి హామీలు గుప్పించిన సంగతి మరచి, ఇప్పుడు ఉద్యమానికి రాజకీయ రంగు పులమడం తన ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. సమ్మె జరుగుతున్నంత కాలం సమ్మె శిబిరాల్ని సందర్శించని ఎమ్మెల్సీలు మోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి సమ్మె విరమణకు ముందు వెలుగులోకి రావడం ఎవరిపై ప్రేమతోనో ఉపాధ్యాయులు అర్థం చేసుకోగలరన్నారు. ఎన్నికల్లో గెలవడం కోసం రాజకీయ నాయకుల చుట్టూ తిరిగిన వీరు యుటియఫ్ చేపట్టిన ఉద్యమాలకు రాజకీయాల్ని ఆపాదించడం దయ్యాలు వేదాలు వల్లె వేసినట్లుగా ఉందని విమర్శించారు. ముఖ్యమంత్రికి ఆగ్రహం కలగకూడదని సమ్మె విరమణకు ప్రయత్నించిన వీరు, వీరి సంఘాలు ఏ ఎజెండాతో సమ్మెలో పాల్గొన్నారో బహిర్గత పర్చాలని డిమాండ్ చేశారు. స్వప్రయోజనాల కోసం ఉపాధ్యాయుల ప్రయోజనాల్ని తాకట్టు పెట్టిన మోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డి ఉపాధ్యాయ ప్రతినిధులని చెప్పుకోవడం సిగ్గుచేటని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

అదే రోజు ఉపాధ్యాయ సమస్యలపై శాసనమండలిలో చర్చించడానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఒత్తిడి తేవడంతో 311 నిబంధన క్రింద చర్చకు అనుమతించిన ప్రభుత్వం చర్చను వాయిదా వేయడంతో సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అవగతమయింది. దీనితో ఉపాధ్యాయులు అసెంబ్లీని ముట్టడించడానికి సంసిద్ధులైనారు. అప్పటికే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు పలు రకాల ఏర్పాట్లు చేశారు. పార్కుకు ఇరువైపులా ఫెన్సింగ్ వేసి వేయిమంది పోలీసులు తాళ్ళతో ఉపాధ్యాయుల్ని అడ్డుకున్నారు. 10 వేలకుపైగా ఉపాధ్యాయులు పోలీసు అడ్డంకుల్ని ఛేధించుకొని వెళ్ళడానికి ప్రయత్నించడంతో ఇందిరాపార్కువద్ద 2 గంటల పాటు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పెనుగులాటల మధ్య పోలీసులు వేలమంది కార్యకర్తల్ని అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. అరెస్టు చేసే క్రమంలో పోలీసులు కొంతమంది ఉపాధ్యాయుల గొంతునొక్కి, పిడిగుద్దులు గుద్దారు. పెనుగులాటలో కొంతమందికి గాయాలయ్యాయి.

అనంతరం అరెస్టయిన ఉపాధ్యాయులతో గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో సభ నిర్వహించారు. డి. రామిరెడ్డి తదితర ఎమ్మెల్సీలు, యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేంత వరకూ పోరాటాన్ని ఆపమని ప్రతినబూనారు. బదిలీలు, ప్రమోషన్ల విషయమై విద్యాశాఖ అధికారులు, మంత్రి మధ్య సమన్వయం లేక రోజుకో ప్రకటన ఇస్తున్నదనీ, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

పిఆర్‌సికి యుటియఫ్

ప్రతిపాదనలు - ముఖ్యాంశాలు

2008 పే రివిజన్ కమీషన్‌కు యుటియఫ్ పక్షాన ప్రతిపాదనలు రూపొందించుటకు రాష్ట్ర గౌరవాధ్యక్షులు సిహెచ్. సుభాష్‌చంద్రబోస్ అధ్యక్షతన, ఐ. వెంకటేశ్వర రావు, ఎన్. నారాయణ, డి. రామిరెడ్డి, కె. వెంకట్రావు, ఏ. నర్సిరెడ్డి, సిహెచ్. రవిలు సభ్యులుగా సబ్ కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ గత పిఆర్‌సిలను, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలను పరిశీలించి ధరలు, ద్రవ్యోల్బణం పరిస్థితిని అధ్యయనం చేసి పిఆర్‌సి 2008కి యుటియఫ్ పక్షాన ప్రతిపాదనలను రూపొందించింది. ఈ ప్రతిపానదలలో కనీస వేతనం, ఫిట్‌మెంట్, ఇంక్రిమెంట్ రేటు జెఏసి ప్రతిపాదనలకు దగ్గరగా ఉన్నందు వల్ల కమిటీ చర్చించి యుటియఫ్ ప్రతిపాదనలో స్వల్పంగా మార్పు చేసి జెఏసి ప్రతిపాదించిన మాస్టర్ స్కేలును యదాతథంగా తీసుకోవడం జరిగింది. ఉపాధ్యాయులకు సంబంధించిన ప్రత్యేకమైన స్కేళ్ళు, ఇతర అలవెన్సులపై ప్రత్యేకంగా సూచనలు చేయనైనది. స్థలా భావం వల్ల అందులోని ముఖ్యాంశాలను మాత్రమే ప్రచురిస్తున్నాము.

1. కనీస వేతనం రూ. 8120/-
2. గరిష్ఠ వేతనం రూ. 76130/-
3. కనిష్ఠ, గరిష్ఠ వేతనముల మధ్యనిష్పత్తి : 1:9.5
4. ఫిట్‌మెంట్ : 56%
5. ఇంక్రిమెంటు రేటు : 3%
6. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ :8,16,24 సం॥
7. ఇంటి అద్దె :
   - గ్రామీణ ప్రాంతాలకు : 12.5%
   - మున్సిపల్ పట్టణాలు : 15.5%
   - అన్ని జిల్లా కేంద్రాలకు : 20%
   - అన్ని నగర ప్రాంతాలకు : 25%
   - మహానగర ప్రాంతాలకు : 30%
8. ప్రతిపాదిత మాస్టర్ స్కేలు : రూ. 8120 -260 -8900 -280-9740-310-10670 -330-11660 -370-12770 -400- 13970 - 440 - 15290 - 480-16730 -520-18290 -570 -20000-620-21860-680-23900 -740 - 26120 - 810 - 28550 - 890-31220-970-34130-1060 -37310 - 1160 -40790 - 1270 - 44600-1390-48770 - 1510 - 53300 - 1660-58280 -1810 - 63710 -1980 -69650 -2160-76130.

టీచర్ల స్కేల్స్

Category III స్కేలు	12400-370-12770-400-13970-440-15290-480-16730-520-18290-570-20000-620-21860-680-23900-740-26120-810-28550-890-31220-970-34130-1060-37310-1160-40790.
Category II స్కేలు	15770-480-16730-520-18290-570-20000-620-21860-680-23900-740-26120-810-28550-890-31220-970-34130-1060-37310-1160-40790-12070-44600-1390-48770-15010-53300-1660-54960.
Category I స్కేలు	20,000-600-21300-650-23250-700-25350-750-27600-825-30075-900-32775-995-35700-1050-38850-1175-42375-1275-46200-1375-47575.

ఫిక్సేషన్ ఫార్ములా

1. మూల వేతనం + 42.39% డిఏ + 56% ఫిట్‌మెంట్. మొత్తాన్ని నూతన స్కేలులో తదుపరి స్టేజిలో స్థిరీకరించాలి.
2. సాధారణంగా సమానమైన స్కేళ్ళను కాకుండా ఉపాధ్యాయులకు పై గ్రేడ్ స్కేళ్ళు నిర్ణయించాలి.

స్పెషల్ పే మరియు అలవెన్సులు

1. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అలవెన్సు రూ. 200/-
2. ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం అలవెన్సు రూ. 300/-
3. ఉన్నత పాఠశాల నాన్ ప్యానల్ హెచ్ఎం అలవెన్సు రూ. 400/-
4. ఉన్నత తరగతులకు బోధించే ఎస్‌జిటి, పండిట్స్‌కు అలవెన్సు రూ. 300/-
5. స్కాట్ అలవెన్సు రూ. 150/-

ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్లు, అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు విధానాన్ని పునరుద్ధరించాలి.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు వలె ట్రాన్స్‌పోర్టు అలవెన్సు కేటగిరి I - 1500/-, కేటగిరి II - రు. 1000/-, కేటగిరి III - రు. 800/-, అంగవైకల్యంగల వారికి యిచ్చే అలవెన్సు రు. 1000/- మంజూరు చేయాలి. పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలుగా వుండాలి.

ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం స్కేళ్ళు

	ఆర్డినరి	8 సం॥ స్కేలు	16 సం॥ స్కేలు	24 సం॥ స్కేలు
Category III	12400-40790	13170-44600	15770-54960	20000-67670
Category II	15770-54960	16730-58280	20000-67670	23220-76130
Category I	20000-67670	21860-76130	23220-76130	26930-76130

పెన్షన్‌కు సంబంధించిన వివరాలు

1. జీత భత్యములపై 50% పెన్షన్‌గా వుండాలి.
2. చివరి జీతం+డిఏల మొత్తంపై గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్, పెన్షన్‌లను లెక్కించాలి.
3. గ్రాట్యూటీ 10 లక్షలు మాగ్జిమంగా వుండాలి.
4. పెన్షన్‌లో కమ్యుటేషన్ చేసిన భాగము 12 సం॥ల తదుపరి పూర్తి పెన్షన్‌ను చెల్లించాలి.
5. అంత్యక్రియలకు రు. 10,000/- ఇవ్వాలి.
6. 56% ఫిట్‌మెంట్‌గా యివ్వాలి.
7. పెన్షనర్లకి ఈ క్రిందివిధంగా అదనంగా చెల్లించాలి.

70 సం॥లు వచ్చిన వారికి		5%	అదనంగా పెన్షన్‌పై చెల్లించి
75 సం॥లు	॥	10%	॥
80 సం॥లు	॥	20%	॥
85 సం॥లు	॥	30%	॥
90 సం॥లు	॥	40%	॥
95 సం॥లు	పై బడినవారు	50%	॥
100 సం॥లు	॥	100%	॥

విద్యా బిల్లుకు మోక్షం ఎప్పుడు?



వి.బాలసుబ్రహ్మణ్యం,
ఎమ్మెల్సీ

అది 1937 అంటే దాదాపు 70 ఏళ్ళ నాటి సంగతి గాంధీజీ కాంగ్రెస్ మహసభలో ప్రసంగిస్తూ "అందరికీ విద్య కోసం ఇప్పుడు మనం పెట్టుబడి పెట్టకపోతే మరో 100 ఏళ్ళు మనం వెనకబడి పోతాం" అన్నారు. భారతదేశ లక్ష్యాల్లో అందరికీ విద్య మొదటిగా వుండాలని పట్టుబట్టారు.

"ఇది కష్టం అంత పెట్టుబడినీ, వనరుల్నీ మనం సమకూర్చుకోలేం" అన్నారు. ప్రతినిధులు. అసాధ్య మని తేల్చేసింది సభ.

రాజ్యాంగ రచనకు ఉపక్రమిస్తూ అంబేద్కర్ "రాజకీయాల్లో మనం ఒక వ్యక్తికి ఒక ఓటు అని అగీకరిస్తాం. కానీ సామాజికంగా, ఆర్థికంగా మాత్రం ఒక్క వ్యక్తికి ఒక విలువ అని అంగీకరించం. ఈ వైరుధ్యంలో మన మెంత కాలం జీవిస్తాం" అని ప్రశ్నించారు.

గాంధీజీ కోరిన 'విద్య' అందరికీ అందలేదు. అంబేద్కర్ కోరిన 'విలువ' అందరికీ దక్కనూలేదు. రెండింటికీ ఉన్న లింకు తెలిసిందే. 100 ఏళ్ళ గడువు మాత్రం నీడలా వెంటాడుతోంది.

1945లో 'సార్జెంట్ కమిషన్' 1985 నాటికి (40 ఏళ్లలో) అందరికీ విద్య సాధించాలని పేర్కొనింది. స్వాతంత్ర్యం వచ్చాక మనం రాజ్యాంగంలో విద్యను ప్రాథమిక హక్కుగా మాత్రం పేర్కొనలేక పోయినాం. అయినా 14 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను 10 ఏళ్ళలోగా (1960కి) సాధించాలని. 45వ ఆర్టికల్లో చెప్పుకొన్నాం. నిర్దిష్ట కాలపరిమితిలో చేరాల్సిన లక్ష్యాన్ని నిర్దేశించిన ఏకైక ఆదేశిక సూత్రం ప్రాథమిక విద్యకు సంబంధించిందొక్కటే !

అయినా ఒనగూడింది శూన్యం! విద్యా హక్కు బిల్లు బాలారిష్టాల్ని గమనిస్తే అసలు రహస్యం ఎక్కడుందో మనకు బోధపడుతుంది.

15 ఏళ్ళ చరిత్ర :-

అయినా ఈ బిల్లు ఎప్పుడు రావల్సింది ? 1993 నాటి సుప్రీం కోర్టు (ఉన్ని కృష్ణన్ కేసు) తీర్పుతో దీని కథ మొదలైంది. ఇదొక కీలకమైన తీర్పు. ఆర్టికల్ 21లో మనం చెప్పుకొన్న 'జీవించే హక్కును' (రైట్ టూ లైఫ్), ఆర్టికల్ 45లో మనం నిర్దేశించుకొన్న 'విద్యాహక్కు'తో కలిపిచూడాలన్నది ఈ తీర్పు సారాంశం. 14 ఏళ్ళ దాకా ఆర్థిక కారణాలతో ఎవ్వరూ విద్యకు దూరం గావడానికి వీల్లేదని, జీవించే హక్కువున్న పౌరుడు ఈ వయస్సులో విద్యా హక్కు కూడా కల్గివుంటాడని ఈ తీర్పు ఆంతర్యం. అలాంటి హక్కును రాజ్యాంగం ఒప్పుకొంటే దీనికి స్పష్టమైన సవరణ కావాలి. ఈ సవరణ జీవించే హక్కులో అనివార్య భాగంగా విద్యా హక్కును చేర్చేదిగా ఉండాలి. 1993 సుప్రీం కోర్టు తీర్పు భారత ప్రభుత్వంపై ఈ బాధ్యత పెట్టింది.

దీనికి మొదట 21వ అధికరణానికి రాజ్యాంగ సవరణ జరగాలి. తర్వాత దానికనుగుణంగా చట్టం తేవాలి. ఇది కేంద్రం బాధ్యత. విచిత్రమేమంటే కోర్టు తీర్పు 1993లో వస్తే 21వ అధికరణానికి 21ఎ సవరణ (సవరణ 86) 2002 నాటికి కానీ రాలేదు. అంటే 9 ఏళ్ళుపట్టింది. ఇక రాజ్యాంగ సవరణ జరిగాక 2004 లో గానీ బిల్లు తేవడానికి తీరిక దొరకలేదు.

యన్.డి.ఎ. ప్రభుత్వం హడావుడిగా అరకొరగా విద్యాహక్కు 2004 రూపొందించి అదీ పార్లమెంట్‌లో పెట్ట కుండానే కాలక్షేపం చేసి దిగిపోయింది. ఇక యు.పి.ఎ. ప్రభుత్వం దీన్ని సిఎబిఈ (కేబ్) కమిటీకి అప్పజెప్పింది. 2005 నవంబర్‌కు బిల్లు తయారుచేసి సిఎబిఈ (కేబ్) మానవ వనరుల శాఖకు పంపింది. అప్పటి నుంచి ఈ బిల్లు జనం కళ్ళ ముందుబడి చర్చకొచ్చింది.

తీరిగ్గా 2006కిది ప్రధాన మంత్రికి చేరింది. యధాలాపంగా ఆయన ఉన్నత స్థాయి గ్రూపుకు (హైలెవల్ గ్రూప్) దీన్ని పంపించి చేతులు దులుపుకొన్నారు. ఈ గ్రూపు మహామథనం చేసి కేంద్రం ఇలాంటి బిల్లు చేయడం సాధ్యం కాదని తేల్చింది. రాష్ట్రాలకు ఓ మోడల్ బిల్లు పంపి వాళ్ళనే చట్టం చేసుకొమ్మంటే సరి అని ఉచిత సలహాఇచ్చి చేతులు దులుపుకొంది. అలా తయారైనదే "మోడల్ విద్యా హక్కు బిల్లు 2006"

రాష్ట్రాలు మొద్దు నిద్రను ప్రదర్శించాయి. మా దగ్గర నిధులెక్కడివని చేతులెత్తేశాయి. ఒక్కటంటే ఒక్క రాష్ట్రం బిల్లు పెడితే ఒట్టుపెట్టు ! కేంద్రమే చట్టం చేసి, భారం కూడా మొయ్యాలని రాష్ట్రాలనుంచే గాదు ప్రధానమంత్రిపై నాలడ్జ్ కమిషన్ నుంచి సైతం ఒత్తిడి వచ్చింది. దీంతో ప్రధాని మళ్ళీ ఫిబ్రవరి 2008లో 'విద్యాబిల్లు' రూపొందించమని మానవ వనరుల శాఖను కోరారు. చివరికప్పుడు విద్యా బిల్లు 2008 తయారై కేంద్రమంత్రి మండలి ముందుకు వచ్చింది. ఆమోదించకుండా మళ్ళీ దాన్ని "మంత్రుల గ్రూపుకు" అప్పజెప్పారు ప్రధానమంత్రిగారు.!

బిల్లులో ఏముంది ?

మరిప్పుడు కావల్సిందేమిటి? జరగాల్సిందేమిటి? మనదేశంలో 19.5 కోట్లమంది. 6-14 వయస్సు మధ్య పిల్లలున్నారు. సర్వశిక్షాభియాన్ లెక్కల ప్రకారం వీరిలో 70 లక్షల మంది బడి బయట ఉన్నారు. (ఈ లెక్కలో వాస్తవం దేవుడెరుగు !) ఇదే నిజమనుకొన్నా. బడిలో చేరిన వారిలో సగం మంది 8వ తరగతిలో చేరకుండానే బడి మానేస్తున్నారు. బడిలో వున్న వారి విద్యా ప్రమాణాలు సరేసరి. కాబట్టి కావల్సింది. ఏదో ఒక బడికాదు. మంచి బడి. నాణ్యమైన, సమానమైన చదువు అందరికీ అందించాల్సిన బడి !

ప్రభుత్వ స్కూళ్ళను చూస్తే కొన్ని రూపూ రేఖా లేనివి. ఎడ్యుకేషన్ గ్యారంటీ బడులు, ప్రత్యామ్నాయ బడులు, బ్రిడ్జి స్కూళ్ళు, నాన్ ఫార్మల్ స్కూళ్ళు ఇలాంటివన్నీ అక్షరం ముక్క నేర్పిస్తే చాలుననే బళ్ళు. మిగిలిన బళ్ళలో కొన్నేమో మొండి దేవాలయాలు, కొన్నేమో పేదలకోసం పెట్టిన పేదబళ్లు. మరి కొన్నేమో నవోదయ పాఠశాలలూ, కేంద్రీయ విద్యాలయాలూ ! సర్కారు సూళ్ళలోనే ఇన్ని తేడాలుంటే ఇక ప్రైవేటు స్కూళ్ల సంగతేమిటి? వరండా కాన్వెంట్స్ నుంచి ఏడాదికి రు. 5 లక్షలు వసూలు చేసేవి దాకా ఎన్ని రకాలో! పాపం కోఠారీ కామన్ స్కూళ్ళు కావాలంటారు. విద్యాబిల్లు దీనికో మార్గం చూపే ప్రయత్నం చేసింది.

విద్యా బిల్లు 'బడి'కి ఒక నిర్వచనం ఇచ్చే ప్రయత్నంచేసింది. 'చదువు' అంటే 8 ఏళ్ళ నియత విద్య మాత్రమేనని పేర్కొంది. ప్రతిబిడ్డకూ తన పరిసరాల్లో అన్ని హంగులూగల ఒక బడిని చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేననింది. మన సమాజపు అసమానతలన్నీ, దొంతరలన్నీ మన స్కూళ్ళలో వున్నాయి. ఆర్థిక స్తోమతనుబట్టే గాదు. మతాన్ని, కులాన్ని బట్టి కూడా స్కూళ్ళు పుట్టుకురావడం మన దేశానికే పట్టిన దుర్గతి. దీన్ని దృష్టిలో వుంచుకొని ఈ బిల్లు కార్పోరేట్, ప్రైవేటు స్కూళ్ళలో కూడా 25 శాతం పేద పిల్లల్ని చేర్చుకోవాలని నిర్దేశించింది. కోఠారీ పేర్కొన్నట్టు వీరి ఖర్చు ప్రభుత్వం భరించాలని చెప్పింది. "ఢిల్లీ హైకోర్టు తీర్పును" మార్గదర్శకంగా ఎన్నుకొంది.

పేదల చదువుకు కోటి అడ్డంకులుంటాయి. జననం, కులం సర్టిఫికేట్ లాంటి డాక్యుమెంట్లు కూడా సమస్యలు తెస్తుంటాయి. ఈ విద్యా హక్కుబిల్లు ఎలాంటి సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు కోరకుండా బడిలో చేర్చుకోవాలని నిర్దేశించింది.

ఉచిత విద్య అంటే ఫీజులు లేకుండా వుండటం మాత్రమేగాదనీ, పాఠ్య పుస్తకాలు, యూనిఫారం, ప్రయాణ ఖర్చులు ప్రభుత్వం భరించినప్పుడే ఉచిత విద్య లభించినట్లని విద్యాబిల్లు ఉద్ఘాటిస్తుంది. నిర్బంధం అంటే తల్లిదండ్రులకు నిర్బంధం కాదని ప్రభుత్వానికి నిర్బంధమని నిర్వచించింది.

ప్రధానంగా ఈ బిల్లు పిల్లల వైపు నుంచి రూపొందించబడింది. ఎలాంటి చదువు చెప్పాలి? ఎలా చదువు చెప్పాలి? అనేవి చాలా మందికి చర్చ నీయాంశాలు కాదు. కానీ ఈ బిల్లు పిల్లలే చదువులకు కేంద్రం అంటుంది. వసతులు కల్పిస్తేచాలదు. విలువలూ కావాలి. రాజ్యాంగ విలువలైన

ఆరోపణలపై బహిరంగ చర్చకు రావాలి: పిడిఎఫ్

ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) యంఎల్‌సిలపై మోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డి మరోముగ్గురు యంఎల్‌సిలు చేసిన ఆరోపణలను పిడిఎఫ్ యంఎల్‌సిలు తీవ్రంగా ఖండించారు. డిసెంబర్ 5న పిడిఎఫ్ కార్యాలయంలో జరిపిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాక్టో సమ్మె కాలంలో ముగింపు సందర్భంగాను యంఎల్‌సిలు ఎవరి పాత్ర ఏమిటో ప్రజలకు తెలియజేయటానికి ఉమ్మడి వేదికపై బహిరంగ చర్చకు రావాలని సవాలు చేశారు. ఈ సవాలును స్వీకరించి వేదిక, సమయం వారే నిర్ణయించాలని లేదంటే వారు వచ్చినా రాకున్నా డిసెంబర్ 2వ వారంలో పిడిఎఫ్ ఆధ్వర్యంలో బహిరంగ చర్చా వేదికను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామని పిడిఎఫ్ చైర్మన్ చుక్కా రామయ్య, ఫ్లోర్ లీడర్ డి.రామిరెడ్డి, యంఎల్‌సిలు యంవియస్ శర్మ, కె.నాగేశ్వర్, వి.బాలసుబ్రమ్మణ్యం, కె.యస్. లక్ష్మణ్ రావు, కె.జార్జివిక్టర్‌లు ప్రకటించారు.

ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వానికి కొమ్ము కాయడం, వారి మెప్పు కోసం ఉద్యమాన్ని ఫణంగా పెట్టడం మోహన్‌రెడ్డికి అలవాటన్న సంగతి ఉపాధ్యాయులందికీ తెలుసునని, అటువంటి వారు సుదీర్ఘ కాలం పాటు వివిధ ఉద్యమాలకు నాయకత్వం వహించి, ఉద్యమ అభ్యర్ధులుగా శాసన మండలికి ఎన్నికైన పిడిఎఫ్ యంఎల్‌సి లపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదం అని ఎద్దేవా చేశారు.

పిడిఎఫ్ యంఎల్‌సిలు ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఉద్యమాలతో పాటు ప్రజాపోరాటాలన్నింటికీ సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు. భవిష్యత్‌లో కూడా అదే ఒరవడి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా ఎవరి రాజకీయ అభిప్రాయాలు వారికి ఉంటాయని, అధికార పక్షానికి మద్దతిచ్చే తమ రాజకీయం సరైందని, ఇతరులకు మాత్రం రాజకీయాలుండరాదని మోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శేషారెడ్డి తదితర యంఎల్‌సిలు మాట్లాడటం గురువిందల సామెతను గుర్తు చేస్తున్నదన్నారు.

జాక్టోలోని సంఘాలు ఉమ్మడిగా పోరాడినా, విడిగా పోరాడినా ఆ పోరాటాలను బలపరచటం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సహకరిచంటం యంఎల్‌సి లందరి బాధ్యత. అందుకే ఉపాధ్యాయుల సమ్మె కాలంలో పిడిఎఫ్ యంఎల్‌సిలు ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ప్రభుత్వంతో చర్చలకు కృషి చేశారు. సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో వ్యవహరించారు. కాని ముఖ్యమంత్రి మెప్పు కోసం ఉద్యమానికి ద్రోహం మాత్రం తలపెట్టలేదని అన్నారు.

ఉపాధ్యాయులలో సగం మందికి ప్రాతినిధ్యం వహించే మూడు సంఘాలను జాక్టో నుండి బహిష్కరించినట్లు ప్రకటించి ఐక్య ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసిన "కీర్తి" మోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డిలకే దక్కుతుందని, ఈ వాస్తవాన్ని ఉపాధ్యాయులందరూ గమనించాలని పిడిఎఫ్ యంఎల్‌సిలు అన్నారు.

బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ ప్రకటించాలని కోరుతూ 18న డిఇఓ ఆఫీస్‌ల వద్ద ఉపాధ్యాయుల ధర్నాలు

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్‌లకు వెంటనే షెడ్యూల్ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. డిసెంబర్ 10లోగా షెడ్యూల్ ప్రకటించకపోతే 18న జిల్లా విద్యాధికారుల కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించింది.

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్‌లు గడిచిన 3 సంవత్సరాల నుండి లేవు. దీని వలన ఉపాధ్యాయులకు, విద్యార్ధులకు మొత్తం పాఠశాల విద్యారంగానికి అపారమైన నష్టం జరుగుతున్నది. అర్హతగల ఉపాధ్యాయులు సకాలంలో ప్రమోషన్ పొందకపోవటం వలన ఆర్ధికంగా, సర్వీసు పరంగా తీవ్రంగా నష్ట పోతున్నారు. కొంతమంది ఉపాధ్యాయులు ప్రమోషన్ పొందకుండానే రిటైరైపోతున్నారు. ప్రమోషన్‌లకు ముందు జరగాల్సిన బదిలీలు జరగకపోవటం వలన సీనియర్ టీచర్‌లు మారుముల ప్రాంతాల్లోనే వుండి పోతున్నారు. మరోవైపు ప్రమోషన్‌ల ద్వారా భర్తీ కావాల్సిన వేలాది సబ్జెక్ట్ టీచర్ పోస్టులు ఖాళీగా వుండటం వలన విద్యార్ధులకు పాఠాలు చెప్పే పరిస్థితిలేదు. హైస్కూల్ హెడ్‌మాస్టర్ పోస్టులు, ఎంఇఓ పోస్టులు, డిప్యూటీ డిఇఓ పోస్టులు మొత్తం సుమారు 6 వేల పోస్టులు ఖాళీగా వుండటం వలన పాఠశాల విద్యాశాఖలో పర్యవేక్షణ, పరిపాలన మొత్తం కుంటు పడింది.

ఈ పరిస్థితిని అధిగమించటానికి బదిలీలు, ప్రమోషన్‌లు కావాలని ఉపాధ్యాయ సంఘాలు విడివిడిగా మరియు ఐక్యంగా అనేక రకాల ఆందోళన, పోరాటాలు చేశాయి.

సర్వీస్ రూల్స్ విషయంలో మీనమేషాలు లెక్కించకుండా బదిలీలు, ప్రమోషన్లు జరిపించాలని యుటియఫ్ చాలా కాలంగా కోరుతున్నది. అయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఇప్పటికే విద్యా సంవత్సరం సగంపైగా గడిచిపోయింది. ఈ నెలాఖరులోగా బదిలీలు,ప్రమోషన్లు జరగకపోతే ఇంక విద్యా సంవత్సరంలో జరిగే అవకాశం లేదు. ఏకీకృత సర్వీస్ రూల్స్ వచ్చేదాకా నష్టపోకుండా ఉండాలంటే ప్రత్యామ్నాయ పద్ధతిలో మేనేజిమెంట్ వారీగా బదిలీలు, ప్రమోషన్లు జరపాలని యుటియఫ్ ప్రతిపాదించింది. ఈ సందర్భంగా ఇచ్చే ఉత్తర్వులు ఏకీకృత సర్వీస్ రూల్స్‌కి భంగం కలిగించకుండా వుండాలనే జాగ్రత్త కూడా చెప్పింది. ప్రతిపాదనను అనేక సంఘాలు బలపర్చాయి. అయినా ప్రభుత్వం ఇంకా కాలయాపన చేయటం సరైంది కాదు. ఎప్పుడు అడిగినా వారం రోజుల్లోనే షెడ్యూల్ ప్రకటిస్తామని విద్యాశాఖమంత్రి చెప్పే మాటలకు విలువలేకుండా పోయింది. ఇంకా కాలయాపన చేస్తే ఉపాధ్యాయులు సహించే పరిస్థితిలో లేరు.

కనుక ఈ నెల 10లోగా షెడ్యూల్ ప్రకటించాలని లేకపోతే 18న జరిగే ధర్నాలలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలపాలని యుటియఫ్ పిలుపునిచ్చింది.

విద్యాబిల్లురే మోక్షం ఎప్పుడు?

సెక్యులరిజం, ప్రజాస్వామ్యం, సమానత్వం విద్యలో ప్రతిబింబించాలని, దీనికనుగుణంగా కరిక్యులం, పాఠ్య గ్రంథాలూ వుండాలని చెప్పడంతో పాటు, దండించడం, అవమానించడం, వివక్షణ చూపడం పాఠశాలల్లో వుండరాదని ఈ బిల్లు స్పష్టంగా విద్యా లక్ష్యాన్ని నిర్వచించింది. మాతృభాషలో ప్రాథమికవిద్య, నిరంతర మూల్యంకనం, ప్రోత్సాహకరమైన పరీక్షలు, అవసరమని చెపుతూనే చదువుల పేర ట్యూషన్లు, దండనలు, పోటీలు తగవని పేర్కొన్నది. ఒక మంచి సమాజానికి పునాది స్కూల్లోనే పడాలని చెపుతుంది.

ఇవన్నీ ఒక ఎత్తు స్కూళ్ళ నిర్వహణలో పాఠశాల నిర్వహణా కమిటీ మరో ఎత్తు. మొదటి బిల్లుల్లో ఉపాధ్యాయుల నియామకాలు సైతం ఈ కమిటీలకే అప్పగించారు. టీచర్లను స్కూలుకు పరిమితమైన క్యాడర్‌గా పేర్కొన్నారు. కానీ విద్యా బిల్లు 2008 ఈ ఆంక్షల్ని తొలగించింది కానీ బలమైన స్థానిక నిర్వహణా వ్యవస్థ లేనిదే బడి సరిగా నడవదని మాత్రం పేర్కొన్నది. పాఠశాల నిర్వహణా కమిటీ రూపు రేఖలు ఎలా వుండాలో నిర్వచించింది.

విద్యారంగం అనగానే ఎప్పుడూ భిన్నాభిప్రాయాలుంటాయి. కొందరు కామన్ స్కూళ్లే ఈ బిల్లులో ప్రధానాంశాలుగా వుండాలంటారు. (కొఠారీ గారు కామన్ స్కూళ్ళ నుంచి ప్రైవేటు స్కూళ్ళను మినహాయించారు). కొందరు ప్రైవేట్ స్కూళ్ళపై కఠిన నిబంధనలుండాలంటారు. ఇంకొందరు ప్రైవేట్ స్కూళ్ళను ఈ బిల్లు పరిధినుంచి తొలగించాలంటారు.

ఇక టీచర్లు స్కూలు మేనేజిమెంట్ కమిటీల్ని వ్యతిరేకించారు. తమ కేడర్‌ని స్కూల్‌కి కుదించడం అన్యాయమని ప్రతిఘటించారు. (ప్రస్తు బిల్లులో ఈ అంక్షలు లేవు). ప్రైవేటు స్కూళ్ళు 25 శాతం పిల్లల్ని తీసుకోవడాన్ని తప్పుబట్టాయి. ఇక ప్రభుత్వం ఏడాదికి దాదాపు రు. 40,000 కోట్లు ఎక్కడి నుంచి తెస్తామని దాట వేసింది. ఇలా కర్ణుడి చావుకెన్ని కారణాలో ఈ బిల్లు వాయిదాకూ అన్ని కారణాలు. పార్లమెంట్‌కివే చివరి సమావేశాలు. లోక్ సభలో బిల్లు పెట్టి చర్చ జరక్కుండా దాటవేయించి సరిపెడతారా? కొత్త ప్రభుత్వం మళ్ళీ కథ మొదటికి తెస్తుందా? కనీసం రాజ్య సభలో మొదట ప్రవేశపెట్టి ఆమోదిస్తే బిల్లు సజీవంగా వుంటుంది. దీనికైనా సిద్ధపడతారా? అలా ఒత్తిడి చేసే సామాజికోద్యమశక్తులంటూ ఏవైనా వున్నాయా? ఇవన్నీ మన ముందున్న ప్రశ్నలు ఇప్పటికి 70 ఏళ్ళు వేచి చూశాం. 'శతమానం భవతి' అనరు గదా! ✻

ఐక్య ఉపాధ్యాయ కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ

ప్రియమైన అమ్మకు

క్లాసు నుండి రాగానే నిస్త్రాణంగా కుర్చీలో కూలబడింది సంధ్య. తల బద్దలై పోతున్నట్టుంది. కుర్చీలో వెనక్కువాలి కళ్ళు మూసుకుంది. మనసంతా గందరగోళంగా ఉంది. చదువుపై మనస్సు సరిగ్గా లగ్నం చేయలేక పోతూ ఉంది. చదివిన వేవీ సరిగా జ్ఞాపకం ఉండడం లేదు. ఈ సారైనా ఎంసెట్‌లో మంచి ర్యాంకు తెచ్చుకోవాలి. లేకుంటే అమ్మా నాన్నలకు తన ముఖాన్నెలా చూపించగలదు. కోచింగ్ సెంటర్‌లో చేరడం ఇది తనకు రెండోసారి. మొదటి సారి తనకు వచ్చిన ర్యాంకుకు బి.వి.యస్‌సిలో సీటు వచ్చింది. తిరుపతిలో జాయినయింది కూడా. హోంసిక్ హాలిడేస్‌కి యింటికి వచ్చినప్పుడే నాన్న గారు ఏమనుకున్నారో ఏమో మళ్ళీ తనను తీసుకొచ్చి కోచింగ్ సెంటర్‌లో పడేసారు. తనను డాక్టర్‌గా చూడాలన్నది నాన్న గారి చిరకాల వాంఛ. నాన్నగారు తన చదువు గూర్చి పదే పదే ఆరాతీస్తూ ఉంటారు. తనకు సరైన ర్యాంకు రాకుంటే నాన్నగారు డీలాపడిపోతారు. ఈ ఆలోచనలే తనని బాగా ఒత్తిడికి గురి చేస్తున్నాయి. భోజనం రుచించడంలేదు. రాత్రి నిద్రసరిగా పట్టడం లేదు నీరసంగా ఉంటోంది.

తేజోమూర్తుల ప్రకాశరావు
పార్వతీపురం

మొబైల్ రింగవడంతో సంధ్య ఆలోచనలోంచి బయటపడింది. ఆత్రంగా స్క్రీన్ వైపు చూసింది. ఆనందంతో ఆమెకళ్ళు విప్పారాయి. బటన్ ప్రెస్ చేసి హలో అమ్మా! అంది.

సంధ్యా! బావున్నావా! అమ్మ గొంతులోని ఆప్యాయత సంధ్య చెవినిసోకి మనసంతా పాకింది.

"బాగున్నానమ్మా"

"బాగా చదువుకుంటున్నావా"

"చదువుతున్నానమ్మా" నిరాశను గొంతులోనే నొక్కి సమాధానమిచ్చింది. "డాడీ ఉదయం ఆఫీసుకు వెళ్తూ వెళ్తూ నీకు ఫోను చెయ్యమని చెప్పారు. ఈసారయినా మంచి ర్యాంకు తెచ్చుకోవాలమ్మా!" లేకపోతే డాడీ అప్‌సెట్ అవుతారమ్మా! బ్రతిమాలుతున్నట్టు చెప్పింది జానకమ్మ అది వినగానే సంధ్యకు ఏడు పొచ్చింది. ఈ పరిస్థితుల్లో తన సమస్య లేవీ అమ్మకు చెప్పకూడదు.

"అలాగే అమ్మా! ఈ సారి మంచి ర్యాంకు తెచ్చుకుంటానమ్మా" తన గొంతు తనకే బేలగా వినిపించింది సంధ్యకు.

"ఈ రోజు రాత్రి 8 గం॥ ట్రెన్‌కు నాన్న గారు నేను వస్తున్నామని నాన్న గారు నీతో చెప్పమన్నారు" అని జానకమ్మ గారు చెప్పి ఫోన్ పెట్టేసారు.

* * *

బయటినుండి అరుపులు వినిపించడంతో కలతనిద్దట్లో ఉలిక్కిపడి లేచింది సంధ్య. గబగబ గది బయటి కొచ్చింది. తన బేచ్‌మేట్ రాజేశ్వరి గది ముందు జనం గుమికూడి ఉన్నారు. గబగబా అక్కడికి వెళ్ళి ఏమయింది?" అని ఆత్రుతగా అడిగింది సంధ్య.

"రాజేశ్వరి ఉరిపోసుకోవడానికి ప్రయత్నించింది" చెప్పింది రమ్య రాజేశ్వరి స్పృహతప్పినేలపై పడిఉంది. బలహీనంగా ఊపరి పీలుస్తూ ఉంది. తెల్లగా శంఖంలా ఉన్న మెడ ఎర్రగా కమిలి పోయి ఉంది. "ఎలా "జరిగింది?"

వీకెండ్ ఎగ్జామ్స్‌లో తక్కువ మార్కులొచ్చాయని.... చెప్పింది. రమ.

ఈలోగా వార్డెన్, కరస్పాండెంట్ వచ్చారు. వస్తూనే "మీరంతా మీమీ గదుల్లోకి వెళ్ళండి కమాన్ క్విక్ అంటూ అరిచాడు కరస్పాండెంట్. అంతా గదుల్లోకి వెళ్ళి కిటికీల్లోంచి తొంగిచూస్తున్నారు. వార్డెన్ రాజేశ్వరి ముఖం మీద నీళ్ళు జల్లి చెంపలమీద అరిచేత్తో తడుతూ పిలుస్తున్నాడు. కరస్పాండెంట్ రాజేశ్వరితో పాటు గదిలో ఉన్న అమ్మాయిని చూస్తూ "ఏమయిందమ్మాయ్"? అంటూ ఆదుర్దాగా ప్రశ్నించాడు.

"నేను క్లాసెస్ నుండి వచ్చి బాత్‌రూం కెళ్ళాను సార్ కాసేపటికే రాజేశ్వరి కూడా వచ్చి పెద్ద చప్పుడు చేస్తూ తలుపు గడియ పెట్టుకుంది. నేను బాత్‌రూంలో ఉన్నట్టు గమనించలేదేమో గబగబాస్టూల్ తెచ్చి ఫేన్ క్రిందవేసి చున్నీ మెడకుముడేసి రెండో కొస ఫేన్‌కి ముడేసి స్టూల్ తన్నేసింది నేను గమనించి పరిగెత్తు కుంటూ వచ్చి రెండు చేతుల్తో రాజీని పట్టుకుంటూ గట్టిగా కేకవేసాను. రాజీగట్టిగా గింజు కోవడంతో పైనున్న ముడి ఊడిపోయింది. ఇద్దరం పడిపోయాము ఇదీ సార్ జరిగిన విషయం" చెప్పిందా అమ్మాయి.

ఈలోగా రాజేశ్వరి స్పృహలోనికి వస్తూనే రెండు అరి చేతుల్లోనూ ముఖాన్ని దాచుకుంటూ బావురుమని ఏడ్చింది.

కరస్పాండెంట్ అనునయంగా "అమ్మా రాజేశ్వరీ ! ఏంటమ్మా నీపిచ్చి అసలేం జరిగింది. ఎందుకిలా చేసావు"? అన్నాడు.

రాజేశ్వరి బెక్కుతూ కాసేపు నకానంగా ఉండి పోయింది.

"సార్ వీకెండ్ టెస్ట్‌లో మళ్ళీ మార్కులు ... బెక్కుతూ కన్నీళ్ళు పెట్టుకుంది.

"ఏంటమ్మా నీ పిచ్చి ఈ సారి కాకుంటే మరోసారి మంచిమార్కులొస్తాయి. అయినా ఇవి వీకెండ్‌టెస్ట్‌లే కదా! దీని కోసం ఇలాంటి పిచ్చిపని చెయ్యొచ్చా? ఏమయినా అయితే మేం మీ పేరెంట్స్‌కి ఏం సమాధానం చెప్పుకోవాలి. భగవంతుడి దయవలన ఏమీ జరగలేదనుకో తప్పుకదూ! ఇలాటిపని ఇంకెప్పుడూ చేయకు నీకే మయినా ప్రాబ్లెమ్స్ ఉంటే నాతో చెప్పు" అంటూ అనునయంగా అన్నాడు కరస్పాండెంట్.

అరగంట సేపుటి వరకు ఆమెను ఓదార్చుతూ చివరి సారిగా మళ్ళీ ఇలాంటి పిచ్చిపనులు చెయ్యనని ప్రామిస్ చెయ్యి. అంటూ చెయ్యిచాచాడు రాజేశ్వరి చేతిలో చెయ్యి వేసింది. "ఈ అమ్మాయిని కాస్త కనిపెట్టుకుంటూ ఉండమ్మా అంటూ రాజేశ్వరి రూమ్మేట్‌కి చెప్పి వార్డెన్‌తోపాటు వెళ్ళిపోయాడు.

* * *

తనగదికి వచ్చిన సంధ్యకు తల తిరుగుతున్నట్టనిపించింది. ఒళ్ళంతా చెమటలు పట్టాయి. గ్లాసు నీళ్ళుత్రాగి మంచంపై కళ్ళు మూసుకొని పడుకుంది. కళ్ళుమూసినా తెరిచినా రాజేశ్వరి రూపమే తన కళ్ళముందుంటోంది. రెండు రోజుల క్రిందట రాజేశ్వరి తనతో మాట్లాడుతూ వాళ్ళ నాన్నగారికి "మైల్డ్ హార్ట్ ఎటాక్" వచ్చినట్టు చెప్పింది. ఈ పరిస్థితుల్లో ఇంకేం చదవగలదు? హాస్టల్‌లో చదువే లోకంగా బతుకుతున్న వాళ్ళూ ఉన్నారు. వాళ్ళని చూస్తుంటే ఆశ్చర్యమనిపిస్తుంది. ఆలోచనల్లో కొట్టుకు పోతున్న సంధ్యకు ఈ రోజు రాత్రి అమ్మా నాన్న వస్తారని జ్ఞాపకం వచ్చింది. మళ్ళీ తన పెర్ఫార్మెన్స్ గురించి వాకబు చేస్తారు. వాళ్ళ ముఖాల్లో నిరాశను తను భరించలేదు. ఒక నిర్ణయానికి వచ్చిన సంధ్య తలుపుగడియ బిగించుకుంది.

సంధ్య తల్లిదండ్రులు హాస్టల్‌కి వచ్చేసరికి రాత్రి 9గం॥ అయింది.

"రండి అంకుల్, రండి ఆంటీ" అంటూ హరిణి ఆహ్వానించింది."సంధ్య లేదా అమ్మా?"

"తెలీదంకుల్ సంధ్యలేదు. ప్రక్కగది కెళ్లిందేమో చూసివస్తాను అంది హరిణి. 10 ని॥లో ప్రక్కగదితోపాటు అన్ని గదులూ గాలించారు. సంధ్య జాడలేదు. జానకమ్మ గారు కంగారు పడసాగారు అప్పుడే అలారం పీస్‌కిందనున్న కవరు పార్వతీశంగారి కంట పడింది. దానిపై "ప్రియమైన అమ్మకు అని దస్తూరిగా వ్రాసి ఉంది. అది తనకి సుపరిచితమైన సంధ్యదస్తూరి. ఆత్రంగా తెరిచి చదవడం ప్రారంభించారు పార్వతీశం గారు.

ప్రియమైన అమ్మకు.

నిన్నిలా ఉత్తరంలో కలుసుకోవలసి వస్తున్నందుకు మన స్ఫూర్తిగా క్షమిస్తావు కదూ! నీతో నేను ఫోనులో మాట్లాడడమే గానీ ఇలా ఉత్తరం రాయడం ఇదే తొలిసారి స్వేచ్ఛగా మనసులోని భావాలను ప్రకటించుకోవడానికి ఉత్తరం కంటె గొప్పసాధనం లేదేమో? ఈ రాత్రికి మీరొస్తున్నట్లు చెప్పావు. కాబట్టి ఈ ఉత్తరం నీకు తప్పక అందుతుందనే ధైర్యంతో రాస్తున్నా ఎదురుపడి నాభావాలు చెప్పుకునే ధైర్యం లేక ఈ ఉత్తరం రాసి నా గుండె బరువు దించుకుంటున్నా. ఈ సారీ వీకెండ్ టెస్ట్‌లో తక్కువ మార్కులే వచ్చాయి. ఈ రాత్రికి మీరువస్తున్నారంటే ఏదో తెలియని అలజడి కలుగుతోంది. మీ ఆశలను వమ్ము చేస్తున్నా నేమోనని బాధకలుగుతుంది. నాకు ఒకమంచి జీవితాన్నివ్వాలనే మీ

పోరాటం ముగియలేదు

ఐ. ఇందిర

"చివరి విందులో తననెవరు మోసం చేస్తారో జీసస్‌కు ముందే తెలుసు"

చారిత్రాత్మకమైన మన ఐక్యతాయాత్రలో
ఊరు వాడ ఏకమైన న్యాయ పోరాట బాటలో
అర్ధాంతరంగా నీ అడుగెందుకాగిపోయిందో......
నిఖార్సయిన కార్యకర్తవైతే
నిప్పులాంటి వాస్తవాన్ని చూడు...
నాతో కలిసిరాకున్నా - నా వాదంలో
వేదనలో నిజమెంతో చూడు
చేయి కలిపినట్టే కలిపి
విజయం అంచుదాకా వచ్చి
మళ్లీ చెయ్యెందుకు వెనక్కు లాక్కున్నావో
ఇలా ఇది ఎన్నవసారో
నిన్ను నీవెలా సమర్ధించుకున్నావో
నాకు అర్ధం కావాలి !

2

బడా నాయకులు సరే..
అరే వాళ్ళ పాట్లు, సర్దుబాట్లు వేరే
పదపదమని పరుగులెత్తించి
ఉద్యమాన్ని ఉరికించి
తాడో - పేడో తేలాలని హూంకరించి
తొడలు గొట్టిన వారంతా
ఒక్కసారే చతికిలబడ్డ వైనం ఏమిటో !
విరమణ వెనుక దాగిన
చిదంబర రహస్యమేమిటో !
ఏ బూచిని చూసి
పలాయనమంత్రం చిత్తగించారంటావు !
అదెంత వరకు సరైందంటావు !?

3

సభ్యుల మేల్గోరని సంఘమెందుకు !
ఉద్యమానికి తూట్లు పొడిచి
ప్లేట్లు ఫిరాయించే సంఘమెవరి పక్షం!
వైరిపై ఉదారత అదెంత హృదయ విదారకం !
నీ సభ్యత్వమే నీకు శాపమై
సదరు నాయకులకు వరమై కూర్చుంది !
సంఘం నీడే పాముపడగ నీడై పరిణమిస్తే
అదెంత భయానకం !

4

అరే సర్కారు మాయలకు మారో గోలి !
మాట మార్చి మాయ పాచికలే వేస్తుంది !
ధర్మాన్ని దారిమళ్లించాలనీ చూస్తుంది !
మాయా జూదమే దాని నైజం !
మన బుద్దేమైంది -
మనరంగు మనకు తెలియదా !
అభ్యుదయ భావాల లావాల మయంకదా !
అధికార మంత్రాంగం విసిరే
ఎంగిలి తాయిలాల వలలో
చిక్కిన కోన్ కిస్కా నాయకులెవరు
మనల నిర్వీర్యం చెయ్యడానికి !
ఏ జెండా చాటున మొహం చాటేసుకొంటారో
ఏ ఎజెండాతో ముందుకొస్తారో
చూడాల్సిందే ఆ తమాషా !

5

మన నినాదాలు మేసిన గాలి
చెళ్లున మొహంపై కొడుతూంది
ఐక్య పద ఘట్టనలతో పులకించిన నేల నేలంతా
మనపై దుమ్మెత్తి పోస్తోంది !
రాళ్లూ - రప్పలూ రాతి విగ్రహాలూ
మన నిగ్రహాన్ని వెలెత్తి చూపుతుంటే
మొహమెక్కడ దాచుకోవాలో తెలీక
సిగ్గుపడడం మనవంతా !
అంత వెట్టివాళ్లమా మనమంతా !

6

రంగులు మన భిన్నత్వం, శ్రేయం మన లక్ష్యం !
రాజకీయ పక్షాలు ప్రజాస్వామ్య లక్షణాలు !
వేలెత్తి చూపిన సర్కారు
అసలు రంగు కదా మనకు తెలియాల్సింది !
ఊసరవెల్లి మన పక్కారంగుని వెక్కిరించకపోతే
కదా అది వింత !
మేధావులని (!) పేరొందిన మనల్నే
విభజించిన కుటిలనీతి ఘనాపాటి మన సర్కారు
మాయల ఫకీరు ! కానీ ....
ఒక్కటి మాత్రం మరిచినట్టుంది.....
పోరాటం ముగియలేదన్నది.....రెండోది
తన మనుగడ చిలుక మన చేతిలో ఉందన్నది !
కానీ... మనకది గుర్తుంది.....ఉంటుంది. ఉండాలి !

(ఒక సామాన్య కార్యకర్త అంతర్మధనం)

తపనను నేనర్థం చేసుకోగలను. నాభవిష్యత్తు కోసం మీరు ఎన్ని సుఖాలను త్యాగం చేస్తున్నారో తెలుసు. తాతయ్యకు చేయవలసిన "ప్రోస్టేట్" ఆపరేషను ఎందుకువాయిదాపడుతోందో, నీవు చేయించుకోవలసిన "హిస్టెక్ట్" ఆపరేషను ఎందుకు ఆగిపోయిందో తెలియని అజ్ఞానిని కాను. ఇంత వయసులోనూ నాన్నగారు 4 కి.మీ దూరం ఆఫీసుకు సైకిల్‌పైనే వెళ్తున్నారు. కానీ కనీసం మోపెడ్ అయినా ఎందుకు కొనుక్కోలేదో నాకు తెలుసు. మీ అందరి అవసరాలను నా చదువే మింగేస్తున్నది. మీ లాటి త్యాగమూర్తులున్నందుకు నాకెంతో గర్వంగా ఉంది. మెడిసన్ ఎంట్రన్స్ టెస్ట్ ? సెలెక్ట్ కావడానికే ఇంత ఖర్చయితే ఒక వేళ మెడిసన్ సీటు వస్తే ఎంత ఖర్చవుతుందో ఊహించడానికే బయమేస్తోంది. మనం మరింత అప్పుల్లో కూరుకుపోవాలి. ఈ విషయాన్నే నేను నీకు ఎన్నో సార్లు చూచాయగా చెప్పాను. నీకు పెద్దవాళ్ళ గొడవ లేందుకు? బాగా చదువుకో అన్నావు నువ్వు. నాన్నగారంటే చిన్నప్పటినుండి నాకెంతో గౌరవం, భయం ఆయన ముందు నా నోరు పెగలదని నీకు తెలుసు, అలాగని ఈ బాధను నా గుండెలో దాచుకోలేకపోతున్నాను. అందుకే నా మనో వేదనను నా ప్రియమైన నీతో పంచుకుంటున్నాను.

ఈ పరిస్థితుల్లో ఇంత ఒత్తిడిలో ఇక్కడ చదువు కొనసాగించలేనని అర్ధమౌతోంది. మళ్ళీ ఈ రాత్రి బండికి తిరుపతి వెళ్ళి అక్కడ బి.వి.యస్సీలోనే కంటిన్యూ అయిపోతాను. ఎలాగూ సెలవులు కూడా పూర్తి కావస్తున్నాయి. ఆడపిల్ల ఇంతస్వతంత్రిస్తున్న దేమిటని అనుకోకండి నాన్నగారికి నచ్చజెప్పే బాధ్యత నీదే. నన్నర్ధం చేసుకుంటే నానిర్ణయం సరైనదే అనిపిస్తే ఉత్తరం వ్రాయండి అంతేగానీ ఇష్టం లేని చదువు చదువుకోమని కష్టపెట్టకండి ఉంటాను.

ఇట్లు ప్రియమైన

సంధ్య

ఉత్తరం చదవడం పూర్తి చేసిన పార్వతీశం గారి కళ్ళు జలపాతాలయ్యాయి. ఏం రాసిందండీ అంటూ ఆ దుర్దాగా అడుగుతున్న జానకమ్మకు ఉత్తరాన్ని మౌనంగా అందించారాయన.

* * *

రచయిత విజయనగరం జిల్లా గరుగుబిల్లి మం॥యుపిఎస్ కొంకడివరంలో తెలుగుపండిట్‌గా పని చేస్తున్నారు

బదిలీలు పదోన్నతులు ఏకీకృతానికి భంగం కలగకుండా నిర్వహించాలి
విద్యామంత్రికి యుటియఫ్ ప్రతిపాదనలు

ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు కేంద్రం నుండి అనుమతి రావటంలో జాప్యం జరుగుతున్నందున, రాష్ట్రంలో ఉపాధ్యాయులకు జరగుతున్న నష్టాన్ని నివారించడానికి, సక్సెస్ పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయులను నియమించడానికి పాత సర్వీస్ నిబంధనల ఆధారంగా తాత్కాలికంగా యాజమాన్యంవారీ బదిలీలు, పదోన్నతులు అమలు జరపడానికి ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రభుత్వ ప్రతిపాదనను యుటిఎఫ్ స్వాగతించింది. ఈ విద్యా సంవత్సర ప్రారంభం నుంచి యుటిఎఫ్ కోరుతున్నది కూడా ఇదేనని తెలిపింది. అయితే సుప్రీం కోరులోను, కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో గల ఏకీకృత సర్వీసు రూల్స్‌కు ఆటంకం కాకుండా న్యాయనిపుణుల సలహా మేరకు అడ్‌హాక్ నిబంధనలు రూపొందించి వెంటనే కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను ప్రకటించాలని కోరింది. యుటిఎఫ్ తన అభిప్రాయాలను కొన్నింటిని వ్రాత పూర్వకంగా ఆ సమావేశంలోనే అందజేసింది. ప్రభుత్వ ప్రతిపాదనలపై మరి కొన్ని సూచనలను మరుసటి రోజు అందచేసింది.

నవంబర్ 24న సాయంత్రం 4 గంటలకు బదిలీలు, పదోన్నతులపై చర్చించడానికి విద్యామంత్రి ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ ఎంఎల్‌సిలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి యుటిఎఫ్, డిటిఎఫ్, టియస్‌యుయస్ మినహా అన్ని ఉపాధ్యాయ సంఘాలను ఆహ్వానించారు. ఈ మూడు సంఘాలనూ విడిగా 25వ తేది ఉదయం 9.00 గంటలకు సమావేశానికి ఆహ్వానించారు. ఈ వివక్షతపై యుటిఎఫ్ అభ్యంతరం తెలిపింది. విడివిడిగా పిలవటానికి ప్రాతిపదిక ఏమిటో చెప్పాలని అధికారులను నిగ్గదీసింది. అందుకు అధికారులు ఇది రాజకీయ నిర్ణయం, మేము నిమిత్త మాత్రులమంటూ తమ నిస్సహాయతను వెలిబుచ్చారు. అయితే రాజకీయంగానే తేల్చుకుంటామని యుటిఎఫ్ స్పష్టం చేసింది. మిగిలిన 2 సంఘాల బాధ్యులతో సంప్రదించి ఏమైనా సరే తొలిరోజు జరిగే సమావేశానికే వెళ్లాలని ఉమ్మడిగా నిర్ణయించుకున్నారు. హాజరయ్యారు. పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు సమావేశం ప్రారంభానికి ముందే విద్యామంత్రిని కలిసి ఈ విభజన సరైంది కాదని, ఉపాధ్యాయ సంఘాల మధ్య విబేధాలలో ప్రభుత్వ జోక్యం ఆరోగ్యకరం కాదని సూచించారు. అందుకు విద్యామంత్రి స్పందిస్తూ తాను కూడా ఉపాధ్యాయ సంఘాల ఐక్యతనే కోరుకుంటున్నానని, అయితే కొందరు యంఎల్‌సిలు సిఎం పేషీ నుండి యిప్పించిన ఆదేశాల ఫలితంగానే విడివిడిగా పిలవాల్సివచ్చిందని తెలిపారు. ఆ రోజు జరిగే సమావేశానికి ఆ మూడు సంఘాల వారు వచ్చినా తాను అభ్యంతరం పెట్టనని చెప్పారు.

సమావేశం ప్రారంభానికి కొద్ది నిమిషాల ముందు 5గురు ఎమ్మెల్సీలు, కొందరు సంఘ నాయకులు (జాక్టోగా చెప్పుకుంటున్నవారు) వచ్చారు. సమావేశం హాలులోకి ప్రవేశించక ముందే వారి అనుచర గణం వాళ్ళు కూడా (యుటిఎఫ్, డిటిఎఫ్, టియస్‌యుయస్) వచ్చారన్నా ! అని పిర్యాదు చేశారు. "పిలవని పేరంటానికి వచ్చారా" "ఆ సంతలో మనమేం కూర్చుంటాం" అని మాటలు జారుతూ ఒకే ఒక్కడైన యంఎల్‌సి "రా అన్నా విద్యమంత్రిని కలిసి తేల్చుకుందాం" అని సమ్మె విచ్ఛిన్నానికి మూలకారకుడైన మరొక యంఎల్‌సితో కలిసి మిగిలిన వారిని తోడ్కొని విద్యామంత్రి వద్దకు వెళ్ళారు. ఏం జరిగిందో ఏమో! విద్యామంత్రి, ఆ వెనుకనే ఐదుగురు ఎమ్మెల్సీలు వచ్చి సమావేశంలో కూర్చున్నారు. సమావేశం ప్రారంభం అయింది. ఆ "కొన్ని సంఘాల వారు" హాలు బయటే నిలబడి పోయారు వారి తరపున ఒక నాయకుడు వచ్చి సీట్లు ఖాళీలేవు (ముందు వరుసలో) గనుక తాము విడిగా వస్తామని విద్యామంత్రికి చెప్పి ఐదుగురు ఎమ్మెల్సీలను బయటికి పిలుచుకొని వెళ్ళారు. పిడిఎఫ్ ఉపాధ్యాయ యంఎల్‌సిలు చుక్కా రామయ్య, డి.రామిరెడ్డి, కె.యస్.లక్ష్మణరావులు, యుటిఎఫ్, డిటిఎఫ్, టియస్‌యుయస్‌లతో పాటు మరొక 8 ఉపాధ్యాయ సంఘాలతో విద్యామంత్రి సమావేశం యదాతధంగా నిర్వహించారు. బదిలీలు, పదోన్నతులపై ప్రభుత్వ ప్రతిపాదనలను క్లుప్తంగా వివరించి ఎమ్మెల్సీలు, సంఘాల అభిప్రాయాలు తీసుకున్నారు. గంటన్నర పాటు సమావేశం జరిగింది. అనంతరం మిగిలిన ఎమ్మెల్సీలు, సంఘాలతో మరల సమావేశం నిర్వహించారు. అవే ప్రతిపాదనలు వారికి యిచ్చారు. అభిప్రాయాలు వ్రాత పూర్వకంగా ఇస్తే మెజారిటీ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని న్యాయశాఖ అడ్వకేట్ జనరల్ అభిప్రాయం ప్రకారం నిబందనలు ఖరారు చేస్తామని రెండు సమావేశాలలో కూడావిద్యామంత్రి అధికారులు చెప్పారు. ఈ సమావేశానికి యుటిఎఫ్, డిటిఎఫ్, టియస్‌యుయస్‌లను రానివ్వకుండా అడ్డుకోవాలని ప్రయత్నించిన కొందరు నేతల కుటిల యత్నం విఫలమైంది.

యుటియఫ్ ప్రతిపాదనలు

1) ప్రభుత్వం అందజేసిన ప్రతిపాదనలలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు డి.ఇ.ఓ, పంచాయితీరాజ్ టీచర్లకు సి.ఇ.ఓను మెంబర్ సెక్రటరీగా పేర్కొన్నారు. ఆ విధంగా కాకుండా అందరికీ జిల్లా కలెక్టరును నియామకపు అధికారిగా నియామించాలి.
2) జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు జోనల్ స్థాయిలోనే జరగాలి.
3) యం.ఇ.ఓలుగా పనిచేస్తున్న వారిని హెచ్.యంగా బదిలీకి అనుమతించాలి.
4) బదిలీలు పదోన్నతుల నిర్వహణ కోసం రెండు వేర్వేరు కమిటీలుగా కాకుండా జడ్.పి. చైర్మన్ అధ్యక్షునిగా కలెక్టరు/జాయింట్ కలెక్టర్ సెక్రటరీగా ఒకే కమిటీ ఉంటే సరిపోతుంది.
5) సుప్రీం కోర్టు లోగడ సూచించిన విధంగా పాత సర్వీసు నిబంధనల జి.ఓలు. 78,278 లలోని నిబంధనలకు అవసరమైన సవరణలు చేస్తూ మరొక జి.ఓను ఇవ్వాలి విద్యా అర్హతలు, కొత్త క్యాడర్లు తదితర అంశాలను ఆ జి.ఓ.లో చేర్చాలి. వాటి ఆధారంగా బదిలీలు, ప్రమోషన్ల కౌన్సిలింగ్‌కు మార్గదర్శక నిబంధనలు రూపొందిచాలి.
6) యం.ఇ.ఓలు, ఉపవిద్యాధికారుల పోస్టులను ప్రభుత్వ, పంచాయి తీరాజ్ ఉపాధ్యాయుల సంఖ్యా ప్రాతిపదికన పదోన్నతులు కల్పించాలి. గిరిజన సంక్షేమ పాఠశాలలను కూడా ప్రభుత్వ పాఠశాలలుగానే పరిగణించి ఆ ఉపాధ్యాయులకు కూడా ప్రమోషన్ అవకాశం కల్పించాలి.
7) 1.7.2008 తేదీకి ఒక పాఠశాలలో 2 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులందరినీ బదిలీల కౌన్సిలింగ్‌కు అనుమతించాలి.
8) బదిలీల / ప్రమోషన్ కౌన్సిలింగ్‌లో నూతనంగా అప్‌గ్రేడ్ చేసిన పోస్టులు మరియు మంజూరు చేసిన అన్ని పోస్టులను వేకేన్సీ జాబితాలో ప్రకటించాలి.
9) అంతర్ జిల్లా బదిలీలు కోరుకొనే వారందరినీ బదిలీ చేయాలి.
10) ప్రాధాన్యతా తరగతికి చెందిన అంగవైకల్యం గల వారికి ఇప్పటి వరకూ వున్న 70%ను మార్చి 50% ఆపైన అంగవైకల్యానికి రాయితీ కల్పించాలి.
11) గుర్తింపు పొందిన సంఘాల జిల్లా ప్రధాన బాధ్యులను ప్రత్యేక తరగతిగా గుర్తించాలి. స్పౌజ్ మరియు జిల్లా ప్రధాన బాధ్యులయితే 10 పాయింట్స్ మాత్రమే యివ్వాలి.
12) సక్సెస్ పాఠశాలలో అనివార్యంగా మార్పు చేయాల్సిన ఎస్.జి.టి, గ్రేడ్-II భాషాపండితులు / పి.ఇ.టి.లను బదిలీలలకు ముందు కౌన్సిలింగ్ ద్వారా సర్దుబాటు చేయాలి.
13) ఏజన్సీ నుండి మైదాన ప్రాంతాలకు బదిలీలను అనుమతించాలి. 2005 బదిలీలలో ఏజన్సీప్రాంతం నుండి మైదాన ప్రాంతాలకు బదిలీ కోరుకొన్న వారిని వెంటనే రిలీవు చేయాలి.

పదోన్నతులు :-

1) ఎస్.ఎ పదోన్నతికి బి.కాం అభ్యర్థులనుకూడా అర్హులుగా పరిగణించాలి.
2) సైన్స్, మాథ్స్ సబ్జెక్టులలో మెయిన్/యూన్సిలరీ సబ్జెక్ట్ వారికి కూడా పదోన్నతులు ఇవ్వాలి.
3) 363 జి.ఒ. ద్వారా అప్‌గ్రేడ్ అయిన పోస్టులలో ఎస్‌జిటిల తో పాటు గ్రేడ్-II హిందీ, తెలుగు పండితుల పోస్టులు కూడా వుండాలి.
4) 363 జి.ఓ. ద్వారా మంజూరైన కొత్త పోస్టులన్నీ సక్సెస్ హైస్కూళ్లకే అయినందున మొత్తం 17,971 పోస్టులు స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌లోనే మంజూరు చేయాలి. భాషా పండితులు, పి.ఇ.టి. పోస్టులను గ్రేడ్-I భాషా పండితులు గ్రేడ్-II పిడిలుగా మార్పు చేయాలి.
5) 610 జి.ఓ. ప్రకారం స్థానిక కేడర్లకు బదిలీల అయిన ఉపాధ్యాయుల సీనియారిటీకి రక్షణ కల్పించి, పదోన్నతి అవకాశం ఇవ్వాలి. ఆ మేరకు ఆ క్యాడరులో సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించాలి.
6) 610 జి.ఓ. ద్వారా స్థానిక కేడర్లకు బదిలీ చేయబడినప్పటికీ ట్రిబ్యునల్ మధ్యంతర ఉత్తర్వుల ద్వారా కొనసాగుతున్న స్థానికేతర ఉపాధ్యాయులకు ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లాలోనే సీనియారిటీ ప్రకారం ప్రమోషన్‌కు అవకాశం కల్పించాలి.

భాషాపండితులు, పిఈటిల పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలి

అప్‌గ్రేడెడ్ హైస్కూళ్ళకు హెచ్‌యం పోస్టులు కావాలి- యుటిఎఫ్ డిమాండ్

రాష్ట్ర ప్రభుత్వం 363 జిఓ ద్వారా నవంబర్ 10న ఉన్నత పాఠశాలల్లోని 15,584 యస్‌జిటి పోస్టులను అప్‌గ్రేడ్ చేసింది. 6500 సక్సెస్ స్కూళ్ళ కోసం కొత్తగా, 17,971 పోస్టులను మంజూరు చేసింది. అయితే అప్ గ్రేడేషన్‌లో గాని, నూతన పోస్టుల మంజూరులోను భాషాపండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పట్ల వివక్షను ప్రదర్శించింది. అప్‌గ్రేడెడ్ హైస్కూళ్ళకు హెచ్‌యం పోస్టులు మంజూరు చేయలేదు. హైస్కూళ్ళలో స్టాఫ్‌ప్యాట్రన్ ప్రకారం హెచ్‌యంతో పాటు యస్.ఎ. పోస్టులు మాత్రమే వుండాలి. ప్రస్తుతం అప్‌గ్రేడెడ్, సక్సెస్ ఉన్నత పాఠశాలల్లో యస్‌జిటిలతో పాటు హిందీ, తెలుగు భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు కూడా పని చేస్తున్నారు. కేవలం యస్‌జిటి పోస్టులను మాత్రమే స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేసి పండితులు, పిఈటిలను విస్మరించారు. అదే విధంగా సక్సెస్ స్కూళ్ళకు 12,210యస్.ఎ పోస్టులతో పాటు 3555 భాషా పండితులు, 2206 పిఈటి పోస్టులు కొత్తగా మంజూరు చేశారు. ఇక్కడ కూడా ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి వివక్షతనే ప్రదర్శించింది. అన్ని అప్‌గ్రేడెడ్ హైస్కూళ్ళకు హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటి పోస్టులను కూడా స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌కు అప్‌గ్రేడ్ చేయాలని, కొత్తగా సక్సెస్ స్కూళ్ళకు మంజూరు చేసిన పండిట్, పిఈటి పోస్టులను కూడా స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌లోనే మంజూరు చేయాలని ఇంకా బోధనేతర సిబ్బందిని కూడా ఇవ్వాలని యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నది. ఆ మేరకు జి.ఓ. 363ను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం జరిపింది.

బదిలీ కావాలా?

అంతర్జిల్లా బదిలీలు కోరుకునే వారి వివరాలు ప్రచురిస్తున్నాము. వారితో పరస్పర బదిలీలకు అవకాశం వున్నవారు ఫోన్ ద్వారా నేరుగా అభ్యర్థులతో సంప్రదించుకోవాలి. ఐక్య ఉపాధ్యాయ చందా నెంబరు వ్రాయని వారి వివరాలు ఈ శీర్షికలో ప్రచురించబడవు.

కృష్ణా / ఖమ్మం జిల్లాలకు: కె.శ్రీనివాసరావు, యస్‌జిటి, యంపిఈయస్ నిడమర్రు, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఫోన్. 9949897741

ఖమ్మం జిల్లాకు: కన్నెబోయిన రాధిక యస్‌జిటి, జడ్‌పియస్‌యస్ దత్తాయిపల్లి గూడ, తుర్కపల్లి మండలం, నల్లగొండ జిల్లా.

రంగారెడ్డి జిల్లాకు : యండి. షహనాజ్ యస్‌జిటి, జడ్‌పియస్‌యస్ అశ్వారావుపేట, ఖమ్మం జిల్లా, ఫోన్ 9989862156

తూర్పుగోదావరి / కృష్ణా జిల్లాలకు: యం.తౌఫిక్ అహ్మద్, యస్‌జిటి, యం.పి.పి. స్కూలు, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా., ఫోన్ 9346999030

హైదరాబాద్ జిల్లాకు : కె.యస్.కె. నాగబాబు. యస్‌జిటి, యం.పి.పి. స్కూల్ -2, పి.పోలవరం, పోడూరు మం॥, ప॥గో॥ జిల్లా. ఫోన్: 9440236611

ఖమ్మం / పశ్చిమగోదావరి జిల్లాలకు : పి.రజనీదేవి, గ్రేడ్-2 తెలుగు పండిట్, జడ్.పి.హెచ్.యస్. కడియపులంక, తూ.గో. జిల్లా. 94406450808 / 869

ప్రకాశం జిల్లాకు : దేవరశెట్టి ఇందిర, యస్‌జిటి,యం.పి.ఈ.యస్. కురువళ్ళి, బొమ్మనహాళు మం॥, అనంతపురం జిల్లా. ఫోన్. 9441682686

విశాఖ జిల్లాకు : తాళ్ళూరి రోధే, యస్.జి.టి. యం.పి.జి.పి.యస్., శృంగవృక్షం, పాలకోడేరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
ఫోన్. 9395310608

కర్నూల్ జిల్లాకు: ఎ.జెసిన్‌త యస్.జి.టి, యంపియుపి స్కూల్, బద్వీడు, పెద్దారవీడు (మం) ప్రకాశం జిల్లా, ఫోన్. 9949676837, 9866550629

నల్లగొండ జిల్లాకు: వి.లలితా దేవి, యస్.ఎ. (మాథ్స్), జడ్‌పిహెచ్‌ఎస్, యేడిద, మండపేట (మం). తూ॥గో॥ జిల్లా. ఫోన్.9395390670, 9390097545

నల్లగొండ జిల్లాకు: టి. అన్నపూర్ణ, ఎస్‌జిటి, యుపిఎస్. పైడిగుమ్మ, కోహిర్ మం॥, మెదక్ జిల్లా. ఫోన్. 9848236137, 08683-256925

ఐక్య ఉపాధ్యాయ కవితల పోటీలో తృతీయ బహుమతి పొందిన కవిత

ఆంగ్లమాధ్యమ పదనిసలు

వి.వి.వి.యస్.యన్. మూర్తి
పెద్దాపురం, తూ.గో॥ జిల్లా.

వింటే తీరిక ఉంటే
ప్రభుత్వ బడుల
ఇంగ్లీషు తలుపుల మాటున
కనిపించని వ్యథలెన్నో!
చూపు ముందు చూపు
మసకేసిన
అధికార మత్తుల బుర్రలో మొగ్గతొడిగి
సరాసరి తరగతిలోకి దిగిన
ఆంగ్లమాధ్యమ పదనిసలు ఏమని చెప్పాలి !
ఏ కేంద్ర గాలి వీచిందో
ఏ నిధుల ఆశ రేపిందో
తెలుగు బడుల ఆవహించెను
ఆంగ్లమాధ్యమం
సీబీయస్సీ రెక్కలతో
సగటు విద్యార్థి !
తెలుగు గోదారి !!
ఈదలేక ఈదుతుంటే
ఒక్కకలం పోటు
ఇంగ్లీషు సముద్రంలోకి తోసిన వైనం !
మునుగుతాడో ! తేలుతాడో !!
అసలు చదువే మానేస్తాడో !!
ముణ్ణాళ్ళ శిక్షణ
ఎగిసిపడిందో లేదో తెలియని విశ్వాసం
తెలుగు పంతుళ్ళకు
ఇంగ్లీషు కత్తుల సహవాసం !
ఒకే పంతులు!
వినిపించే మాధ్యమాలు రెండు !!
ఒకే తరగతి !
బోధించే సిలబస్‌లు రెండు
జోడు వాయిద్యాల మద్దెల మేళం !
తాళం తప్పక ఆడాల్సిన 'తకధిమితోం' !!
హడావుడి జీవుల
కంగారు 'జీవో'లు
చేసెను బడిని దూరం !
పిల్లలకు చదువు భారం !
అందరికీ విద్య అందనంత దూరం !!
అసలే ఇరుకైన గదులు
ఆపై కలిపేసిన బడులు
కిక్కిరిసిన పిల్లలతో నిండు గర్భిణీని తలపోస్తున్న
మన సర్కారు ఉన్నత పాఠశాల !
ఏ 'సక్సెస్' బాట పట్టునో !!

ఐక్య ఉపాధ్యాయ కవితల పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కవిత

రైతు

పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ
భీముని పట్నం, విశాఖ జిల్లా

వాడు
సూర్యుడి కన్నా ముందే లేస్తాడు
కడుపులో ఎలుకలు పరుగెడుతున్నా
ఎద్దును కాడికి కడతాడు
తాను తిండి తినకపోయినా
ఏరుకొచ్చిన గడ్డిపరకలతో
కాడిఎద్దు కడుపు నింపుతాడు
వాడు..
ప్రకృతినే నమ్ముకున్నవాడు
చిరు చినుకుల కోసం
చకోర పక్షిలా ఎదురు చూస్తాడు
ఎండిన పైరుల్ని ... నీరింకిన బావుల్ని
ఆశగా చూస్తుంటాడు
ఏడాదిలో అరపంట అయినా పండాలని
భూమాతను మొక్కుకుంటుంటాడు
వాడు.,
విత్తానాల కోసం విసిగి వేసారి పోతుంటాడు
చచ్చులేనో.. పుచ్చులేనో తెలియక
అప్పులు చేసి కొనుక్కుంటుంటాడు
నీరు పోస్తాడు... నారు పోస్తాడు
పంట ఎదుగుతుందని
తండ్రిలా ఎదురు చూస్తాడు
నిరాశ వాడిని ... కమ్ముకుంటుంది
పొలాల్లో మొలకెత్తిన దరిద్రం
వాడి మొహన తాండవిస్తుంది.
వాడు.,
పంట చేసే నాగుపామై కాటుతింటాడు
వడ్డీలకు వడ్డీలు ఉరితాళ్లవుతాయి
తీరని వేదన
పురుగు మందుల్ని ఆశ్రయిస్తుంది
వెక్కిరించే పొలాలు
ఆత్మహత్యలకు ప్రేరేపిస్తాయి
వేదనలు... ఆవేదనలు
కాలకూట విషాన్ని ఇస్తాయి
వాడు.,
దురదృష్టానికి నేత
పాలకుల వంచనకు ప్రతీక
రైతే దేశానికి వెన్నుముక
వాడు..
స్వారీ గుర్రం చేస్తున్న రౌతుల దౌష్ట్యానికి
తలకెత్తుకోలేని దరిద్రుడు
కుటుంభాన్ని పోషించుకోలేక
చేసిన అప్పులు తీర్చుకోలేక
దనవంతుల రాజ్యానికి
వాడో బలిపశువు
అవును...
వాడు ఈ భూమికి
బలిపశువు.

ముంబాయి దాడులు

భారత్ అనుసరించాల్సిన వ్యూహాలు

ముంబాయ్‌లో జరిగిన తీవ్రవాద దాడులు ఒక్కసారిగా దేశాన్ని మేల్కొలిపాయి. ఇటీవల దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన తీవ్రవాద దాడులకు, ముంబాయ్‌లో జరిగిన దాడికి స్పష్టమైన తేడాను చూడవచ్చు. ఇతర దాడులను తీవ్రవాదులు రహస్యంగా బాంబులను పెట్టి విధ్వంసాన్ని సృష్టించారు. కాని ఈ దాడుల తీవ్రతను చూసినా, అవి జరిగిన తీరు చూసినా ఇవి పార్లమెంట్‌లో జరిగిన ఆత్మాహుతి దళాల దాడులను పోలి ఉన్నాయి. అందుకే మంబాయ్ దాడులను ఇండియా 9/11గా పిలుస్తున్నారు. అంటే అమెరికాలో ప్రపంచ వాణిజ్య సంస్థపై జరిగిన దాడిని పోలినవిగా భావిస్తున్నారు. అత్యాధునిక శిక్షణ పొందిన తీవ్రవాదులు అత్యాధునిక ఆయుధాలతో, ఈ దాడి జరిపినట్లు స్పష్టమవుతోంది. అందుకే అల్‌ఖైదాకు సంబంధమున్న తీవ్రవాద సంస్థలు మాత్రమే ఇలాంటి విధ్వంసాన్ని సృష్టించగలవని విశ్లేషకులు అంటున్నారు. తీవ్రవాదులు మన భద్రతా బలగాలను తప్పు దారి పట్టించేందుకు దక్కన్ ముజాహిద్దీన్‌గా ఈ-మేయిల్ సందేశాలు పంపించారు. దేశంలోని శక్తులు, వ్యక్తులు సహకరించినప్పటికీ ఇది లష్కర్ ఈ తోయిబా దుండగుల పని అని స్పష్టమవుతోంది. భారతదేశంపై ఇది అంతర్జాతీయ తీవ్రవాద యుద్ధం గనుక మన దేశం అంతర్జాతీయ సమాజాన్ని సమీకరించాలి. అనేక గంటలపాటు టెలివిజన్ చానెల్స్ ఈ ఘటనలను ప్రసారం చేసాయి. ఇంటర్నెట్ ద్వారా క్షణాల మీద సమాచారం ప్రపంచానికి చేరింది. ప్రపంచ మీడియా అత్యధిక కవరేజ్ ఇచ్చింది. దాడికి బలైన వారిలో అమెరికన్, బ్రిటన్, ఇజ్రాయిల్ పౌరులు ఉండటం కూడా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించటానికి కారణమయింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పాకిస్తాన్‌లోని తీవ్రవాద స్థావరాల్ని వ్యవస్థను ధ్వంసం చేసేందుకు భారత దేశం కృషి చేయాలి. అయితే వివాదమల్లా ఈ కృషి ఎలా చేయాలి ? లక్ష్యం సరైనదే కాని దానిని సాధించడమెలా? ఇక్కడ ముఖ్యంగా నాలుగు రకాల పద్ధతులున్నాయి. ఇప్పటికే అమెరికా భారత ఉపఖండం ప్రాంతంలో ముఖ్యంగా అఫ్ఘనిస్థాన్‌లోనూ, ఆఫ్ఘన్ సరిహద్దులోని పాక్ భూబాగంలోనూ తీవ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడుతోంది ఇందులో మనం కూడా భాగస్వాములమయి పాక్‌లోని తీవ్రవాద స్థావరాలను నాశనం చేసేందుకు కృషి చేయాలి.

ప్రొ॥ కె. నాగేశ్వర్

రెండవది, పాక్‌లోని తీవ్రవాద మూకల వల్ల భాదపడుతున్న దేశాలు ఐక్య కూటమిగా ఏర్పడి పాక్‌లోని వివిధ ప్రాంతాలలోని తీవ్రవాద స్థావరాలను నాశనం చేయాలి. ఇలాంటి దేశాలలో భారతదేశంతో పాటు అమెరికా, బ్రిటన్, రష్యా, చైనా, ఆఫ్గనిస్తాన్ మొదలగు దేశాలున్నాయి.

అయితే పై రెండు మార్గాలు మనదేశానికి అనేక కొత్త సమస్యలు తెచ్చే అవకాశాలున్నాయి. అమెరికా ఎప్పుడు కూడా తీవ్రవాద వ్యతిరేక యుద్ధాన్ని తన అవసరాలకు లోబడి, తన ప్రయోజనాలకనుగుణంగానే జరుపుతూ వచ్చింది. తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్‌ను తీవ్రవాద వ్యతిరేక యుద్ధంలో కీలక భాగస్వామిగా అమెరికా తీసుకుంది. మరోవైపు తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని గతంలో ఇరాక్‌ను ఇప్పుడు ఇరాన్, ఉత్తర కొరియా లాంటి దేశాలపై విరుచుకుపడ్తోంది. ఇలాంటి యుద్ధంలో మనం భాగస్వాములం కాలేం. అయితే మనం జరిపే దౌత్యపర యుద్ధంలో అమెరికాతో పాటు చైనా, రష్యా, యూరోపియన్ యూనియన్ దేశాలను భారతదేశం సంప్రదించాలి. అలాగే తీవ్రవాదాన్ని అనుభవిస్తున్న దేశాలు ఐక్యంగా ఏర్పడి పాక్‌లోని తీవ్రవాద స్థావరాలపై దాడి చేసే అంతర్జాతీయ పరిస్థితి లేదు. దీనికన్నా భారతదేశం చేయాల్సింది. ఐక్య రాజ్య సమితి లాంటి బహుపాక్షిక వ్యవస్థల ద్వారా పాక్‌పై ఒత్తిడి తేవాలి. పాక్‌లోని ప్రజాస్వామికంగా ఎన్నికయిన పౌర ప్రభుత్వం చేతులతోనే తీవ్రవాద స్థావరాలను ధ్వంసం చేయించాలి. ఇదెలా సాధ్యం అని అనుమానించే వారు సెప్టెంబరు 11 దాడుల తర్వాత పాక్ తాలిబాన్‌లపై అమెరికాతో కలిసి జరిపిన యుద్ధాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. తాలిబాన్‌లను పాకిస్తానే సృష్టించి చివరకు వారిపైనే యుద్ధం చేసింది. పాక్ ప్రభుత్వం అన్నట్లు భారతదేశమే కాదు పాక్ కూడా తీవ్రవాద బాధితురాలు కూడా. ఆ దేశ మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో తీవ్రవాద దాడికి బలయ్యారు.

అయితే ఇటీవల మరో మార్గం కూడా ముందుకు వస్తోంది. భారతదేశం పాక్ భూభాగంలోకి వెళ్ళి ఎక్కడ తీవ్రవాద స్థావరాలుంటే అక్కడ దాడి చేసి వాటిని ధ్వంసం చేయాలి. దీనినే హాట్ పర్స్యూట్ అని పిలుస్తారు. ఉదాహరణకు, ఆఫ్గనిస్తాన్ సరిహద్దున ఉన్న పాక్ భూభాగాలపై అమెరికా దాడులు చేసింది. పాక్ నూతన ప్రభుత్వం మా భూభాగాలలోకి వస్తే అమెరికాను సైతం ఎదిరిస్తామని బీరాలు పలికినా చేసిందేమీ లేదు. అందుకే ఇలాంటి హాట్ పర్స్యూట్‌ను భారతదేశం కూడా చేయాలి. అన్నది వాదన. ఇది వాదనకు బాగానే ఉంటుంది. అందులోనూ పాక్ ప్రేరేపిత తీవ్రవాదులు ముంబాయ్‌లో జరిపిన మారణహోమాన్ని గంటల కొద్ది చూసాక సహజంగానే ఇలాంటి వాదనకు మరింత ఎక్కువ మద్ధతు వస్తుంది. కాని, ఇక్కడ మనం గమనించాల్సిన అంశాలు కొన్ని ఉన్నాయి. అమెరికా దాడులను జరిపినప్పుడు పాక్ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మద్ధతునిచ్చింది. మనం ఏ దేశంలోకి వెళ్ళి దాడులు చేయాలనుకున్నామో ఆ దేశం మద్ధతు లేకుండా అలాంటి దాడులను జరపడం సాధ్యం కాదు. దీనిని అంతర్జాతీయ చట్టాలు అంగీకరించవు. ఏకధృవ ప్రపచంలో ఎదురు లేని అగ్రరాజ్యం అయిన అమెరికాకు సాధ్యం కావచ్చేమో కానీ మన దేశానికి ఇలాంటి వ్యూహం ప్రతికూల పర్యవసానాలకు దారితీసే ప్రమాదం ఉంది. అందులోను ఇప్పుడు భారతదేశం, పాకిస్తాన్‌లు రెండూ కూడా అణ్వాయుధ దేశాలు. ఇలాంటి పరిణామాలు ఇరు దేశాల మధ్య అణు యుద్ధానికి దారితీసే ప్రమాదం లేకపోలేదు.

అందుకే భారతేదేశం ఇక్కడ ద్విముఖ వ్యూహాన్ని అమలు చేయాలి. మనదేశం ఎదుర్కొంటున్నది. సీమాంతర ఉగ్రవాదం అయినప్పటికి మనదేశంలో అనేక గ్రూపులు యువతను తీవ్రవాద కార్యకలాపాలకు నియమించుకోవడం, వారికి శిక్షణ ఇప్పించడం జరుగుతోంది. ఇలా సీమాంతర తీవ్రవాదులకు స్లీపర్ సెల్స్‌గా ఉపయోగపడ్తున్న వారిని, తీవ్రవాద చర్యలలో ప్రత్యక్ష్యంగా పాల్గొనేందుకు రిక్రూట్ అవుతున్న మూకలను ఏరి పారేసేందుకు భారతదేశం ముమ్మరమైన కృషిని జరపాలి. అలాగే ఈ తీవ్రవాదానికి సరిహద్దుల బయటి నుంచి వచ్చే మద్ధతును నిర్వీర్యం చేయాలి. పాక్‌లోని తీవ్రవాద స్థావరాలను నాశనం చేయాలి. పాక్ మాజీ అధ్యక్షులు పర్వేజ్ ముషాఫ్ 2004 జనవరిలో ఆనాటి భారత ప్రధాని వాజ్‌పేయికిచ్చిన హామీని పాక్‌కు గుర్తు చేయాలి. పాక్ భూభాగాన్ని తీవ్రవాదులు ఏ రూపంలోనూ ఉపయోగించుకోవడాన్ని అనుమతించబోమని ఆనాడు పాక్ హామీ ఇచ్చింది. ఈ ఒత్తిడికి పాక్ తలొగ్గకపోతే భారతదేశం



ఐక్య రాజ్య సమితికి కూడా వెళ్లాలి. ఇప్పటికే ఐక్యరాజ్య సమితి తీవ్రవాద నిర్మూలనకుద్దేశించిన 1373 తీర్మానాన్ని ఆమోదించింది. అమెరికాపై తీవ్రవాద దాడులు జరిగిన నేపథ్యంలో ఈ తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి ఆమోదించింది. తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులు, సంస్థలు విషయంలో సభ్య దేశాలన్ని తప్పని సరిగా తీసుకోవాల్సిన అనేక చర్యలను ఈ తీర్మానం పేర్కొన్నది. ఈ చర్యలలో ముఖ్యమైనవి. తీవ్రవాద నేరాలను నివారించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలి. ఇతర దేశాలతో సంబందిత సమాచారాన్ని పంచుకోవాలి. ముందస్తు హెచ్చరికలను పంచుకోవాలి. తమ భూభాగాలను తీవ్రవాదులు ఉపయోగించడాన్ని నివారించాలి. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని శిక్షించాలి. ఇతర దేశాలకు తీవ్రవాద సంబంధిత నేర విచారణలోను, శిక్షలు పడేలా చూడడంలోను సహకరించాలి.

తమ ప్రభుత్వం తీవ్రాదాడులకు సహకరించడం లేదు. రాజ్యేతర శక్తులు ఈ పనికి పూనుకుంటున్నాయని పాక్ ప్రభుత్వం నిందిస్తోంది. అందుకు పాక్ ప్రభుత్వంపై ఐక్య రాజ్య సమితి చేసిన పై తీర్మానాన్ని అమలు చేయమని భారతదేశం ఒత్తిడి చేయాలి. ఈ దౌత్య పరమైన చర్యలతో పాటు మన అంతర్గత భద్రతలో ఉన్న లోపాలను సరిచేసేందుకు అవసరమైన అనేక చర్యలను కూడా తీసుకోవాలి.

ఇలా దేశంలోని మహా నగరాలలో తీవ్రవాద దాడులు పెరుగుతున్నాయి. ఎందుకని మన మహా నగరాలకు తీవ్రవాద ప్రమాదం పెరుగుతోంది. దీనిని ఎదుర్కొనేందుకు ఎలాంటి వ్యూహాలను అనుసరించాలి?

మహా నగరాలపై గురి పెట్టడం ద్వారా అధిక ప్రాణనష్టాన్ని కలిగించవచ్చని తీవ్రవాదుల వ్యూహం. దేశ దృష్టిని మాత్రమే కాదు మెట్రోపాలిటన్ నగరాలపై దాడులు చేయడం వల్ల ప్రపంచ దృష్టిని ఆకర్షించవచ్చన్నది కూడా వారి వ్యూహం. ప్రభుత్వానికి, భద్రతా బలగాలకు మరింత తీవ్ర సవాల్‌ను చేయడం కూడా వారి వ్యూహం. దాడి చేసి తప్పించుకోవడానికి, తీవ్రవాదుల అస్థిత్వం బయటపడకుండా ఉండటానికి కూడా మహా నగరాలు అనుకూల పరిస్థితిని కలిగిస్తున్నాయి. కారణాలేమైనప్పటికి మెట్రో తీవ్రవాదం ఈ రోజు మన ముందున్న అతి పెద్ద సవాల్. మహా నగరాలపై తీవ్రవాదుల వరుస దాడులు మన నగరాల దుర్బల స్థితిని కూడా తెలియజేస్తోంది. ఇటీవల దాడులు చూస్తే మరో విషయం కూడ స్పష్టం అవుతోంది. ఈ దాడులలో ఒకే విధమైన నమూనా కనిపిస్తోంది. తక్కువ తీవ్రత గల ప్రేలుడు పదార్థం వాడడం ద్వారా జనం ఎక్కువగా ఉన్న చోట అధిక నష్టం కలిగించడం ఈ దాడులన్నింటిలోను ఉన్న సారూప్యత ఆఖరికి ఆసుపత్రులను సైతం వదలకుండా దాడి చెయడం ద్వారా అధిక నష్టం కలిగించడమే కాకుండా సహాయ చర్యలను కూడా అడ్డుకోవడం తీవ్రవాదుల అమానుష వ్యూహంగా గోచరిస్తోంది.

తీవ్రవాద దాడులు జరిగినప్పడల్లా కఠిన చర్యలు తీసుకుంటామన్న ప్రకటనలు మాత్రం చూస్తున్నాం. కానీ కావలసింది సమగ్ర వూహ్యం. ఇందుకు భిన్నంగా తీవ్రవాదుల దాడులు జరిగినప్పడల్లా ఒకే విధమైన చర్యలు కనిపిస్తున్నాయి. తక్షణం ఘటన జరిగిన చోట పోలీసు బందోబస్తు పెరుగుతుంది. రెడ్ అలర్ట్ ప్రకటిస్తారు. గస్తీ పెరుగుతుంది. తనఖీలు పెరుగుతాయి. కానీ, ఈ తనిఖీలలో ఆయుధాలు కాని, దుండగులు కాని బయటపడిన ఉదంతాలు లేవు. షాపింగ్ కాంప్లెక్స్‌లలో మెటల్ డిటెక్టర్లను అమరుస్తారు. ముఖ్యంగా బహిరంగ స్థలాలలో ఈ చర్యలు మరింత ఎక్కువ కనిపిస్తాయి. వీధుల్లో జరిగిన, జరుగుతున్న ఈ తనిఖీలలో ఎక్కడా కూడా ఒక్క రంటే ఒక్కరు తీవ్రవాది దొరికిన ఉదాహరణ ఉండడం లేదు. షాపింగ్ కాంప్లెక్స్‌లలో మెటల్ డిటెక్టర్లు ఇప్పటి వరకు పట్టుకున్న బాంబు ఒక్కటి కూడా లేదు. మళ్ళీ, కొన్ని రోజులకు షరా మామూలే. మరో నగరంపై దాడి. మళ్ళీ ఇదే తంతు.

తీవ్రవాద దాడులను నిర్వీర్యం చేయాలంటే ముఖ్యంగా రెండు స్థాయిల్లో చర్యలవసరం. హింసాకాండకు పాల్పడాలన్న తీవ్రవాదుల ఉద్దేశ్యాలను పసికట్టడం. ఇలాంటి ఉద్దేశ్యాలను అమలు చేసేందుకు తీవ్రవాదుల వద్దనున్న వ్యవస్థలను ఛేదించడం అవసరం. ముందుగా తీవ్రవాదుల ఉద్దేశ్యాలను పసికట్టాలంటే పోలీసు ఇంటలిజెన్స్, విచారణా వ్యవస్థలలో ఆధునీకరణ జరగాలి. మన దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అంతర్జాతీయ ప్రమాణాలు కల ఇంటలిజెన్స్ వ్యవస్థలు కానీ, ఫోరెన్సిక్ సదుపాయాలు కానీ, డేటా బేస్‌లు కానీ లేవు. అంటే అతిశయోక్తి కాదు. ఈ విధమైన సామర్థ్యాలను పెంచేందుకు ఇంటిజెన్స్ బ్యూరో ఆధ్వర్యంలో జాతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఇప్పటి వరకు కూడా కాగితాలకే పరిమితమైంది. అత్యధిక రాష్ట్రాలలో పోలీసు బలగాలను ముఖ్యంగా మూడు రకాల వ్యాధులు పీడిస్తున్నాయి. పోలీసు వ్యవస్థలో చాలినంత సిబ్బంది లేరు. వారికి ఆధునిక శిక్షణ అంతంత మాత్రమే. ఆధునిక ఆయుధాలు, ఇతర సదుపాయాలు చాలినంతగా లేవు.

ప్రేలుడు పదార్థాల ఉత్పత్తి, నిల్వ, రవాణా, పంపిణీలపై గట్టి నియంత్రణ అవసరం. 2004లో భారతదేశం నైట్రో గ్లిజరిన్ ఆధారిత భారీ ప్రేలుడు పదార్థాల (టిఎన్‌టి) ను చట్ట విరుద్ధంగా ప్రకటించారు. వీటి స్థానంలో పరిశ్రమలు అమోనియం నైట్రేట్ ఆదారిత ప్రేలుడు పదార్థాలను వాడడం మొదలెట్టాయి. ఇవి తొందరగా నిర్వీర్యమవుతాయి. ప్రేలుడు పదార్థాలను కొనాలన్నా నిల్వ చేసుకోవాలన్నా కూడా లైసెన్స్‌లు అవసరం. స్టాక్‌లపై రెగ్యులర్‌గా ఆడిట్ జరగాలి. తనిఖీలు జరగాలి. కానీ, ఈ నియంత్రణా వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదు. అమోనియం నైట్రేట్, పోటాషియం క్లోరేట్ లాంటి ప్రమాదకర రసాయనిక పదార్థాలు ఎవరికి కావాలంటే వారికి సులువుగా దొరకుతాయి. అమోనియం నైట్రేట్ లాంటి రసాయనాలతో శక్తివంతమైన ప్రేళుల్లను సృష్టించవచ్చు. ఈ విషయాన్ని తీవ్రవాదులు ఇటీవల అహ్మదాబాద్, బెంగుళూర్ అంతకు ముందు జైపూర్, హైద్రాబాద్, వారణాసి, లక్నోలలో రుజువు చేసారు. తక్షణం నియంత్రణ వ్యవస్థలను ఏర్పాటు చేసి సమర్థవంతంగా అమలు చేయనట్లయితే తీవ్రవాద హింసాకాండను అరికట్టడం కష్టం.

తీవ్రవాదాన్ని అడ్డుకోవాలంటే నిఘా వ్యవస్థ పటిష్టం కావాలి. ఇందుకు ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో ఉండే కానిస్టేబుల్ వ్యవస్థను పటిష్టం చేయాలి. ఇటీవల ఢిల్లీ ప్రేళుల్ల అనంతరం కీలక సమాచారాన్ని పోలీసులకు ఇచ్చింది. ఇద్దరు చెత్త ఏరుకునే వారు. దీన్ని బట్టి క్షేత్ర స్థాయి నిఘా, పర్యవేక్షణ ఎంత కీలకమో అర్థం చేసుకోవచ్చు. క్షేత్రస్థాయిలో పనిచేసే కానిస్టేబుళ్ళకు సరైన వేతనాలు, శిక్షణ, ప్రోత్సాహం ఉండాలి. ఇక నిఘా వ్యవస్థను పటిష్టం చేసేందుకు సీసీటీవీలను ఏర్పాటు చేసారు. కానీ. ఇటీవల ఢిల్లీ ప్రేళుల్ల సమయంలో అనుభవం చూస్తే మన నిఘా వ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ సీసీటీవీలు చాలినంతగా లేవు. ఉదాహరణకు, పాలికా బజార్‌లాంటి పెద్ద మార్కెట్‌లో కేవలం ఒకే ఒక్క సీసీటీవీ ఉంది. ఉన్న చోట చాలా సందర్భాలలో ఇవి పనిచేయలేదు. సమగ్రంగా అన్ని వైపులను చిత్రీకరించలేకపోయాయి. ఇటీవల దాడులను గమనిస్తే మరో విషయం కూడా అర్థమవుతుంది. దాడికి ముందు ఇండియన్ ముజాహిద్దీన్ ఈ-మెయిల్ ద్వారా హెచ్చరికలను హ్యాకింగ్ చేసి ఈ మెయిల్ సందేశాలను పంపించారు. ఈ విధంగా పంపిన వారి ఆచూకి తెలువకుండా జాగ్రత్త పడ్డారు. దీన్ని బట్టి చూస్తే మన కంప్యూటర్ నెట్ వర్క్, ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లలో డిజిటల్ సెక్యూరిటీ వ్యవస్థలను మరింత పటిష్టం చేయాల్సిన ఆవశ్యకతను అర్థం చేసుకోవచ్చు. సైబర్ కేఫ్‌లపై పర్యవేక్షణ కూడా అవసరం.

సరైన సమయంలో కఠినమైన శిక్షలు పడితే తప్ప తీవ్రవాద హింసాకాండను నివారించలేం. తీవ్రవాద సంబందిత కేసులను విచారించి పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలి. ఇంతటి జన సాంద్రత ఉన్న మహా నగరాలలో భద్రతా బలగాలకు పూర్తి నిఘా కానీ, పర్యవేక్షణగానీ సాధ్యం కాదు. అందుకే, జన బాహుళ్యాన్ని ఇందుకు సిద్ధం చేయాలి. కాంక్రీట్ అరణ్యాలుగా మారిన నగరాలలో దెబ్బతింటున్న సామాజిక, మానవ సంబందాలు కూడా తీవ్రవాదులకు ఉపయోగపడ్తున్నాయి. పౌరులకు సరైన గుర్తింపు వ్యవస్థ ఉండాలి. తీవ్రవాదులకు ఎక్కడ నుంచి నిధులు, ఆయుధాలు, ఇంటలిజెన్స్ సమాచారం వస్తుందో పసిగట్టి నిర్వీర్యం చేయాలి. వారి నెట్ వర్క్‌లను దెబ్బతీయాలి. తీవ్రవాదులకు స్ఫూర్తినిస్తున్న సైద్ధాంతిక వ్యవస్థలను కూడా నిర్వీర్యం చేయాల్సి ఉంటుంది. అనుమానాస్పద వ్యక్తుల గురించి. వస్తువుల గురించి పౌరులు సమాచారం ఇచ్చేందుకు నోడల్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. మహానగరాలలో నేరసిండికేట్ల కార్యకలాపాలను అరికట్టాలి.

కేవలం కఠిన చట్టాల వల్ల మాత్రమే తీవ్రవాద కార్యకలాపాలను, హింసాకాండను అరికట్టలేం. ఇందుకు సమగ్ర వ్యూహం రచించి అమలు చేయాలి. ✻

"ఉపాధ్యాయ ఉద్యమనేత ఎం.జె.మాణిక్యరావు మృతి"

ఉపాధ్యాయ ఉద్యమనేత, మానవతావాది మాజీ ఎమ్మెల్సీ ఎం.జె. మాణిక్యరావు నవంబర్ 17న మరణించారు. గుంటూరులో ఆత్మీయతకు, అనురాగానికి, తను నమ్మిన సిద్ధాంతానికి కార్యరూపం దాల్చిన దీక్షాపరుడుగా, అభ్యుదయవాదిగా ఖ్యాతిగాంచిన ఎం.జెఎం మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటు. ఎం.జె.ఎం. పోరాటాలే జీవితంగా చివరి వరకు బతికారు. సుమారు ఐదు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై ఆయన అలుపెరగని పోరాటం చేసారు. ఎంఎల్‌సిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యావిధానాన్ని మార్పు చేసి, వాటి ఫలితాన్ని బడుగు, బలహీన వర్గాల వారికి అందే విధంగా కృషి చేసారు. 1982 లో విద్యాబిల్లు శాసన సభలో ఆమోదం పొందేందుకు విశేష కృషి చేసారు.

ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే పిడిఎఫ్ చైర్మన్ చుక్కా రామయ్య, ఫ్లోర్ లీడర్ డి. రామిరెడ్డి, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సిహెచ్. సుభాష్‌చంద్రబోస్, ప్రధానకార్యదర్శి ఎన్. నారాయణ, కార్యదర్శి చావరవి, యుటియఫ్ గుంటూరు జిల్లా ఆఫీస్ బేరర్లు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆ రోజు సాయంత్రం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

మాణిక్యరావు సేవలు చిరస్మరణీయం

సంతాప సభలో వక్తలు



ఎంజెఎం సంతాప సభ గుంటూరులో నవంబర్ 30న జరిగింది. ఎంజెఎం సన్నిహితుడు తుమ్మల రంగారావు అధ్యక్షత వహించగా శాసన మండలి పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ డి. రామిరెడ్డి మాట్లాడుతూ పాతాళలోకానికి తొక్కబడిన ఎయిడెడ్ విద్యావ్యవస్థను బతికించేందుకు మాణిక్యరావు అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఎయిడెడ్ వ్యవస్థ కోసం ఎన్నో జిఓలు తీసుకొచ్చిన ఘనత ఎంజెఎంకే దక్కుతోందని చెప్పారు. కానీ నేడు ప్రభుత్వం ఆ జిఓలను కూడా రుద్దుచేస్తుందన్నారు. ఎయిడెడ్ వ్యవస్థను కాపాడుకునేందుకు ఉపాధ్యాయ, అధ్యాపకులు ఉద్యమాలు చేయాలని కోరారు. మరో ఎంఎల్‌సి వి.బాలసు బ్రహ్మణ్యం మాట్లాడుతూ మహోన్నత ఆశయాల సాధనకోసం చివరి వరకూ శ్రమించిన ఎంజెఎం సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ఎంజెఎం అనే ఒక లాంగ్‌మార్చ్ ముగిసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎల్‌సి కె.ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఎంజెఎం ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ నడుకట్టాలని కోరారు. ప్రభుత్వ విధానాలతో చిన్నాభిన్నమైపోతున్న ఎయిడెడ్ వ్యవస్థను రక్షించుకోనేందుకు ఉపాధ్యాయ, అధ్యాపక రగం ఉద్యమించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమ ధృవతారగా నిలిచిన ఎంజెఎం మరణం తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. అలుపెరగని పోరాటయోధునిగా నిలిచిన ఉద్యమకారుడని కొనియాడారు. ప్రపంచీకరణ ప్రభావంతో సంక్షోభంలో కూరుకుపోయిన విద్యారంగాన్ని పరిరక్షించేందుకు నేటి ఉపాధ్యాయులు సిద్ధంకావాలని కోరారు. ఎమ్మెల్సీ పి. సుబ్బారెడ్డి, ఆక్టా మాజీ అధ్యక్షులు రాజగోపాల్ ఆచార్య నాగర్జున యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హరగోపాల్, డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంగాధర్, యుటిఎఫ్ నాయకులు సుభాష్‌చంద్రబోస్, ఎం.ఏ.కె. దత్, ప్రభుదాస్, ఆక్టా ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరావు, ఎపిటిఎఫ్ నాయకులు రామారావు సుబ్బారావు,బి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్య ముక్కలైతే - ఇది విద్యారంగ విచ్ఛిన్నమే ఉపాధ్యాయుల ప్రమోషన్లకు దెబ్బ

యుటియఫ్ అభ్యంతరం

పాఠశాల విద్యశాఖను రెండు ముక్కలు చేయటం ఎందుకో ప్రభుత్వమే చెప్పాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డిమాండ్ చేస్తున్నది. ఇటీవల ముఖ్యమంత్రి కార్యాలయం నుండి విడుదలైన పత్రికా ప్రకటనలో డ్రాపౌట్స్‌ని అదుపు చేయటానికి, బాలికా విద్యని మెరుగు పర్చుటానికి తద్వారా నాణ్యమైన విద్యను పెంపొందించటానికి పాఠశాల విద్యను రెండు ముక్కలు చేస్తున్నట్లు ప్రాథమిక, సెకండరీ అనే రెండు భాగాలుగా విభజిస్తున్నట్లు చెప్పారు. అది ఎలా సాధ్యమో అందులో చెప్పలేదు. ప్రాథమిక విద్య ఏ తరగతి వరకు వుంటుంది, సెకండరీ విద్య ఏ తరగతి నుండి ప్రారంభం అవుతుందనే విషయాన్ని కూడ చెప్పలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యాహక్కు వెలుగులో ఈ మార్పు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే నిజమైతే విద్యాహక్కు బిల్లు ప్రకారం 1 నుండి 8వ తరగతి వరకు ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌గా పరిగణించాల్సి వుంటుంది. ఆ మాట ప్రభుత్వ ప్రకటనలో లేదు. ఇంటర్ మీడియట్‌ని పాఠశాల విద్యతో కలిపితే అదనంగా వచ్చే ప్రయోజనం ఏమిటో తెలియదు. ఒక వేళ సక్సెస్ స్కూల్స్ పథకం కోసమే రీస్ట్రక్చర్ చేస్తున్నారేమోనని అనుకొన్నా దాని మార్గదర్శకాల మేరకూ ప్రభుత్వ ప్రతిపాదన లేదు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల మాదిరిగా +2ని పాఠశాల విద్యలో కలుపుతున్నట్లు ప్రభుత్వ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ రాష్ట్రాల్లో ప్రాథమిక విద్య 8వ తరగతి వరకు వున్న విషయాన్ని మాత్రం చెప్పలేకపోయారు.

ఎలాంటి వివరణా లేకుండా రెండు ముక్కలు చేసి రెండు డైరెక్టరేట్‌లూ, ఇద్దరు మంత్రులూ, ఒక ప్రిన్సిపల్ సెక్రటరీ అంటున్నారు అంటే దీనితో విద్యారంగాన్ని ఏం చేయదల్చుకొన్నారో ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. ఏ రాష్ట్రంలో లేనిది మన రాష్ట్రంలోనే సర్వశిక్ష అభియాన్‌కి ప్రత్యేకంగా ఒక మంత్రిని పెట్టారు. దానితో పాఠశాల విద్యలో పరిపాలనా సమస్యలు తీవ్రమైనాయి. ఇప్పుడు రెండు ముక్కలు చేసేది అందుకోసమేననే అనుమానాలూ వున్నాయి. అందుకోసమే అయితే మంత్రుల పెత్తనం కోసమే తప్ప విద్యాభివృద్ధికి ఉపయోగపడేదికాదు. లేదా ప్రభుత్వం ఏకపక్షంగా చేస్తున్న ఈ చర్య ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యాపారానికి ఉపయోగపడేది అవుతుంది. అందువలన విద్యారంగానికి సంబంధించిన ఎవరితోనూ ముఖ్యమైన అంశాన్ని చర్చించకుండా విద్యావ్యాపారుల ప్రయోజనాలకే హడావుడిగా రెండు ముక్కలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. పైగా ప్రభుత్వ చర్యతో ఉపాధ్యాయుల ప్రయోజనం పెద్దఎత్తున దెబ్బతింటుంది. ప్రమోషన్ అవకాశాలు తగ్గిపోతాయి. అయినా ఇలాంటి మౌళికమైన మార్పును ఎవరితోనూ సంప్రదించకుండా, అసెంబ్లీలో చర్చించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా, అర్థాంతరంగా చేయటం సరియైనది కాదు. ప్రభుత్వ తొందరపాటు చర్యతో విద్యారంగం విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉన్నది. కనుక పాఠశాల విద్యను రెండు ముక్కలు చేసే విషయాన్ని విరమించాలని యుటియఫ్ డిమాండ్ చేస్తున్నది.

2009 జనవరి 30,31 ఫిబ్రవరి 1 తేదీలలో హిసార్‌లో ఎస్‌టిఎఫ్ఐ 4వ మహాసభలు

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) 4వ అఖిలభారత మహాసభలు జనవరి 30,31, ఫిబ్రవరి 1 తేదీలలో హర్యానా రాష్ట్రంలోని 'హిసార్' పట్టణంలో నిర్వహించబడుతున్నాయి. యుటియఫ్ రాష్ట్ర మహాసభలో ఎన్నిక చేయబడిన 55 మంది ప్రతినిధులుగాను మరొక 30 మంది పరిశీలకులుగాను, మన రాష్ట్రం నుండి ఎస్‌టిఎఫ్ఐ మహాసభలకు హాజరుకావాల్సి వుంటుంది. ఫిబ్రవరి 1వ తేదీన జరిగే ర్యాలీ, బహిరంగ సభలకు ఉపాధ్యాయులందరూ హాజరు కావచ్చు. లోగడ కలకత్తా, పాల్ఘాట్, హైదరాబాద్‌లలో జరిగిన ఎస్‌టిఎఫ్ఐ మహాసభలకు పలువురు ఉపాధ్యాయులు కుటుంబ సమేతంగా విచ్చేసి పరిసర ప్రాంతాలలోని దర్శనీయ స్థలాలను సందర్శించారు. అదే విధంగా ఈసారి ఉత్తర భారత దేశంలో దేశ రాజధాని ఢిల్లీకి సమీపంగా వున్న హిసార్‌లో జరిగే మహాసభలకు హాజరయ్యే విధంగా ఆ ప్రాంతంలోని టూరిస్ట్ కేంద్రాలను సందర్శించేందుకు ఉపాధ్యాయులు బృందాలుగా ఏర్పడి ప్యాకేజీ టూర్లు ఏర్పాటు చేసుకొని సిద్ధం కావాలని యుటియఫ్ కోరుతున్నది.

అప్రెంటీస్ సమస్యలు పరిష్కారమయ్యే దాకా నిరంతర పోరాటం
యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం

ఉపాధ్యాయుల అప్రెంటీస్ సర్వీస్ సమస్యలు పరిష్కారమయ్యే దాకా నిరంతర పోరాట కార్యక్రమాలు కొనసాగించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. నవంబర్ 8,9 తేదీలలో హైదరాబాద్‌లోని చెన్నుపాటి భవనంలో రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. గౌరవాధ్యక్షులు సుభాస్‌చంద్రబోస్ ప్రారంభోపన్యాసం అనంతరం ప్రధాన కార్యదర్శి యన్. నారాయణ కార్యకలాపాల నివేదిక సమర్పిస్తూ జాక్టో 13 రోజుల సమ్మె పోరాటం, పూర్వరంగం, అనంతర పరిణామాలు వివరించారు. సమ్మె సందర్భంగా ఉపాధ్యాయుల పోరాట స్ఫూర్తిని కార్యవర్గం అభినందించింది. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని చర్చల సందర్భంగా ముఖ్య మంత్రి అనుచిత వ్యాఖ్యలతో మూడులక్షల మంది ఉపాధ్యాయులను అవమానించడాన్ని తీవ్రంగా ఖండించింది. ప్రధానమైన ఏ ఒక్క సమస్యా పరిష్కరించక పోయినా, సమ్మె జీతానికే సంతృప్తి చెంది సమ్మె విరమించిన ఇతర సంఘాల లొంగుబాటు ధోరణిని తీవ్రంగా నిరసించింది. సమ్మె సందర్భంగాను, ముఖ్యమంత్రితో చర్చల సందర్భంలోను ఉపాధ్యాయుల ప్రయోజనాల కోసం యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం వైఖరిని ఉపాధ్యాయుల పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొని సమ్మెకు అండగా నిలచిన పిడిఎఫ్ యంఎల్‌సిలను రాష్ట్ర కార్యవర్గం అభినందించింది. అప్రెంటీస్ సర్వీస్, స్పెషల్ విద్యావాలంటీర్ల సర్వీస్ తదితర ముఖ్యమైన సమస్యలు పరిష్కారం అయ్యే దాకా పోరాటాన్ని కొన సాగించాలని కలిసి వచ్చే సంఘాలతో ఐక్య పోరాటం నిర్వహించాలని, లేకుంటే స్వతంత్రంగానే ఉద్యమించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

నవంబర్ 12 నుండి 16 వరకు పాత తాలూకా కేంద్రాలలో సదస్సులు నిర్వహించాలని నవంబర్ 17 నుండి 22 వరకు ముఖ్యమంత్రికి 2 లక్షల ఉత్తరాలు పోస్టు చేయాలని, డిసెంబర్ 1 నుండి 6 వరకు జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట సామూహిక రిలే నిరాహార దీక్షలు నిర్వహించాలని, డిసెంబర్‌లో జరిగే అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన మూడవ రోజున వేల మంది ఉపాధ్యాయులతో చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించింది. (అనంతరం డిసెంబర్ 1 నుండి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతున్నందున ఆఫీస్ బేరర్లు చర్చించి పోరాట కార్యక్రమంలో స్వల్ప మార్పు చేశారు. ఆ మేరకు నవంబర్ 26 నుండి 28 వరకు జిల్లా కేంద్రాలలో నిరాహారదీక్షలు, డిసెంబర్ 3న చలో అసెంబ్లీ నిర్వహించ బడినాయి.) అప్రెంటీస్, స్పెషల్ విద్యావాలంటీర్ల సమస్యలతో పాటు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించి అమలు జరపాలని, జి.ఓ. 610 అమలు సందర్భంగా బదిలీ చేయబడిన ఉపాధ్యాయుల సంఖ్యకు సమానంగా సూపర్ న్యూమరీ పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల రీషెడ్యూల్ ప్రకటించాలని, మున్సిపల్ టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, సక్సెస్ పాఠశాలలకు కొత్త పోస్టులు మంజూరు చేయాలని, జూనియర్ లెక్చరర్ ప్రమోషన్లు ఇవ్వాలని, అన్‌ఎయిడెడ్ సర్వీస్‌గల ఎయిడెడ్ టీచర్లకు 2005 ఆర్.పి.యస్. వేతనాలను అనుమతించాలని, మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకిచ్చే బియ్యం పరిమాణాన్ని పెంచాలని తదితర తీర్మానాలను సమావేశం ఆమోదించింది. సమ్మె తదనంతరం పోరాట కార్యక్రమాల వల్ల జిల్లాల మహాసభల నిర్మాణంలో జాప్యం జరుగుతున్నందున రాష్ట్ర మహాసభలను జనవరి 9,10,11 తేదీలకు వాయిదా వేయాలని కార్యవర్గం నిర్ణయించింది.

రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ డి.రామిరెడ్డి రెండవ రోజు సమావేశానికి హాజరై మాట్లాడుతూ 22 సం॥ల తర్వాత 13 రోజులపాటు ఐక్యంగా నిర్వహించిన చారిత్రాత్మక సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ స్ఫూర్తితో పోరాటాన్ని కొనసాగించాలని, పిడిఎఫ్ యంఎల్‌సిలు ఉద్యమానికి అండగా వుంటారని తెలిపారు.

నల్లగొండలో ముమ్మరంగా 11వ రాష్ట్ర మహాసభల ఏర్పాట్లు

నల్లగొండ పట్టణములో 2009 జనవరి, 9,10,11 తేదీలలో నిర్వహించబడే యుటిఎఫ్ 11వ రాష్ట్ర మహాసభలకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. జిల్లా కార్యవర్గ సభ్యులందరూ తమ తమ పనులలో తలమునకలైయున్నారు. ప్రధానంగా ఫండు క్యాంపెన్‌పై మండల శాఖలన్ని దృష్టి కేంద్రీకరించినవి. ప్రతి యుటిఎఫ్ కార్యకర్త ఒక నెల ఇంటీరిమ్ రిలీఫ్‌కు తగ్గకుండా విరాళము ప్రకటించాలని పిలుపు నివ్వగా, జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు సానుకూలంగా స్పందిస్తున్నారు. 20 లక్షలకు పైగా ఫండు వసూలు చేయాలనే లక్ష్యంతో ఆహ్వాన సంఘం కృషి చేయుచున్నది. మహసభల నిర్వహణకు గాను 18 రకాల కమిటీలు ఏర్పాటు చేయబడినవి ప్రతి కమిటీకి జిల్లా కార్యదర్శి ఒకరు కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. సావనీరు కమిటీకి కోదాడ డిగ్రీ కళాశాల రీడర్ అందె సత్యం కన్వీనరుగా వ్యవహరిస్తున్నారు. ప్రచార కమిటీ, సాంస్కృతిక కమిటీ, ఎగ్జిబిషన్ కమిటి మరియు సావనీరు కమిటీలు పని ప్రారంభించినవి. సాంస్కృతిక కమిటీ పాటల రచనపై వర్కు షాపు నిర్వహించింది. పాటల రికార్డింగ్ డిసెంబర్ 15 వరకు పూర్తి చేయుటకు ప్రయత్నం జరుగుచున్నది. సావనీరుకు అవసరమైన వ్యాసాలను విద్యావేత్తల చేత వ్రాయించడటం జరుగుతున్నది. మహాసభలు జరిగే మూడు రోజుల పాటు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో ఇతర జిల్లాల నుండి టీములు పాల్గొనాలని ఆహ్వాన సంఘం అన్ని జిల్లాల యుటిఎఫ్ శాఖలను కోరుతున్నది. ఎగ్జిబిషన్‌లో విద్యారంగం ప్రయివేటీకరణ, విద్యారంగం కార్పోరేటీకరణ, హైస్కూలు స్థాయి నోకాస్ట్, లోకాస్టు, టీచింగ్ ఎయిడ్స్, ప్రాథమిక స్థాయిలో టిఎల్‌యం, నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ ప్రభావము తదితర అంశాలపై ప్రదర్శన పెట్టాలని నిర్ణయించారు. ఈ అంశాలకు సంబంధించిన ప్రదర్శనాంశాలను కూడా వివిధ జిల్లాల నుండి ఆహ్వానిస్తున్నారు.

మొదటి రోజు బహిరంగ సభా కార్యక్రమము నాగర్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించాలని, ఈ కార్యక్రమములో పదిహేను వేలకు పైగా ఉపాధ్యాయులు పాల్గొంటారనే అంచనాతో తగిన ఏర్పాట్లు జరుగుచున్నవి. రెండు రోజుల ప్రతినిధుల సభలను చిన వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతినిధులకు బస ఏర్పాట్ల కొరకు వివిధ కళాశాలలను, పాఠశాలలను ఎంపిక చేశారు. ప్రచారంలో భాగంగా వాల్ రైటింగ్స్ ప్రారంభించబడినవి. ప్రచార సామాగ్రి తయారీకి ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో జరిగిన 10 మహసభలతో ఏ మాత్రం తీసిపోని విధంగా ఆతిధ్యం ఇచ్చేందుకు ఆహ్వాన సంఘం విశేషంగా కృషి చేస్తున్నట్లు చైర్మన్ చుక్కా రామయ్య, ప్రధాన కార్యదర్శి ఎ.నర్సిరెడ్డిలు తెలిపారు.

మహాసభలు - మన కర్తవ్యాలు

2009 జనవరి 9,10,11 తేదీల్లో యుటియఫ్ రాష్ట్ర 11వ మహాసభలు నల్లగొండలో జరపడానికి నిర్ణయం తీసుకున్నారు. నల్లగొండ పోరాటాల గడ్డ, త్యాగాల నిధి అదే మాదిరిగా ఫ్లోరోసిస్ నీటితో బాధపడుతున్న జిల్లా కూడా! ఉద్యమానికి సామాజిక విలువలు జోడించి, ప్రజా పోరాటాలతో సమ్మేళనం చేసి ఒక బలమైన ప్రజా ఉద్యమంగా నిర్మింపబడిన ఉపాధ్యాయ ఉద్యమం కలిగిన జిల్లా నల్లగొండ.


చుక్కా రామయ్య, MLC

ఈ జిల్లాలో మహాసభలు జరగడం ఉపాధ్యాయుల్లో ఒక చైతన్యాన్ని కలిగించినది. ప్రతి మహాసభ ఉపాధ్యాయ ఉద్యమంలో ఒక మైలురాయి. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ఉపాధ్యాయ ఉద్యమ ప్రతినిధులందరూ ఒక దగ్గర సమావేశమై గత 2 సం॥లలో జరిగినటువంటి ఉద్యమాలను సమీక్ష చేసుకోవడం, సాధించిన విజయాలను కన్సాలిడేట్ చేసుకోవడం, వైఫల్యాల నుండి పాఠాలు తీసుకోవటం, రాబోయే 2 సంవత్సరాలకు కావలసిన ప్రణాళికను రూపొందించుకోవడం ప్రతినిధుల మొదటి కర్తవ్యం. అందుకోసం పాఠశాల, స్కూల్ కాంప్లెక్స్ స్థాయి నుండి మొదలుకొని మండల, జిల్లా స్థాయి వరకు మహాసభలు జరిపి ప్రతి ప్రాథమిక సభ్యుడిని ఈ కార్యక్రమంలో భాగస్వామిని చేయడం ప్రజాస్వామిక లక్షణానికి తార్కాణం. ఉపాధ్యాయుల సర్వీసు కండీషన్లు ఎంత ప్రధానమో. రాష్ట్ర విద్యా ప్రగతి కూడా మనకు అంతే ప్రధానము. విద్యా సంస్కరణలను గుడ్డిగా వ్యతిరేకించే సంఘం కాదు మనది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర విద్యారంగంలో అభివృద్ధిని సాధించాలి. అందు కోసం గత అనుభవాలను సమీక్ష చేసుకొని ప్రపంచంలో జరుగుతున్న ప్రయోగాలను అధ్యయనం చేసి మన విద్యా విధానంలో మార్పు రావాలని మన సంఘం కాంక్షిస్తుంది. ఈ మహాసభల్లో ఒకవైపు ఉపాధ్యాయుల స్థితి గతులు, సర్వీస్ కండీషన్లు, జీత భత్యాలపై శాస్త్రీయంగా అధ్యయనం చేస్తూనే రాష్ట్రం విద్యా విధానం రూపకల్పనలో సంఘం పాలసీని నిర్ణయించుకునే అవకాశం వున్నది.

ఈ మహాసభల్లో ఈ రెండు అంశాలపై చర్చిస్తూ ప్రపంచ ఆర్థిక రంగంలో వచ్చిన సంక్షోభం యొక్క లోతు పాతులను పరిశీలిస్తూ దాని ప్రభావం దేశం యొక్క విద్యా విధానంపైన ఏ విధంగా ప్రభావం చూపుతున్నది. దేశ ప్రగతికి ఇది ఏ మేరకు సహాయ పడుతుందనే అంశాన్ని బేరీజు వేసుకునే సమయం ఇది. విద్య దేశ ఆర్థిక మరియు సామాజిక పరిస్థితులకు దూరంగా వుండి ఆలోచించేది కాదు. సమాజంలో అంతర్భాగమై వుంటుంది. సమాజ శ్రేయస్సుకు విద్య ఎలాంటి పాత్ర వహించాలి. ఉపాధ్యాయులు ఏ కర్తవ్యం నిర్వహించాలో ఈ మహాసభలో నిర్ణయించబడుతుంది. ఈ మహాసభ ఉద్యమానికి దిశను నిర్దేశిస్తుంది కాబట్టి ఇది కేవలం పంతుళ్ళకే కాదు పరోక్షంగా దేశ ప్రగతికి బాటవేసే అవకాశం ఉంటుంది.

ఈ మహాసభలు సాధారణ ఎన్నికలకు మూడు నెలల ముందుగా జరుగుతున్నాయి. ప్రతి పార్టీ రాజకీయ ప్రచారం జోరుగా చేసే కాలమిది. అన్ని రాజకీయ పార్టీలు వాటి మేనిఫెస్టోలను ప్రకటిస్తాయి. దాని ఆధారంగానే అవి తమ ప్రచారం చేస్తాయి. ఇప్పటి వరకు విద్యా విషయాలపై చర్చలు జరిగే సాంప్రదాయం లేదు. ఈ మహాసభల సందర్భంలో రాజకీయ పార్టీలను ఆహ్వానించి దేశం యొక్క విద్యావసరాలను వారందరి దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఉంటుంది. ఈ విద్యా సదస్సులలో రాబోయే సంవత్సరాలలో దేశ అవసరాలు, పాఠశాల విద్యారంగాలలో ఏం మార్పులు అవసరము, రాజకీయ పార్టీల పాత్ర ఏమిటి అనే అంశాలపై సూచనలు చేసే సదవకాశం కలుగుతుంది.

చాలా కాలం నుండి మనం విద్యను ప్రాథమిక హక్కుగా చేయాలని పోరాడుతున్నాం. మన పోరాట ఫలితం వలన ఆరు సంవత్సరాల క్రితం విద్య హక్కుగా గుర్తించబడింది. పార్లమెంటులో 2002లోనే బిల్లు ప్రవేశ పెట్టారు. కానీ ఇప్పటి వరకు అది చట్టం కాలేదు. ప్లానింగ్ కమీషన్ ప్రధానమైన అభ్యంతరం చూపింది. ఈ హక్కు అమలు పరచాలంటే రు. 15,000 కోట్లు అవసరమని దానిని కేంద్రం, రాష్ట్రాలు ఏ విధంగా భరించాలనే చర్చ జరిగింది. ప్రజల ఆశయాలకు ఉపశమనం చేయాలనే ఉద్దేశ్యంతో అర్ధ మనసుతోనే ఎన్నికలకు 4 నెలల ముందు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. లోకసభ రద్దు కాబోతున్నది కనుక ఇది మరో రెండు సంవత్సరాలకు వాయిదా పడే అవకాశం ఉన్నది. కాబట్టి ఇది వాయిదా పడకుండా ఉండాలంటే రాజ్యసభలో ప్రవేశ పెట్టాలి. అందుకు ప్రజా ఉద్యమమే రావలసిన అవసరం ఉన్నది. ఇప్పటికే 2.2% విద్యా సెస్సును సేకరించారు. కనుక ఖర్చు మొత్తం రాష్ట్రాలపై భారం మోపకుండా కేంద్ర ప్రభుత్వమే భరించాల్సి వుంటుంది. విద్యా హక్కు బిల్లును ఆచరణలోకి తీసుకు వచ్చేందుకు తీసుకోవలసిన కార్యక్రమాన్ని ఈ మహాసభ నిర్ణయిస్తుందని ఆశిస్తున్నాను.

మనం గత కొన్ని సంవత్సరాల నుండి రెండు ప్రధాన కోర్కెలపై పోరాటాలు నిర్వహిస్తున్నాము. అవి ఒకటి ఏకీకృత సర్వీసు నిబంధనలు, రెండు అప్రెంటీస్ టీచర్ల సమస్యలు. వాటి పరిష్కారానికి 13రోజుల సమ్మె కూడా చేశాము. రిక్త హస్తాలతో బయటికి నెట్టి వేయబడ్డాం. ఉపాధ్యాయులు మాత్రం ఈ సమస్యలను ఎక్కువ కాలం అపరిష్కృతంగా వుండటానికి అంగీకరించే స్థితిలో లేరు.

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 73,74 రాజ్యాంగ సవరణలు, సుప్రీం కోర్టు విచారణలోనున్న కేసు ఏకీకృత సర్వీసు రూల్స్‌కు అవరోధంగా వున్నాయి. ప్రభుత్వం సమస్యను తాత్కాలికంగా పరిష్కరించటానికి బదిలీలు, ప్రమోషన్లు ఇవ్వాలనే యోచన చేస్తున్నది. వీటిన్నింటి ప్రభావం విద్యారంగంపై ఏ విధంగా వుంటుందనే అంశాలను బేరీజు వేసుకోవడానికిదొక సదావకాశం. ఏ రాష్ట్రంలోనూ లేనటువంటి అప్రెంటిస్ విధానాన్ని ప్రవేశ పెట్టి 14 సం॥లుగా విద్యారంగంలో విచిత్రమైన స్థితిని తీసుకువచ్చింది. ప్రభుత్వం తన చర్యను సమర్థించుకోలేక పోతున్నది. నాలుగు మాసాలు ఆగండంటూ ఎండమావులను చూపించి బాధ్యత నుండి తప్పించుకోజూస్తున్నది. ఈ అన్యాయాన్ని ఇంకానా ఇక సాగనీయమని ఉపాధ్యాయులంటున్నారు. ప్రజల అభిష్టానికి తల ఒగ్గి టీచర్లకు అండగా నిలబడి మనం పోరాట శక్తిని సమకూర్చు కుంటున్నాము. మనం ఎంత అప్రమత్తంగా, చురుకుగా ఉంటే అప్పుడే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. మన సంఘటిత శక్తిని ప్రదర్శించుకునే అవకాశం ఈ మహాసభ ద్వారా మనకు లభిస్తున్నది.

ప్రభుత్వం కొత్త, కొత్త సంస్కరణలను ప్రవేశపెట్టి విద్యారంగాన్ని చిందర వందర చేసింది. ప్రభుత్వ అనాలోచిత చర్యల వలన విద్యారంగంలో నైరాశ్యం ప్రబలింది. దీనితో నష్టపోయేది పబ్లిక్ విద్యారంగమే. ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరచేటందుకు ఇదొక ఎత్తుగడ. విద్య వైద్య రంగాలు బలహీన పడితే దేశ ప్రజాస్వామిక వ్యవస్థ పునాదులే కదులుతాయి. మన సంఘం ప్రజాస్వామిక వ్యవస్థలో కట్టుబడి ఉన్నది కాబట్టి ప్రజారంగానికి అంకితమైన సిద్ధాంతపరమైన సంఘం కనుక పబ్లిక్ రంగాన్ని కాపాడుకొనుటకై మనం ఏం చేయాలి? ఏ శక్తులను సమీకరించాలి? అనే అంశాలపై ఈ మహాసభ ఏం నిర్ణయించి పిలుపిస్తుందోనని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు.

ఈ మహాసభ చరిత్రాత్మకంగా నిలచిపోవాలంటే మన నిర్ణయాలు ప్రజల్లోకి ఎంతగా చొచ్చుకొని పోతాయో అనేది ప్రధానం. కాబట్టి ప్రతినిధులందరూ ఆలోచించుకొని, చర్చలలో క్రియాశీలక భాగస్వాములై విజయవంతం చేస్తారని తోటి కార్యకర్తగా, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షునిగా మనవి చేస్తున్నాను. చర్చలు ఎంత ఫలవంతంగా జరిగితే మన కార్యక్రమం కూడా అంతగా విజయవంతం కాగలదు. మీ భాగస్వామ్యం, మీ చొరవ, మీ ఆలోచనలే సంఘానికి బలం, బలగం అందుకే ఈ మహాసభ చరిత్రలో ఒక మైలురాయిగా మిగిలి పోతుందని ఆశిస్తాను. ♦

ఉద్యోగులు - ఆదాయపు పన్ను



ఆర్. నర్సింహాచారి
సంపాదక వర్గసభ్యులు

కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను చట్టం-1961ని 1 ఏప్రిల్ 1962 నుంచి అమలులోకి తెచ్చింది. ఈ ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షను 192 ననుసరించి ప్రతి ఉద్యోగి తన వేతన ఆదాయాలను బట్టి ప్రతి సంవత్సరము ఆదాయపు పన్నును చెల్లించవలసి యున్నది. ఏప్రిల్ 1వ తేదీ నుండి మార్చి 31 వరకు గల ప్రతి ఆర్థిక సంవత్సరములోని 12 నెలల వేతనము యితర ఆదాయాల మొత్తంపై ఆ ఆర్థిక సంవత్సరములో ఆదాయపు పన్ను నిబంధనలననుసరించి పన్నును మదింపు చేయాలి. ఆదాయపు పన్ను నిబంధనలు బడ్జెట్ సమావేశంలో పార్లమెంటులో సవరించి ఆమోదించబడతాయి. ఆ విధంగా సవరించిన నిబంధనల ప్రకారం తరువాతి ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్నును చెల్లించాలి.

ఆదాయపు పన్నుకు సంబంధించి ఆర్థిక చట్టం -2008లో చేసిన మార్పులు :-

1. ఆదాయపు పన్ను రేట్లలో మార్పులు :-

రూ.1,50,001 నుండి రూ. 3లక్షల వరకు 10%.
రూ. 3,00,001 నుండి 5 లక్షల వరకు 20%
రూ. 5,00,001 మరియు పైబడిన ఆదాయంపై 30%

2. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రు. 1 లక్ష 10వేల నుంచి రు. 1 లక్ష 50వేలకు పెంచబడింది. అదే మహిళలకైతే లక్షా 45 వేల నుంచి లక్షా 85 వేలకు, సీనియర్ సిటిజన్లకైతే లక్షా 95 వేల నుండి 2లక్షల 25వేల వరకు పన్ను మినహాయింపు పెంచబడింది.
3. ఉద్యోగి తల్లిదండ్రులకై చెల్లించిన మెడికల్ ఇన్సూరెన్స్ అదనపు తగ్గింపు రూ. 15,000(పెరెంట్స్ సీనియర్ సిటిజన్స్ అయితే రూ.20,000)
4. సీనియర్ సిటిజన్ స్కీమ్, 2004 మరియు పోస్టాఫీస్‌లో 5సంవత్సరాల టర్మ్ డిపాజిట్లు సెక్షన్ 80 - సి క్రింద చేర్చబడింది.

వేతనాదాయం :-

ఎ) క్రింది అంశములకు చెందిన ఆదాయాలు వేతనాదాయంగా పరిగణించబడతాయి.

1. వేతనములు (మూల వేతనం, డి.ఎ, హెచ్.ఆర్.ఎ, సిసిఎ, ప్రోత్సాహపు యింక్రిమెంట్లు, తాత్కాలిక భృతి) 2. కమీషన్లు, 3. వేతన బకాయిలూ, వేతన అడ్వాన్సు, 4. పెన్షన్, 5. లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ (సరండర్‌లీవు), 6. బోనస్, 7. అదనపు ఆదాయం (Perquisites -రెంట్ ఫ్రీ క్వార్టర్ విలువ, వసతి యొక్క అద్దెలో తగ్గింపు మొదలగునవి)

బి) క్రింది అంశములకు చెందిన ఆదాయాలు వేతనాదాయంగా పరిగణించబడవు-

1. గ్రాట్యూటీ, 2. కమ్యూటెడ్ పెన్షన్, 3. యల్‌టిసి, 4. పియఫ్ చెల్లింపులు, 5. టూర్ / ట్రాన్స్‌ఫర్ టిఎ & డిఎ, 6. రిటైరైన తదుపరి లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, 7. కన్వేయన్స్ అలవెన్స్, 8. మెడికల్ రీయింబర్స్‌మెంట్, 9. ఎడ్యుకేషన్ అలవెన్స్.

హెచ్‌ఆర్‌ఎ మినహాయింపు సెక్షన్ 10(13A) :-

ఉద్యోగి అద్దె ఇంట్లో వుంటున్నట్లయితే హెచ్‌ఆర్‌ఎ మినహాయింపుగా యీ క్రింది మూడింటిలో అత్యంత తక్కువైన మొత్తం అతని వేతనాదాయం నుండి తగ్గించబడుతుంది-

ఎ) వాస్తవంగా పొందిన ఇంటి అద్దె అలవెన్సు

బి) వేతనంలో 10 శాతంకంటే అదనంగా చెల్లించిన ఇంటి అద్దె (అనగా వాస్తవముగా చెల్లించిన ఇంటి అద్దె నుండి వేతనంలో 10% తగ్గించాలి)

సి) వేతనములో 40 శాతం.

గమనిక :- 1. రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిర్ణయించదానికి ఉద్యోగి పొందుతున్న డిఎ పరిగణనలోనికి తీసుకొనబడు సందర్భంలో అట్టి డి.ఎ. కూడ యిచట వేతనంగా భావించబడుతుంది.

2. ఇంటి అద్దె చెల్లిస్తున్న వారు నెలకు 3000/-పైన వుంటే రసీదు జతపరచాలి. అంతకన్నా తక్కువ వున్న వారు రసీదు జతపరచనవసరం లేదు. కాని అద్దె చెల్లిస్తున్నట్లు అండర్ టేకింగ్ యివ్వాలి.

Income on House Property (+) or (-) (Under Section 24) :-

1. గృహ నిర్మాణమునకు అప్పు తీసుకొని స్వంతంగా నివాసమున్నచో అప్పుపై వడ్డీ రు. 1,50,000ల వరకు మినహాయింపు కలదు.
2. అద్దెకు యిచ్చినచో, వాస్తవముగా పొందిన అద్దె (-) మున్సిపల్ టాక్సు, 30% వరకు మరమ్మతులు, మెయింటెనెన్సుకు మొత్తం అద్దె నుండి తీసివేసి మినహాయింపు పొందాలి.

తగ్గింపులు (Deductions)

ఉద్యోగి యొక్క స్థూల ఆదాయము నుండి హెచ్‌ఆర్‌ఎ మినహాయింపు పోను మిగిలిన ఆదాయము నుండి ఈ క్రింది తగ్గింపులు అనుమతించబడతాయి.

1. **వృత్తి పన్ను(సెక్షన్-16) :-** ఉద్యోగి వృత్తి పన్నుగా చెల్లించిన మొత్తము.
2. **చాప్టర్ VI-A క్రింద తగ్గింపులు :**

ఎ. సెక్షన్ 80**C** క్రింద యీ క్రింది తగ్గింపులు అనుమతించబడతాయి.

i. **యల్‌ఐసి ప్రీమియం :-** ఉద్యోగి, ఉద్యోగి యొక్క భార్య / భర్త పిల్లల కొరకు చెల్లించినది.

ii. **పిఎఫ్ చందా :** ప్రావిడెంట్ ఫండ్ యాక్ట్-1925 వర్తించే ఏ పిఎఫ్ ఖాతాకైనా చెల్లించినది. అట్లే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌కు చెల్లించిన చందా.

iii. **నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ :-** (VIII వ ఇష్యూ)

iv. **యూనిట్ లింక్‌డ్ ఇన్సూరెన్స్ ప్లాన్ :-** యుటిఐ లేక ఎల్‌ఐసి నిర్వహణలోని యూలిప్‌నకు ఉద్యోగి, ఉద్యోగి యొక్క భార్య, భర్త పిల్లల కొరకు చెల్లించిన చందా.

v. **యల్‌ఐసి యాన్యుటి ప్లాన్ :-** యల్‌ఐసి యాన్యుటీ ప్లాన్‌కు చెందిన జీవన్ ధార, జీవన్ అక్షయ్ వంటి ప్లాన్‌లకు చెల్లించిన చందాలు.

vi. **మ్యూచవల్ ఫండ్ యూనిట్స్ :-** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఏ మ్యూచువల్ ఫండ్ యొక్క యూనిట్స్ కొరకైనా చెల్లించిన చందాలు.

vii. **పెన్షన్ ఫండ్ :-** కేంద్ర ప్రభుత్వం గుర్తించిన ఏ మ్యూచువల్ ఫండ్‌కు చెందిన పెన్షన్ ఫండ్‌కైనా చెల్లించిన చందాలు

viii. **గృహ నిర్మాణం అప్పులు :-** వసతి గృహ నిర్మాణము లేక కొనుగోలుకై ప్రభుత్వం / బ్యాంక్‌లు / యల్‌ఐసి / నేషనల్ హౌసింగ్ బ్యాంక్ నుండి పొందిన అప్పులను తీర్చుటకు తిరిగి చెల్లించిన అసలు (Principal amount)

ix. **ట్యూషన్ ఫీ :-** ఇద్దరు పిల్లలకు ఏ విద్యా సంస్థలకైనను చెల్లించినది .

x. పోస్టాఫీస్‌లో లేదా షెడ్యూల్ బ్యాంక్‌లో మినిమంగా 5సంవత్సరాల ఫిక్స్‌డి చేసిన టర్మ్ డిపాజిట్లు

xi. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్, 2004

బి) ఎల్‌ఐసి లేదా కేంద్ర ప్రభుత్వం గుర్తించన న్యూపెన్షన్ స్కీమ్‌కు చెల్లించిన కంట్రిబ్యూషన **(సెక్షన్-80- CCC)** రు. లక్ష గరిష్ఠ పరిమితితో

సి) **పెన్షన్ కంట్రిబ్యూషన్ (సెక్షన్-80- CCD) :-** నూతన పెన్షన్ స్కీమ్‌కు వేత్తనములలో చెల్లించిన పదిశాతం కంట్రిబ్యూషన్.

గమనిక :- 80 C, 80 **CCC**, 80 **CCD**ల క్రింద తగ్గింపుల మొత్తం రు. 1 లక్ష గరిష్ఠ పరిమితికి లోబడి వుంటుంది.

సి. **మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం (సెక్షన్-80 D) :-** ఉద్యోగి, ఉద్యోగి భార్య / భర్త, ఆధారిత పిల్లలు, తల్లిదండ్రులకై చెల్లించిన ప్రీమియం మొత్తము రు. 15 వేల గరిష్ఠ పరిమితితో. తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్స్ అయితే రు. 20,000/-ల వరకు చెల్లించిన ప్రీమియంకు మినహాయింపు. మరియు పేరెంట్స్ కొరకై చెల్లించిన ఇన్సూరెన్స్ అదనపు తగ్గింపు రూ.15000 (పేరెంట్స్ సీనియర్ సిటిజన్స్ అయితే రూ. 20,000)

డి) **వికలాంగులైన ఆధారితుల ఖర్చు (సెక్షన్-80 DD) :-** మానసిక లేక శారీరక వైకల్యము గల ఆధారితుల వైద్యం, నిర్వహణ, పోషణకై చేసిన ఖర్చులను రు. ~~50,000/-~~ 1,00,000 వరకు తగ్గించబడతాయి.

ఇ) **వైద్య చికిత్స ఖర్చులు** (80 DDB) :- ఉద్యోగి స్వంత విషయములోగాని,

ఆధారపడిన కుటుంబీకులకు తీవ్ర రోగాల చికిత్సకై చేసిన వాస్తవ వైద్య ఖర్చుల నుండి రు. 40000 వరకు మినహాయింపు గలదు. సీనియర్ సిటిజన్స్‌కి 60000 వరకు మినహాయింపుగలదు. ఈ సదుపాయము పొందగోరు వారు నిర్ణీత ఫారం 10 (I) లో ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న పి.జి. డిగ్రీ కలిగిన న్యూరాలజిస్టు, అంకోలిజిస్టు, హెమటోలజిస్టు, యూరోలజిస్టు, ఇమ్యూనోలోజిస్టు లేదా ప్రత్యేక నైపుణ్యము కలిగిన ఇతర స్పెషలిస్టు నుండి వైద్య ధృవపత్రము జత చేయాలి.

ఎఫ్) **వికలాంగుడైన ఉద్యోగికి ప్రత్యేక తగ్గింపు (సెక్షన్-80 U)**:- వైద్యాధికారి యిచ్చిన ధృవ పత్రమును బట్టి రు. 50 వేలు తగ్గింపు అనుమతించబడుతుంది. వైకల్య తీవ్రతను బట్టి అది రు. ~~75~~ వేల వరకు అనుమతించబడుతుంది. 1,00,000

జి) **ఎడ్యుకేషన్ లోను (సెక్షన్-80 E)**:- ఉద్యోగి, భార్య / భర్త, పిల్లల ఉన్నత చదువులకై తీసికొనిన అప్పుపై చెల్లించిన వడ్డీని పూర్తిగా ఆదాయంలో నుంచి 8 ఏళ్ళ వరకు లేదా అప్పు తీరే వరకూ ఏది ముందైతే అది తగ్గించబడుతుంది.

హెచ్) విరాళములు (సెక్షన్ 80 G) : 1. ప్రధానమంత్రి జాతీయ సహాయక నిధి, 2. ప్రధానమంత్రి భూకంప సహాయ నిధి, 3. జాతీయ మతసామరస్య నిధి, 4. యూనివర్శిటీ లేక ఏదైనా విద్యా సంస్థకు యిచ్చిన విరాళములకు ఆదాయం పన్ను శాఖ నుండి మినహాయింపు వున్నచో అట్టి మొత్తము, 5. జిల్లా సాక్షరతా సమితికి, 6. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తుఫాను సహాయనిధికి, 7. జాతీయ క్రీడల నిధికి యిచ్చిన విరాళము మొత్తం 100 శాతం ఆదాయం నుండి తగ్గించబడును. 1. ప్రధానమంత్రి కరువు సహాయక నిధి, 2. జాతీయ బాలల నిధి, 3. రాజీవ్ గాంధీ ఫౌండేషన్, 4. ఇందిరా గాంధీ స్మారక నిధి, ప్రత్యేక మినహాయింపు పొందిన దేవాలయము, చర్చి, మసీదుల పునర్నిర్మాణము, రిపేర్లకై యిచ్చిన విరాళములలో 50 శాతము ఆదాయం నుండి తగ్గించబడును.

పన్ను విధించదగు ఆదాయం (Taxable Income) మొత్తం ఆదాయం నుండి హెచ్ఆర్ఎ మినహాయింపు మరియు పైన పేర్కొనిన తగ్గింపులు పోను మిగిలిన ఆదాయం పన్ను విధించదగు ఆదాయం అవుతుంది. క్రింది రేట్ల ప్రకారం ఆ ఆదాయంపై పన్నును లెక్కించవలసి వుంటుంది.

ఆదాయపు పన్ను రేట్లు

ఆదాయం	**పన్ను రేట్లు**	
	మహిళలకు	**ఇతరులకు**
రు. 1,50,000 వరకు	పన్ను లేదు	పన్నులేదు
రు. 1,50,001 నుండి 1,80,000 వరకు	పన్నులేదు	1,50,000లకు మించిన మొత్తంపై10%
రూ. 1,80,001 నుండి 3,00,000 వరకు	1,80,000కు మించిన మొత్తంపై 10%	- do -
రు. 3,00,001 నుండి 5,00,000 వరకు	రు. 12,000+3,00,000 మించిన మొత్తంపై 20%	రు. 15,000+ 3,00,000 మించిన మొత్తంపై 20%
రు. 5,00,001 లు మరియు పై బడిన	రు.52,000+5,00,000 పైబడిన మొత్తంపై 30%	రు. 55,000+5,00,000 పైబడిన మొత్తంపై 30%

~~**సర్‌ఛార్జి**:- రు. పది లక్షల ఆదాయం వరకు ఎలాంటి సర్‌ఛార్జి లేదు. 10 లక్షలకు మించిన ఆదాయముపై చెల్లించే పన్నుపై 10 శాతం సర్‌ఛార్జిగా చెల్లించాలి.~~

విద్యాసెస్ :- ఆదాయపు పన్ను ~~మరియు సర్‌ఛార్జి మొత్తాల~~పై కలిపి 3 శాతం విద్యాసెస్ చెల్లించాలి.

ఆదాయం పన్ను రిటర్న్స్:- ఆదాయం పన్ను పరిధిలోనికి వచ్చే ప్రతి ఉద్యోగి అనగా రు. ఒకలక్ష యాభై వేల ఆదాయం పై బడిన ఉద్యోగి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2008-09నకు సంబంధించిన రిటర్న్‌ను నిర్ణీత ప్రొఫార్మా (నం. 16 ఎఎ)లో ఎసెస్‌మెంట్ సంవత్సరము 2009-10లో జులై 31లోగా దాఖలు చేయాలి. పాన్ (Permanent Account Number -PAN) వున్నవారు తప్పనిసరిగా దానిని నమోదు చేయాలి. అది లేనివారు పాన్‌కై ప్రత్యేక దరఖాస్తును దాఖలు చేయాలి. లేనిచో రు. 10000ల వరకు పెనాల్టీ వేసే ప్రమాదం వున్నది. పన్ను చెల్లించవలసిన వారు మార్చి 31లోగా చెల్లించాలి లేదా ఆ పన్ను చెల్లించకుండా వుండుటకు అవసరమైన మొత్తములను వివిధ పొదుపు పథకములలో ఉంచి మినహాయింపును పొందాలి.

అదనపు సమాచారం :- ఆదాయపు పన్ను మదింపుకు సంబంధించి మరింత సమాచారము కొరుకొనే వారు రాష్ట్ర ప్రభుత్వ వెబ్ సైట్ www.aponline.gov.in ను గాని కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్ www.incometaxindia.gov.in ను గాని చూడగలరు. ✱

COMPUTATION OF INCOME TAX FOR THE FINANCIAL YEAR 2008-09 (MODEL SHEET)

1.	Name of the Employee :		
2.	Designation :		
3.	Name of the Office :		
	Address :		
4.	Salary Income :		
	a) Pay :	Rs.	1,86,000
	b) DA :	Rs.	76,284
	c) HRA :	Rs.	18,600
	d) CCA :	Rs.	-
	e) Spl.Pay/PP :	Rs.	1800
	f) Other allowances :	Rs.	-
	Gross Total Income :	Rs.	2,82,684
5.	H.R.A. Exemption. (Least of the following)	Rs.	
	i) HRA actually received	Rs.	18,600
	ii) Rent paid in excess of 10% of Salary	Rs.	19,800
	iii) 40% of Salary	Rs.	74,400
	Least of the Above 3: Rs. 18,600		
6.	Total Income(4-5) :	Rs.	2,64,084
7.	Deductions	Rs.	-----
	a) P Tax (U/S 16)	Rs.	2400
	b) Intrest Paid on Housing Loan: (U/S 24 -b)	Rs.	20,000
	c) Medical Reiumbersment if any	Rs.	------
	Total (A to C)	Rs.	22,400
8.	Net Income (6-7)	Rs.	2,41,685
9.	Deductions Under Chapter VI-A (Section 80C,80-CCC, 80CCD Maximum 1 Laksh)		
	a) GPF :	Rs.	60,000
	b) A.P.G.L.I. :	Rs.	600
	c) GIS :	Rs.	720
	d) Housing Loan Prl. amount:	Rs.	3,000
	e) Tuition Fees	Rs.	13,500
	f) NSC :	Rs.	-------
	g) LIC :	Rs.	4,300
	h) Any others :	Rs.	-----
	Total (80C,80CCC,80CCD)	Rs.	82,120
10.	Total Income (8-9) :	Rs.	1,59,564
11.	Deductions Under Chapter VI-A		
	a) Medical Insurance(80-D)	Rs.	------
	b) Handicapped Dependent (80 DD)	Rs.	------
	c) Medical Treatment (80 DDB)	Rs.	------
	d) Int.Paid on Edn.Loan (80 E)	Rs.	6,200
	e) Donations C.M.ReliefFund (80G)	Rs.	-----
	f) P.H. Assess (80-U)	Rs.	-----
12.	Aggregate of deductibale above (a to f)	Rs.	6,200
13.	Net Taxable Income(10-12)	Rs.	1,53,.364
	Rounded to :	Rs.	1.53.360
14.	Tax Payable on total Income	Rs.	336
15.	Add. Surcharge :	Rs.	----
16.	Education Cess(3%) :	Rs.	10
17.	Tax Payable(14+15+16):	Rs.	346
18.	Less: Already paid Tax :	Rs.	Nil
19.	Tax Payable/Refundable :	Rs.	346

Sign of the Employer **Sing of the Employee**

సమ్మెలో ఉపాధ్యాయుల గెలుపు జాక్టో ఓటమి

(ఉపాధ్యాయుల సమ్మెపై అక్టోబర్ నెల "ఉద్యోగక్రాంతి" వ్రాసిన 'సంపాదకీయాన్ని' పాఠకుల అవగాహన కోసం యదాతథంగా ప్రచురిస్తున్నాము.)

13 రోజుల ఉపాధ్యాయుల సమ్మె యుద్ధాన్ని తలపించింది. యుద్ధంలోలాగే ప్రభుత్వం ఎత్తులు, జిత్తులూ, కుటిల పన్నాగాలూఅవలంభించి సమ్మెను అణచ జాసింది. కాని రాష్ట్రంలోని 3 లక్షలు పైగా ఉపాధ్యాయులు 22 సంఘాల జాక్టో నాయకత్వంలో వీరోచితంగా పోరాడారు. చారిత్రాత్మకమైన ఉపాధ్యాయుల సమ్మె విలువైన పాఠాలే నేర్పింది. సమ్మె విఫలం అయిందా? సఫలం అయిందా? ప్రధాన డిమాండ్లు సాధించకుండానే విరమించారా? నాయకత్వంలో చీలికలు ఎందుకు వచ్చాయి.? ఇత్యాది ప్రశ్నలు ఉద్యమంలో జనించాయి. సమ్మెలు కార్మికవర్గం చేసే యుద్ధాలు కనుక సమ్మె అనుభవాలు నివృత్తి చేసుకోవడం ఉద్యమ శక్తుల కర్తవ్యం.

లక్షలాది ఉపాధ్యాయులు హృదయపూర్వకంగా సమ్మెలో పాల్గొనడానికి ప్రధానకారణం వారి సమస్యలే కాని ప్రభుత్వం దుష్ప్రచారం చేసినట్లుగా సంఘాల ప్రోద్బలం కాదు. గత 4 ఏండ్లుగా ఎదురుచూస్తున్న ఏకీకృత సర్వీసు నియమాలు ఎటూ తేలకుండా ఉపాధ్యాయుల జీవితాలను ఛిద్రం చేస్తున్నవి. వీటి మూలంగా 40,000 మందికి రావాల్సిన ప్రమోషన్లు నిలిచిపోగా అనేకమంది ప్రయోజనం పొందకుండానే రిటైర్ అయ్యారు.

అత్యవసరమైన బదిలీలకు నోచుకోక టీచర్లు కుటుంబ సమస్యలతో తల్లడిల్లుతున్నారు. సర్వీసు రూల్స్ అడ్డంకితో క్రొత్త నియామకాలు లేక వేలాది పోస్టులు ఖాళీగా ఉండి ఉపాధ్యాయులపై పని భారం పెరిగింది. అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత విద్యార్థులకు నష్టం చేస్తోంది. కోర్టు లిటిగేషన్లో చిక్కుబడిన ఏకీకృత సర్వీసు రూల్స్ బయట పడాలంటే రాష్ట్రపతి ఉత్తర్వులకు సవరణ అవసరమని గుర్తించిన ప్రభుత్వం, చిత్తశుద్ధితో ఆ కార్యాన్ని సాధించడంలో మాత్రం విఫలమైంది. సమ్మెలో మరో ముఖ్యమైన డిమాండు, అప్రెంటిస్ టీచర్లకు 2 నోషనల్ యింక్రిమెంట్లు. 1994 సం॥లో ప్రవేశ పెట్టిన అప్రెంటిస్ విధానంలో రూ. 3600,4400 ప్రస్తుతం చెల్లిస్తూ టీచర్ల శ్రమను ప్రభుత్వం దోచుకుంటోంది. అన్ని అర్హతలు ఉండి, టెస్టులు పాసై, రెగ్యులర్ స్కేలులో నియామకమై, ఇతర టీచర్లతో సమానంగా శ్రమిస్తూంటే 1/3 వంతు జీతం ఇవ్వడం దారుణం. 2 సం॥ల అప్రెంటిస్ సర్వీసు కాలాన్ని నోషనల్ యింక్రిమెంట్లకు, పెన్షన్‌కు పరిగణించాలన్న డిమాండు ఎంతో న్యాయమైనది. ఈ డిమాండు ఆర్థిక భారం కేవలం 70 కోట్లు అయినా ప్రభుత్వం ఐఆర్‌తో ముడిపెట్టి తిరస్కరించింది. 22% ఐఆర్ ఇచ్చినందున ఏప్రిల్ 2009 వరకు ఎలాంటి ఆర్థికపరమైన డిమాండ్లు అడగబోమని జెఏసి నాయకులు ఒప్పుకొన్నారని ముఖ్యమంత్రి ప్రకటించారు. అయినా జెఏసి నాయకులకు ఇలాంటి హామీలు ఇచ్చే అధికారం ఉద్యోగులు ఇవ్వలేదు కదా!

ఐఆర్ పై జెఏసితో ప్రభుత్వం ఒప్పందం చేసుకొన్నది 8.10.2008 తేదీనయితే అంతుకుముందే 20.9.2008న జాక్టో ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చింది. దీనితో ప్రభుత్వ వాదన సరికాదని తెలుస్తోంది. ఉద్యోగులకు ఇచ్చిన ఐఆర్ పే ఫిక్సేషన్ ప్రయోజనాల్లో నుండి తిరిగి రాబట్టుకొనేదే అయినప్పుడు ఇతర కోర్కెలను దానితో ముడిపెట్టడం ఏ విధంగానూ సమంజసం కాదు. ఉపాధ్యాయుల ఇతర డిమాండ్లయిన గ్రేడ్-2 భాషా పండితులకు గ్రేడ్-1 స్కేలు వర్తింప జేయడం, స్పెషల్ విద్యా వాలంటీర్ల సర్వీసును అప్రంటిస్‌గా గుర్తించడం, 1990 తర్వాత నియామకమైన స్పెషల్ టీచర్ల సర్వీసును పెన్షన్, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంకు పరిగణించడం, మున్సిపాలిటీల్లోని 10 వేల టీచర్ల సర్వీసులు ప్రొవిన్షియలైజ్ చేయడం వంటివి ఎన్నోసార్లు ప్రభుత్వం చర్చించి హామీ ఇచ్చి అమలు చేయనివే. ఏండ్ల తరబడి పరిష్కరించకుండా ఉన్న పాత కోర్కెలపైనే సమ్మె చేసారు తప్పితే క్రొత్తగా కోరినవేం లేవు. పైగా సమ్మె చేస్తామని జాక్టో నెల రోజుల ముందుగా నోటీసు ఇచ్చింది. కేవలం సమ్మెకు 2 రోజుల ముందే విద్యామంత్రి కంటి తుడుపు చర్చలకు పిలిచి తన అశక్తతను ప్రదర్శించారు. ఈలోగా సమ్మెపై రాష్ట్ర హైకోర్టు జోక్యం చేసుకొన్నది. భారత యుద్ధంలో శిఖండి పాత్రలాగా హైకోర్టు జోక్యాన్ని వాడుకొని ఉపాధ్యాయులను నిశస్త్రులు చేసి ఉద్యమాన్ని దెబ్బకొట్టాలని ప్రభుత్వం భావించింది. అందుకే చర్చలలో సాగతీత ధోరణి అవలంబించింది.

ఏండ్ల తరబడి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వ చేతకాని తనాన్ని ప్రశ్నించాల్సిన హైకోర్టు, ఉపాధ్యాయులు తక్షణమే సమ్మెను విరమించాలని గద్దించి ఏకపక్షంగా వ్యవహరించడం అన్యాయం. నిర్లక్ష్యానికి గురై కొన ఊపిరితో ఉన్న ప్రభుత్వ పాఠశాలల దుస్థితి, విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల సమ్మెలోనే హైకోర్టుకు గుర్తుకురావడం బాధాకరం.

జెఏసిలో సగం బలమైన ఉపాధ్యాయులతో కలిసి పోరాడాల్సిన జెఏసి బాధ్యులు మధ్యవర్తుల పాత్రకు పరిమితం కావడం ప్రభుత్వంతో వారి మెతక వైఖరిని సూచిస్తోంది.

సమ్మె వెనుక వామపక్ష, ప్రతిపక్ష నేతల హస్తాలను అంటగడుతూ, సమ్మె మావోయిస్టుల చేతుల్లోకి పోతుందేమోనని బాధ్యతారాహిత్యమైన ప్రకటనలిచ్చి ముఖ్యమంత్రి ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక వైఖరిని ప్రదర్శించారు.

13 రోజుల సమ్మెలో ఉపాధ్యాయులు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలను ఘొరావ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించారు. వేలాదిమంది అరెస్టు అయి లాఠీ దెబ్బలు తిన్నారు. ప్రభుత్వ నిర్బంధాన్ని లెక్క చేయకుండా ఉపాధ్యాయులు సాగిస్తున్న మహోజ్వలమైన సమ్మెను మిత్రబేధంతో తూట్లు పొడవాలని ప్రభుత్వం భావించింది. సమ్మెకు నాయకత్వం వహిస్తున్న జాక్టో సంఘాల మధ్య చీలికలు తెచ్చింది. దళారి నేతల సహాయంతో ప్రభుత్వం జాక్టో నాయకత్వాన్ని రెండుగా చీల్చింది. మెజారిటీ వర్గం ప్రభుత్వంతో చర్చలు జరిపి వ్రాతపూర్వక ఒప్పందం లేకుండానే సమ్మె విరమించగా జాక్టోలోని 3 సంఘాలు దీనిని వ్యతిరేకించాయి. సమ్మె అనంతరం జాక్టో సంఘాల మధ్య విభేదాలు పెరిగి బహిష్కరణలు చోటు చేసుకొన్నాయి. ఈ విధంగా 13 రోజుల సమ్మెలో పోరాట స్ఫూర్తిని, ఐకమత్యాన్ని ప్రదర్శించి ఉపాధ్యాయులు విజయం సాధించగా, సమ్మెకు నాయకత్వం వహించిన జాక్టో గౌరవప్రదమైన ఒప్పందం లేకుండానే అనైక్యతతో ఓటమి చెందింది. బలహీనపడిన నాయకత్వాన్ని గుర్తించిన ప్రభుత్వం ఇదే అదనుగా విద్యాశాఖను రెండుగా చీలుస్తూ నిర్ణయం ప్రకటించింది. ప్రభుత్వ ఈ నిర్ణయంతో ఇప్పటికే అస్తవ్యస్తంగా ఉన్న ఉపాధ్యాయుల సర్వీసులు మరింతగా సంక్షోభంలో కెళ్ళనున్నాయి.

అపజయం విజయానికి తల్లి వంటిది. సమ్మె పోరాట పాఠాలు నేర్చుకొన్న ఉపాధ్యాయులు సంఘ నాయకత్వాన్ని సరిదిద్దుకొని ఐకమత్యాన్ని సాధించి ప్రభుత్వానికి త్వరలోనే గుణపాఠం చెప్పడానికి సిద్ధమవుతారని ఆశిద్దాం!

*

ప్రశ్నోత్తరాలు



నిర్వహణ: **కె. వెంకట్రావు**, కార్యదర్శి, యుటియఫ్

ప్రశ్న: **నేను డిఎస్‌సి 2002 నందు ఎస్‌జిటిగా ఎంపిక కాబడి 17.10.2002న విధులలో చేరినాను. నాకు 17.10.2004 నుండి టైం స్కేలు యిచ్చినారు. పిఎఫ్ ఖాతా కూడా ప్రారంభించినాను. నాకు పాత పెన్షన్ స్కీము వర్తించునా? లేదా? తెలుపగలరు.**

- శారదా చంద్ర మిశ్రా, చౌకిపేట, శ్రీకాకుళం జిల్లా

జవాబు: ప్రస్తుతము అమలులో యున్న నిబంధనల మేరకు మీకు కొత్తపెన్షన్ పథకము వర్తిస్తుంది. అప్రెంటిస్ కాలాన్ని పెన్షన్‌కు పరిగణించాలని ప్రభుత్వముతో పోరాడుచున్నాము. పోరాటం సఫలమైతే పాత పెన్షన్ అమలు చేయబడుతుంది.

ప్రశ్న: **ఒక ఉపాధ్యాయుడు అక్టోబరు 1వ తేదీన సిఎల్ పెటినాడు. అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి సెలవు. 3,4 తేదీలకు మెడికల్ లీవ్ పెట్టినాడు. అతనికి 3,4 తేదీలకు మాత్రమే మెడికల్ లీవు మంజూరు చేయవచ్చునా? లేక 1వ తేదీ నుండి మెడికల్ లీవుగా పరిగణించవలెనా? తెలుపగలరు.**

- ఎల్‌వి. నారాయణ, వరికుండపాడు, నెల్లూరు జిల్లా

జవాబు: ఆకస్మిక, ఆకస్మికేతర సెలవులను కలిపి వాడుకొనే వీలు లేదు. సెలవు నిబంధనల మేరకు సదరు ఉపాధ్యాయునికి అక్టోబర్ 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు మెడికల్ లీవుగా పరిగణించ వలెను. (వైద్య ధృవపత్రం 1వ తేదీ నుండి వుండాలి.) లేదా 1,2 తేదీలకు వైద్యేతర సెలవు 3,4 తేదీలకు మెడికల్ లీవు మంజూరు చేయాలి.

ప్రశ్న: **జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేయుచున్న నైట్ వాచ్‌మన్, అటెండర్, జూనియర్ అసిస్టెంట్‌లకు ఎన్ని క్యాజువల్ సెలవులు, సంపాదిత సెలవులు ఉంటాయో తెలుపగలుపగలరు.**

- కె. శ్రుతి, జెడ్‌పిహెచ్‌ఎస్, అన్నవరం

జవాబు: అటెండరు, జూనియర్ అసిస్టెంట్‌లకు ఉపాధ్యాయులతో సమానంగా 15+7 క్యాజువల్ సెలవులు, సంవత్సరానికి 6 రోజులు సంపాదిత సెలవులు వుంటాయి. రాత్రి కాపలాదారునికి 15 క్యాజువల్ సెలవులు, సంవత్సరంకి 30 రోజులు సంపాదిత సెలవులు వుంటాయి.

ప్రశ్న: **అర్ధ జీతపు సెలవు పెట్టిన ఉపాధ్యాయులకు జీతపు బిల్లు ఎలా చేయాలి? మన డైరీ ప్రకారం మూల వేతనం, కరువు భత్యంలలో సగం మరియు మిగతా అలవెన్సులు పూర్తిగా చెల్లించబడుతాయి. అనగా హెచ్‌ఎం అలవెన్సు, అడిషనల్ క్వాలిఫికేషన్ అలవెన్సు వంటివి కూడా పూర్తిగా చెల్లిస్తారా? తెలుపగలరు?**

- అహ్మద్, భీమవరం,ప॥గో॥ జిల్లా

జవాబు: అర్ధజీతపు సెలవు పెట్టిన ఉపాధ్యాయులకు మూలవేతనం, కరువు భత్యం, స్పెషల్ పేలు (HMA, AQ, FPI) ఏమైనా వుంటే అవి సగం చెల్లించ బడుతాయి. ఇంటి అద్దె అలవెన్సు పూర్తిగా చెల్లించబడుతుంది.

ప్రశ్న: **నేను డిఎస్‌సి 2002నందు ఎంపిక కాబడి ఎస్‌జిటిగా 19.10.2002న జాయిన్ అయినాను. మరలా డిఎస్‌సి 2006 నందు ఎస్‌ఏ (లెక్కలు)గా ఎంపిక కాబడి 28.01.2008న జాయిన్ అయినాను. నాకు పాత పెన్షన్ స్కీముకు అర్హత వున్నదా? లేదా? తెలుపగలరు.**

- ఎస్. శివప్రసాదరావు, గూడూరు, నెల్లూరు జిల్లా.

జవాబు: ప్రభుత్వ ఆర్థికశాఖ మెమో నం. 21944/379/ఎ2/పెన్-1/05, తేది. 26.09.05 (అ.ద. 22, పేజీ 293) ప్రకారం పాత పెన్షన్ స్కీము అమలులో గల పోస్టులో పనిచేస్తూ మరలా వేరొక పోస్టులోనికి ఎంపిక కాబడిన వారికి మాత్రమే పాత పెన్షన్ పథకం వర్తిస్తుంది. మీరు అక్టోబర్ 2002లో విధులలో చేరి, అక్టోబర్ 2004లో టైంస్కేలు పొందినందున మీకు ఎస్‌జిటి పోస్టులోనే కొత్త పెన్షన్ పథకం అమలులోకి వచ్చింది.కనుక మీకు ఎస్‌ఏ (లెక్కలు) పోస్టులో కూడా అదే పథకం కొనసాగుతుంది. (అప్రెంటిస్ సర్వీస్ పెన్షన్‌కు లెక్కించే ఉత్తర్వులు వెలువడిన తర్వాత పాత పెన్షన్‌కు అర్హత లభిస్తుంది.)

ప్రశ్న: **నేను గ్రేడ్-2 పిడిగాపనిచేయుచున్నాను. నా అర్హతలు ఎం.ఏ, ఎం.పి.ఇడి మరియు జి.ఓ.ఇఓ టెస్టులు పాస్ అయి వున్నాను. మా పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌లలో నేనే సీనియర్‌ను. మా హెచ్‌ఎంగారు మార్చి 2009లో రిటైర్ కాబోవుచున్నారు. తదుపరి ఎఫ్‌ఏసిగా నియామకానికి నేను అర్హుడనేనా? తెలుపగలరు.**

- ఆర్. సాగర్, చింతపల్లి, నల్లగొండ జిల్లా

జవాబు: జి.ఓ.ఎం.ఎస్.నం. 118 విద్య, తేది.15.09.05(అ.ద.22పేజి 176) ప్రకారం మీ అర్హతలు హెడ్ మాస్టర్ పోస్టు పదోన్నతికి సరిపోతాయి. కనుక మీరు హెచ్‌ఎం ప్రమోషన్‌కు అర్హులు మరియు మీ హెచ్‌ఎం రిటైరయిన తర్వాత ఎఫ్‌ఏసిగా నియామకానికి కూడా మీరే అర్హులు.

ప్రశ్న: **నేను ప్రస్తుతం ఏపిటిడబ్ల్యుఆర్‌ఇఐ సొసైటీనందు తెలుగు లెక్చరర్‌గా పనిచేయుచున్నాను. నేను గతంలో 2 సం॥ 2 నెలలు ఎయిడెడ్ పాఠశాలలో గ్రేడ్-2 మరియు గ్రేడ్-1 పండిట్‌గా పనిచేసి ఆ పోస్టుకు రాజీనామా చేసి ప్రస్తుత పోస్టులో చేరియున్నాను. నాకు పెన్షన్‌కు గత పోస్టులలోని సర్వీసు కలిపే అవకాశం ఉందా? తెలుపగలరు.**

- ఏ. చంద్రమౌళి, కృష్ణాసాగర్, ఖమ్మం జిల్లా.

జవాబు: మీరు ఎయిడెడ్ పోస్టులో పనిచేసిన సర్వీసుకు సంబంధించిన సేవా పుస్తకము, డిఇఓగారి నుండి పొందిన గ్రాంట్-ఇన్-ఎయిడ్ సర్టిఫికెట్ ప్రస్తుత ఎస్‌ఆర్‌కు కలిపి పెన్షన్ కొరకు మొత్తం సర్వీసును పరిగణిస్తూ ప్రతిపాదనలుపంపుకొనవలెను. ఆ సర్వీసు కూడా అర్హదాయకంగా పరిగణించబడుతుంది.

ప్రశ్న: **2008 వేసవి సెలవులలో 9 రోజులు ట్రైనింగ్‌కు హాజరయిన ప్రైమరీ టీచర్స్, 13 రోజుల ఇంగ్లీష్ ట్రైనింగ్‌కు హాజరయిన స్కూల్ అసిస్టెంట్‌లకు ఎన్ని రోజులు సంపాదిత సెలవు జమ చేయబడుతుంది? వివరించగలరు. కొన్ని పత్రికలలో 9 రోజులు పూర్తిగా జమ చేయబడుతాయని వార్తలు వచ్చాయి. వివరణ యివ్వగలరు.**

- ఎన్. చిన్నస్వామి, నాగులుప్పలపాడు, ప్రకాశం జిల్లా

జవాబు: వేసవిలో విధులు నిర్వర్తించిన వెకేషన్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఉపాధ్యాయులకు ఎఫ్‌ఆర్ 82 ప్రకారం దామాషా పద్ధతి (ప్రొపొరేషనేట్)లో సంపాదిత సెలవు జమ చేయబడుతుంది. 15 రోజులకు మించి వేసవి సెలవులు వినియోగించుకొనకుంటే మొత్తం వేసవి నిరోధించినట్లుగా భావించి 24 రోజులు సంపాదిత సెలవు జమ చేయబడుతుంది. అలా కాకుండా కేవలం కొద్ది రోజులు మాత్రమే పనిచేస్తే పని చేసిన రోజులకు సమానంగా ఈఎల్ ప్రిజర్వు చేయమని ప్రభుత్వం ఆదేశిస్తే తప్ప సాధారణంగా దామాషా పద్ధతిలో సంపాదిత సెలవు జమ చేయబడుతుంది. **దామాషా సంపాదిత సెలవు లెక్కింపు సూత్రం:-**

$$\left[\text{డ్యూటీ పీరియడ్} \times \frac{1}{11} - \left(\frac{\text{వినియోగించుకొన్న వేసవి సెలవులు}}{\text{మొత్తం వేసవి సెలవులు}} \times 27 \right) \right] - 6$$

పై సూత్రం ప్రకారం 9 రోజులు ఎస్‌ఎస్‌ఏ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు 5 రోజులు, 13రోజులు ఆంగ్ల బోధన శిక్షణపొందిన స్కూల్ అసిస్టెంట్‌లకు 7 రోజులు జమ చేయబడతాయి.

ప్రధాన సమస్యలు పరిష్కారం కాకుండా జాక్టో సమ్మె విరమించటం తప్పు

UTF పై దుష్ప్రచారాన్ని త్రిప్పి కొట్టండి

ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ఆధ్వర్యంలో 13 రోజుల చారిత్రాత్మక సమ్మె జరిగి నెల రోజులు (ఈ వ్యాసం వ్రాసే నాటికి) గడిచిపోయింది. ఆ సమ్మె ప్రకంపనలు మాత్రం కొనసాగుతూనే వున్నాయి. ప్రధాన సమస్యలు పరిష్కారం కాకుండానే సమ్మె విరమించిన సంఘాలు ఉపాధ్యాయుల ఆగ్రహాన్ని అనుభవిస్తున్నాయి. ఆ దాడిని తట్టుకోలేక యుటియఫ్‌పై దుమ్మెత్తి పోసి తలదాచుకోవటానికి ప్రయత్నిస్తున్నాం. పిఆర్‌టియు, ఎస్‌టియు, ఏపీటిఎఫ్ తదితర సంఘాలు మరియు బి. మోహన్‌రెడ్డి,పి. సుబ్బారెడ్డి తదితర టీచర్ ఎమ్మెల్సీలు నానా తంటాలు పడుతున్నారు.

నాగటి నారాయణ
UTF ప్రధానకార్యదర్శి

సమ్మె విరమించిన కొన్ని రోజులకు జాక్టో పేరుతో ఒక కరపత్రం విడుదల చేశారు. **'జాక్టో సమ్మె విరమణ పట్ల కొన్ని సంఘాల అనుచిత, అప్రజాస్వామిక వైఖరిని ఖండించండి'** అనే టైటిల్‌తో వచ్చిన ఆ కరపత్రాలు కొన్ని జిల్లాల్లో, కొన్ని ప్రాంతాల్లోనే పంపిణీ అయినాయి. వాటిని పంచటానికి ఆయా సంఘాల జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అంగీకరించలేదు. ఆ విధంగా వారి అసంతృప్తిని వ్యక్తం చేశారు. జాక్టో కరపత్రానికి జవాబుగా కరపత్రం వేసి ఉపాధ్యాయ సంఘాల మధ్య విభేదాన్ని విస్తృతం చేయటం మంచిది కాదనే సంయమనంతో యుటియఫ్ కరపత్రం వెయ్యలేదు. కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో కొన్ని సంఘాలు జిల్లా జాక్టో పేరుతో వేసిన కరపత్రాల్లో యుటియఫ్‌పై మరింత విషం గక్కాయి.

'సమ్మెను తప్పదారి పట్టించిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు' అంటూ బి. మోహన్‌రెడ్డి బృందం ఎమ్మెల్సీలు చేసిన పత్రికా ప్రకటనలో యుటియఫ్‌పైనా విరుచుకుపడ్డారు. వారు ప్రభుత్వ అనుకూల ఎమ్మెల్సీలు గనుక సహజంగానే యుటియఫ్‌ని ప్రతిపక్షంలాగ తిట్టిపోయటానికి పాటు పడ్డారు. ఉపాధ్యాయుల పక్షాన నిజాయితీగా నిలబడి రాజీలేని పోరాటం చేస్తున్న యుటియఫ్‌పైన కొన్ని సంఘాలు, కొందరు ఎమ్మెల్సీలు చేస్తున్న దుష్ప్రచారపు దాడిని ఉపాధ్యాయులు త్రిప్పికొట్టాలి.

సమ్మె విరమించటం ఉద్యమ ద్రోహం కాదా?

'సమ్మె విరమించటం ఉద్యమ ద్రోహమా?' అని జాక్టో కరపత్రంలో అమాయకంగా ప్రశ్నించారు. కాదా మరి! సమస్యలు పరిష్కారం కాకుండా సమ్మె విరమించవద్దు, హామీలు కాదు జీ.ఓ.లు కావాలి,ఫలితం వచ్చేదాకా పోరాటాన్ని కొనసాగించాలి అంటూ ఉపాధ్యాయులు చేసిన విజ్ఞప్తులను తుంగలో త్రొక్కి ప్రభుత్వానికి లొంగిపోయి సమ్మె విరమించటం ఉద్యమ ద్రోహం కాదా! నవంబర్ 3న ముఖ్యమంత్రిగారు యిచ్చిన హామీల్లో క్రొత్తదనం ఏముంది? నిర్లక్ష్యం, నిస్తేజం తప్ప! **'అప్రెంటిస్ టీచర్లకు రెండు నోషనల్ యింక్రిమెంట్లు, పెన్షన్ విషయం వచ్చే ఏప్రిల్‌లో మాత్రమే సానుభూతితో పరిశీలించి 'పరిష్కరించడానికి హామీ యిచ్చారు'** అని కరపత్రంలో వ్రాశారు. ముఖ్యమంత్రి చెప్పింది మినిట్స్‌లో వున్నది Sympathetically Examined అనే మాటలు మాత్రమే. **పరిష్కరించడానికి** అనే లేని మాటని వ్రాయటం ఉపాధ్యాయుల్ని మభ్య పెట్టటానికే. ఆర్థిక చెల్లింపులు ఏప్రిల్‌లో చేసినా ఫర్వాలేదు జి.ఓ. యిప్పుడు యివ్వండి అని అడిగినా లేదన్నారు. కనీసం పెన్షన్‌కి అనుమతించే విషయాన్ని కూడ దాటవేస్తే అంగీకరించి సమ్మెని విరమించటం అన్యాయం కాదా? 12 డిమాండ్లలో పదింటిని ఒప్పుకొన్నట్లు జాక్టోలోని కొన్ని సంఘాల వారు పదే పదే ప్రకటనలు చేశారు. నెల రోజులు గడిచినా ఒక్కటి కూడా పరిష్కారం కాలేదే! ఆర్థిక భారం లేని బదిలీలు, ప్రమోషన్‌ల సమస్యలు కూడ పరిష్కారం కాలేదు.

బదిలీలు, ప్రమోషన్‌ల షెడ్యూల్ నవంబర్ 15 నుండి 20 తేదీలోగా ప్రకటిస్తామని చర్చల సందర్భంలో ముఖ్యమంత్రి, విద్యామంత్రి అంగీకరించారు. గడువు దాటిపోయి 15 రోజులు అయినా న్యాయశాఖ అనుమతి వచ్చినా షెడ్యూల్ ప్రకటించటం లేదేమి? రూల్స్ పేరుతో, క్లారిఫికేషన్‌ల పేరుతో కాలహరణం కావించి ఈ సంవత్సరం కూడ బదిలీలు, ప్రమోషన్‌లు జరగకుండా చేయటమే జాక్టోలోని కొన్ని సంఘాల ఎత్తుగడగా వున్నది. అది కూడ ప్రభుత్వానికి అనుకూలంగా ఉపాధ్యాయులను దెబ్బతీసే చర్యే అవుతుంది. ఈ విషయంలో మ్యాచ్‌ఫిక్సింగ్ జరుగుతుందనే అనుమానాలు నిజమేనని తెలుస్తున్నది.

'పరిస్థితులను దృష్టిలో వుంచుకొని అప్రెంటిస్ సమస్య పరిష్కారానికి నోచుకోలేదనే అసంతృప్తి, బాధ వున్నప్పటికీ సమ్మెను గౌరవప్రదంగా విరమించాలని జాక్టో మెజార్టీ అభిప్రాయంగా నిర్ణయించింది' అని కరపత్రంలో వ్రాసుకొన్నారు. అసలు సమస్య పరిష్కారం కాకపోయినా సమ్మెని విరమించటం గౌరవప్రదం అవుతుందా? **అవమానకరం!** సమ్మె విరమణ సందర్భంలో యుటియఫ్ వైఖరిని తప్పు బట్టే దానికోసమే రంధ్రాన్వేషణలకు తంటాలు పడ్డారు. అబద్ధాలతో అడ్డగోలు వాదనలతో తప్పించుకొనే ప్రయత్నాలు చేశారు. **విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా సమ్మెని విరమిస్తున్నామని** యుటియఫ్ పత్రికలకు చెప్పినట్లు వ్రాశారు. ఆ సమయంలో అప్రెంటిస్ టీచర్ల సంక్షేమం గుర్తుకు రాలేదా? అంటూ వెకిలి ప్రశ్నలు వేసుకొన్నారు. ఇవి పచ్చి అబద్ధాలు. యుటియఫ్ అలా మాట్లాడినట్లు ఏ పత్రికలోనైనా, టీవీలోనైనా చూపించగలరా?

'అక్టోబర్ 31 నాడే హైకోర్టు ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా తీర్పునిచ్చేట్లయితే ఎలాంటి ఒప్పందం లేకున్నా సమ్మె విరమించి వివిధ ఆందోళనా కార్యక్రమాలను కొనసాగించాలని జాక్టో నిర్ణయించింది. యుటియఫ్ స్వయంగా ఈ నిర్ణయాన్ని ప్రతిపాదించింది. ఈ పరిస్థితులలో కొంత మేరకు సానుకూల ఒప్పందం కుదిరిన సందర్భంలో నవంబర్ 3న సమ్మె విరమణ సరైంది కాదనడం సమంజసమేనా?' అనేది మరో అసంబద్ధపు ఆరోపణ. హైకోర్టు వెసులుబాటు యిస్తే ఉద్యమాన్ని ఉధృతం చెయ్యాలని నిర్ణయం చేసినట్లు, అది కూడ యుటియఫ్ఫే ప్రతిపాదించిన విషయాన్ని ఎందుకు వ్రాయలేదో వారే జవాబు చెప్పాలి. సమ్మె ఉధృతంగా జరుగుతూ, ప్రభుత్వం దిగివచ్చే సమయంలో సమ్మెని విరమించటం సరైంది కాదనటం ముమ్మాటికీ సమంజసమైందే. ఇలాంటి సానుకూల ఒప్పందాలు గతంలో చాలా జరిగాయి. అందు కోసమే అయితే 13 రోజుల సమ్మె ఎందుకు చేసినట్లు?

ప్రభుత్వ భజన చేయకపోతే రాజకీయమా?

'ఇది రాజకీయ సమ్మె. ఈ సమ్మెని మార్క్సిస్ట్ పార్టీ నడిపిస్తుంది. మావోయిస్టుల చేతుల్లోకి పోతుంది. అందువలన ఈ సమ్మెని విరమించండి'. అంటూ ముఖ్యమంత్రి చేసిన దుర్మార్గమైన దాడిని ఖండించే పని జాక్టోలోని నీతులు చెప్పే సంఘాలు చెయ్యలేకపోయాయి. కానీ సమస్యలు పరిష్కారం కాకుండా సమ్మె విరమించటం సరైంది కాదన్న యుటియఫ్‌ని రాజకీయ లబ్ధికోసమే చేసిందంటూ రాగాలు తీస్తున్నారు. సమ్మెని అణచటానికి ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలనే సంఘాల నాయకులు కూడ మాట్లాడటం సమ్మె చేసిన ఉపాధ్యాయులను అవమాన పరిచినట్లు కాదా? సమస్యలు పరిష్కారం కాకుండా సమ్మె విరమించవద్దని డిమాండ్ చేసిన లక్షలాదిమంది ఉపాధ్యాయులు కూడ రాజకీయ లబ్ధి కోసమే చేశారా? ఐక్య ఉద్యమాల్లో అంగీకరించే అంశాలు, విభేదించే విషయాలు అనేకం వస్తూపోతూ వుంటాయి. అలాంటి సందర్భాలు అన్నీ రాజకీయ లబ్ధి కోసమేనా? జాక్టోలో సభ్య సంఘంగా టిఎస్‌టియుని చేర్చుకోవటానికి అన్ని సంఘాలు అంగీకరించినా ఎస్‌టియు వారు వ్యతిరేకించారు. అది రాజకీయమేనా? సక్సెస్ స్కూల్స్‌లో యుపిఎస్‌ల విలీనం, సిబిఎస్ఇ సిలబస్‌కి వ్యతిరేకంగా జరిగిన జాక్టో పోరాటం మధ్యలో తప్పుకొన్న ఏపీటీఎఫ్, డిటిఎఫ్ వైఖరి కూడ రాజకీయ లబ్ధి కోసమేనా? ఇక పీఆర్‌టియు వారి అలకల

వలన, లోపాయికారీ వ్యవహారాల వలన ఉద్యమాలు ఆగిపోయిన సందర్భాలు లేవా? మొన్నటి సమ్మెలో కూడ వారు చేసింది అదేగా. నవంబర్ ఒకటి నుండే సమ్మె విరమించటానికి సిద్ధపడ్డారు కదా! మధ్యవర్తులుగా వుండాల్సిన వారి ఎమ్మెల్సీలు చేసిన నిర్వాకం సమ్మెను విరమింప చెయ్యటమేగా! ఇదంతా ప్రభుత్వానికి అనుకూలంగా ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా చేసింది కాదా? అందుకు యుటియఫ్ తలవంచకపోతే నిందిస్తారా? ప్రభుత్వ భజన చెయ్యకపోతే రాజకీయమా?

'సమ్మె విరమించినప్పటికీ అప్రెంటిస్ టీచర్ల సమస్య పరిష్కారమయ్యేంత వరకు ఆందోళన కొనసాగించడానికి జాక్టో కృత నిశ్చయంతో వుంది.' ఇది జాక్టో కరపత్రంలోని చివరి వాక్యంలోని వాగ్దానం. వారు వాగ్ధానం వరకే పరిమితమైతే సమ్మె విరమణ సమయంలో యుటియఫ్ ప్రకటించిన పోరాట కార్యక్రమాన్ని నిజాయితీగా అమలు చేస్తున్నది. అప్రెంటిస్ సర్వీస్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రికి రెండు లక్షల ఉత్తరాలు వ్రాయటం జరిగింది. నవంబర్ చివరి వారంలో జిల్లా కలెక్టరేట్‌ల వద్ద నిరాహారదీక్షలు జరిగాయి. డిసెంబర్ 3న చలో అసెంబ్లీ జరిగింది. వేలాదిమంది ఉపాధ్యాయులు అరెస్ట్ అయ్యారు. జాక్టో వాగ్దానంలో చిత్తశుద్ధి వుంటే పోరాటాన్ని కొనసాగిస్తున్న యుటియఫ్‌తో కల్సిరావాలి. లేదా విడిగానైనా పోరాడాల్సింది. అదేమీ చేయకుండా యుటియఫ్‌పై దుష్ప్రచారం చేస్తే ఉపాధ్యాయులు సహించరు.

దొంగే దొంగ దొంగ అన్నట్లుంది !

'సమ్మెను తప్పదారి పట్టించిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు' అంటూ బి.మోహనరెడ్డి తదితర ఐదుగురు టీచర్ ఎమ్మెల్సీలు డిసెంబర్ 3న చేసిన పత్రికా ప్రకటన 'దొంగే దొంగ దొంగ' అన్నట్లుంది. దానిపైన బహిరంగ చర్చకు సిద్ధమని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రకటించారు. మోహన్ రెడ్డి ప్రకటనలో యుటిఎఫ్‌ని కూడ విమర్శిస్తూ కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారి తప్పుడు వాఖ్యలను యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది.

13 రోజులపాటు జరిగిన ఉపాధ్యాయుల సమ్మె సందర్భంలో సిఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారని, సిఎంని వ్యంగ్యార్థాలతో చిత్రీకరించటం ఏమిటని టీచర్ ఎమ్మెల్సీలైన మోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శేషారెడ్డి, శ్రీనివాసులు నాయుడు, సుధాకర్‌రెడ్డి తెగ బాధపడిపోతున్నారు. సమ్మె ముగిసి నెలరోజులు గడిచినా వారి బాధ తగ్గనందుకు విచారించాల్సిందే. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు అయిన మోహన్ రెడ్డి, శేషారెడ్డిల బాధని అర్థంచేసుకోగలం. కానీ మిగిలిన వారు కూడా కాంగ్రెస్ ఎమ్మెల్సీలేనా అనే విషయాన్ని ప్రకటిస్తే ఉపాధ్యాయులు బాగా అర్థం చేసుకోగలరు. తాను అధికారంలోకి రావటానికి ఉపాధ్యాయులు ఎంతో సహకరించారని చెప్పుకొన్న ముఖ్యమంత్రి నాలుగున్నరేళ్ళు అధికారాన్ని అనుభవించి కూడా సమస్యలు పరిష్కరించనందున ఆగ్రహం చెందిన ఉపాధ్యాయులు సిఎం డౌన్‌డౌన్ అంటే వీరి కెందుకో బాధ? దున్నపోతుకి మెమోరాండం యివ్వటం అనేది ఒక నిరసన కార్యక్రమమనే విషయాన్ని కూడా వీరు సహించలేక పోతున్నారు. దున్నపోతుకి మెమోరాండం యిచ్చింది యుటియఫ్ వారేనని, అదే పెద్ద రాజకీయమనే తప్పుడు ఆరోపణతో వారున్నారు. కర్నూలు జిల్లా బనగానపల్లెలో దున్నపోతుకి మెమోరాండం యిస్తున్న ఫోటోని, రంగారెడ్డి జిల్లా పరిగిలో గాడిదకు వినతిపత్రం యిస్తున్న ఫోటోలు పరిశీలిస్తే ఆ పని చేసిందెవరో తెలుస్తుంది.





అందులో ఏ సంఘాల వారున్నారో మోహన్‌రెడ్డి గారి బృందం ఎమ్మెల్సీలు విచారించి తెలుసుకోవచ్చు. అయినా అలాంటి నిరసన కార్యక్రమాన్ని ఎంచుకొన్న ఉపాధ్యాయులు ఏ సంఘంవారైనా అభినందనీయులే! **జాక్టోలోని మెజారిటీ సంఘాలు ప్రభుత్వంతో ఒప్పందానికి సమ్మతించి సమ్మెని విరమిస్తే మూడు సంఘాలు మాత్రమే అప్రెంటీస్ టీచర్ల సమస్యలను సాధిస్తామని చెప్పటం ఏమిటని వారు చాలా అమాయకంగా ప్రశ్నిస్తున్నారు.** అప్రెంటీస్ సర్వీస్ సమస్య పరిష్కారం కాకుండా సమ్మెని విరమించటాన్ని 2 లక్షల మంది ఉపాధ్యాయులు వ్యతిరేకించారనే వాస్తవాన్ని వారు యింకా అర్థం చేసుకోలేకపోతున్నారు.

యుటిఎఫ్ నాయకులు చర్చల్లో అన్నీ అంగీకరించి సమ్మె విరమణ తదుపరి అందుకు భిన్నంగా ప్రకటన చేయటం ఏమిటని వాపోతున్నారు. ప్రధాన సమస్యలు పరిష్కారం కాకుండా, లక్షలాది మంది ఉపాధ్యాయుల ఆశల్ని వమ్ముచేసి సమ్మె విరమించటం సరైంది కాదని యుటిఎఫ్ చెప్పిన అభిప్రాయాన్ని అర్థం చేసుకోలేకపోతే అది వారిష్టం. సమస్యలు పరిష్కారం కాకుండా సమ్మెని మధ్యలోనే ముంచి ప్రభుత్వానికి లొంగిపోయినందుకు ఉపాధ్యాయులకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి తగుదునమ్మా అంటూ యుటిఎఫ్‌పై నిందలు వేస్తే ఉపాధ్యాయులు వూరుకోరు.

సమ్మె విరమణపైన కొన్ని సంఘాల పత్రికలు సంపాదకీయాలు, కథనాలు వ్రాశాయి. వాటన్నిటిలోనూ ఆత్మరక్షణ, పరనిందలకే ప్రాధాన్యత యిచ్చాయి. యుటియఫ్‌పైన దాడి చేయటమే ప్రధాన లక్ష్యంగా వ్రాసుకొన్నారు. **"జాక్టోలోని పిఆర్‌టియు దాని భావ సారూప్య సంఘాలు మాత్రమే వున్న పక్షంలో సమ్మె పెడమార్గం పట్టకుండానే కాదు, సమ్మె దాకా పరిస్థితి చేరకుండానే సమస్యలన్నీ సానుకూలంగా పరిష్కరించుకొనగలిగే వాళ్ళం'** అని పంచాయితీరాజ్ **ఉపాధ్యాయ సంపాదకీయంలో వ్రాసుకొన్నారు. సమ్మె పెడమార్గం** ఎక్కడ పట్టిందో చెప్పలేక పోయారు. రాజకీయ పార్టీల్ని కలవటం ఏమిటి? ముఖ్యంగా చంద్రబాబు నాయుడ్ని కలవటం ఏమిటి అని ముఖ్యమంత్రిగారు మండి పడ్డారు. ఒక వేళ అదే పెడమార్గమని పీఆర్‌టియు వారు భావిస్తే అందుకు వారే ప్రధాన బాధ్యులు అవుతారు. ఈ క్రింది ఫోటోని పరిశీలిస్తే సరిపోతుంది కదా!

జాక్టో కోరిక మేరకే అన్ని రాజకీయ పార్టీలూ సమ్మెని బలపరిచాయి. పార్టీల మద్దతు వున్నందునే తల్లిదండ్రులు, ప్రజలు సమ్మెకి వ్యతిరేకంగా మాట్లాడలేదు. 13 రోజులు పాఠశాలలు మూతబడినా ఉపాధ్యాయుల్ని నిందించకుండా సహకరించారు. ఈ వాస్తవాన్ని గుర్తించకుండా ముఖ్య మంత్రిగారు **'తా'** అంటే పీఆర్‌టియు వారు **'తందానా'** అంటున్నారు. జాక్టోలో పీఆర్‌టియు వారు, వారి భావసారూప్య సంఘాలు మాత్రమే వుంటే పరిస్థితి సమ్మెదాకా వచ్చేదికాదని గొప్పగా చెప్పుకొన్నారు. అసలు ఈ సమ్మె ప్రతిపాదన (సెప్టెంబర్ 17న ఆపస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో) చేసిందే పీఆర్‌టియు వారు. ఆ విషయాన్ని సమ్మె విరమించిన తర్వాత కూడా గర్వంగా చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఈ రాతలేమిటో వారే చెప్పాలి.

'తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయుల అసంతృప్తులను అవకాశంగా కొన్ని సంఘాలు తీసుకొని, వారి సమస్యల పట్ల తామొక్కరమే పోరాటాలు చేయగలమనే భ్రమలకు గురి చేసి, పాలపొంగును గ్లాసులోకి పట్టాలనుకోవటం అడియాశే అవుతుంది' అంటూ 'ఉపాధ్యాయ' సంపాదకీయంలో సూత్రీకరణలు చేశారు. జాక్టో సన్నాహాలు పెద్దగా లేకపోయినా 13 రోజుల పాటు వీరోచితంగా సమ్మె చేసిన ఉపాధ్యాయుల ఉద్యమ చైతన్యాన్ని పాలపొంగుతో పోల్చటం అంటే అది ఏపీటిఎఫ్ వారికే చెల్లుతుంది. **'సమ్మె ముగింపు అంకంలో కొన్ని సంఘాలు వ్యవహరించిన తీరు ఐక్య ఉద్యమ స్ఫూర్తికి విరుద్ధమే కాదు, ఐక్య ఉద్యమ ఫలితాలను తామొక్కరమే సొంతం చేసుకోవాలనే స్వార్థపూరితమైన తాపత్రయంగా వ్యక్తమైంది'** అంటూ మరో సూత్రీకరణ కనిపెట్టారు. ఐక్య ఉద్యమాల్లో అసంతృప్తిని వ్యక్తం చేసే ప్రజాస్వామిక హక్కుని కూడ సహించే స్థితిలో లేరన్నమాట.

ఇక ఉపాధ్యాయ ప్రగతిలో తప్పులెన్నే పని చాలా ఓపిగ్గా చేశారు. ఐక్య ఉద్యమాల్లో తప్పులెంచే వారి పని అంతటితోనే సరిపోతుందనే విషయం వారికి అర్థం కాని పనే. దానికి వివరణలు కూడ అనవసరమే. జాక్టోలో తిరిగి చేర్చుకోవటానికి లేఖలు పెట్టండంటూ యుటియఫ్, డిటిఎఫ్, టిఎన్‌యుఎస్ సంఘాలకు లేఖలు వ్రాసినట్లు సదరు సుదీర్ఘమైన లేఖను పత్రికలో ప్రకటించారు. కానీ ఆ లేఖ ఇంతవరకు యుటియఫ్‌కి అందలేదు. కాగా ఆ లేఖలో సమ్మె సందర్భంగా జరిగిన లోపాల చిట్టాని ప్రదర్శించారు. సదరు లోపాలకు ఆత్మ విమర్శ చేసుకోవాలనే ఉచిత సలహా కూడ యిచ్చారు. వారు చెప్పిందంతా జాక్టోలో లేని బయటి పెద్ద మనుషులు చెప్పినట్లుగా వుంది. దాని భావమేమిటో వారే తెల్చుకోవాలి.

ఐక్య ఉద్యమ సారథి యుటియఫ్

అన్ని సంఘాలూ ఐక్య ఉద్యమాల ప్రాధాన్యత గురించే మాట్లాడుతున్నాయి. ఐక్యత చెడిపోయినందుకు ఆందోళన చెందుతున్నట్లు నటిస్తున్నాయి. అందుకు తామే కారణమనే వాస్తవాన్ని మాత్రం దాచుకొంటున్నాయి. సమ్మె ద్వారా సాధించింది పెద్దగా లేదని అన్ని సంఘాలూ అంగీకరించాయి. మధన పడుతున్నాయి. సాధించలేకపోవటానికి ప్రభుత్వమే కారణమని బహిరంగంగా చెప్పిన యుటియఫ్‌ని అపార్థం చేసుకొంటున్నాయి. ముగింపులో ఐక్యంగా లేరనే అక్కసుతో యుటియఫ్, డిటిఎఫ్, టిఎన్‌యుఎస్ సంఘాలను జాక్టో నుండి బహిష్కరించినట్లు ప్రకటించాయి. ఆ విషయాన్ని స్వయంగా ముఖ్య మంత్రికి చెప్పుకొన్నాయి. ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణిచేసిన ప్రభుత్వానికి సాగిలపడి ఐక్య ఉద్యమాల సారథి యుటియఫ్‌ని నిందించి ఏమి సాధిస్తారు? ఐక్య పోరాటాల్లో విభేదించటం యుటియఫ్‌కి అలవాటే అన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు నష్టం కలిగే ప్రతి సందర్భంలోనూ ఉద్యమాల్లో యుటియఫ్ విభేదించిన మాట నిజం. ఆ విధంగా విభేదించటం ఐక్య ఉద్యమాల్ని అప్రమత్తం చేయటానికి తప్ప బలహీనపర్చటానికి కాదు. అందుకు యుటియఫ్‌ను అభినందించాల్సింది పోయి ఆడిపోసుకోవటం ఎందుకు?

రాజీలేని పోరాటాల సంస్థ యుటియఫ్

రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో రాజీలేని పోరాటాలు చేసే సంస్థగా యుటియఫ్‌కి పెట్టింది పేరు. ఆ వరవడినే ఇప్పుడూ కొనసాగించింది. అందుకు కొన్ని సంఘాల సర్టిఫికెట్లు అక్కర్లేదు. ఉపాధ్యాయుల ఆదరాభిమానాలతో ముందుకు మును ముందుకే పోతుంది. అప్రెంటిస్ సర్వీస్ తదితర ముఖ్య సమస్యలు పరిష్కారం అయ్యేదాకా నిరంతర పోరాటాలు చేస్తుంది. సోదర సంఘాలు ఎప్పుడు కలిసొస్తే అప్పుడే ఐక్య పోరాటంగా అమలు చేస్తుంది. చెదిరిన ఐక్యత మళ్లీ కుదురుకొనేదాకా యుటియఫ్ స్వతంత్ర పోరాటాలు చేస్తుంది.

- ✱ రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో నెలకొన్న ఈ ప్రత్యేక పరిస్థితిని ప్రతి ఒక్కరూ పరిశీలించాలి.
- ✱ ఐక్య ఉద్యమంలో వచ్చిన ఆటుపోట్లు సమసిపోయేదానికి ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలి.
- ✱ అప్రెంటిస్ సర్వీస్ తదితర ముఖ్య సమస్యలు పరిష్కారం అయ్యేదాకా యుటియఫ్ నిరంతరం పోరాడుతుంది. ఈ పోరాటంలో అన్ని సంఘాలు కలిసి రావాలసిన విజ్ఞప్తి చేస్తుంది. ✱

జాక్టో చీలికను నివారించాలి
యుటియఫ్, డిటిఎఫ్, టిఎన్‌యుఎస్ పిలుపు

ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో)లో చీలికలు వచ్చాయనే పరిస్థితిని నివారించాలని యుటియఫ్, డిటిఎఫ్, టిఎన్‌యుఎస్ రాష్ట్ర కమిటీలు ఉపాధ్యాయ సంఘాలను కోరుతున్నాయి. ఈ సంఘాల రాష్ట్ర ప్రధాన బాధ్యుల సమిష్టి సమావేశం నవంబర్ 7న యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. జాక్టో నుండి 3 సంఘాలను బహిష్కరించినట్లు కొన్ని సంఘాలు ప్రకటించటాన్ని తీవ్రంగా ఖండించారు. జాక్టో నిబంధనావళి ప్రకారం సభ్య సంఘాలను బహిష్కరించే అధికారం ఎవరికీ లేదు. యుటియఫ్, డిటిఎఫ్, టిఎన్‌యుఎస్ సంఘాలకు చెప్పకుండా జాక్టో కార్యవర్గ సమావేశం జరిపినట్లు, అందులో మూడు సంఘాలను బహిష్కరించాలని తీర్మానించటం చెల్లదు. సదరు సంఘాల అభిప్రాయాలు తెలుసుకోకుండా బహిష్కరించటం అనేది అన్యాయం.

సమస్యలు పరిష్కరించకుండా చర్చల్లో సమ్మెని నిందిస్తూ, నియంతృత్వంగా వ్యవహరించిన ప్రభుత్వ వైఖరిని అంగీకరించని సంఘాలను బహిష్కరించినట్లు చెప్పటం చాలా తప్పు. అప్రెంటిస్ సర్వీస్, స్పెషల్ విద్యావాలంటీర్ల సర్వీస్, ఎయిడెడ్ టీచర్ల అన్‌ఎయిడెడ్ సర్వీస్, పండితుల అప్‌గ్రేడేషన్ ప్రయోజనం తదితర సమస్యలు పరిష్కారం కాకుండా హామీల రూపంలో వుండే ఒప్పందం ఆమోదయోగ్యం కాదని మూడు సంఘాలు చెప్పటం నేరమా? ప్రభుత్వం యిచ్చిన మినిట్స్‌లో కూడ అంతకంటే ఏమీ లేదని, తక్షణం పరిష్కారం అయ్యేది ఏమి లేదని తేలిపోయింది. ఈ ఒప్పందం వలన ఒరిగేదేమీ లేదని భిన్నాభిప్రాయాలు చెప్పిన సంఘాలను బహిష్కరించటం, ఆ విషయాన్ని ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా చెప్పటం ఎందుకో సదరు సంఘాల నాయకులు సంజాయిషీ యివ్వాలి. ఈ విధంగా జాక్టోని చీల్చటం ఏమిటో వివరించాలి. కనుక జాక్టో నుండి 3 సంఘాల బహిష్కరణ ఈ నిర్ణయాన్ని, ప్రకటనలను వెనక్కి తీసుకోవాలని సదరు సంఘాలను కోరుచున్నాము.

జాక్టోలో వచ్చే చీలిక పరిణామాలను నివారించటానికి, ఉపాధ్యాయుల ఐక్యతను కాపాడటానికి మా సంఘాలు కృషి చేస్తాయని తెలియజేస్తున్నాము. త్వరలో జాక్టో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయటానికి చొరవ తీసుకొంటాము. దానికి జాక్టోలోని అన్ని సంఘాలూ కలసివస్తే ఐక్యతను సులభంగా సాధించగలము. లేకపోతే కలిసివచ్చే సంఘాలతో కలిసి ఐక్య పోరాటానికి సిద్ధమవుతామని యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ. వెంకటేశ్వర రావు, ఎన్. నారాయణ, డిటిఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు నారాయణరెడ్డి, గంగాధర్, టిఎన్‌యుఎస్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు దమనేశ్వర రావు, వెంకటేశ్వర రావులు తెలిపారు.

ఉద్యమ వార్తలు

సామూహిక నిరాహార దీక్షలు

అప్రెంటీస్, స్పెషల్ విద్యావాలంటీర్ సర్వీస్ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరంతర పోరాటం నిర్వహించాలని నిర్ణయించి యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గం రూపొందించిన దశలవారీ పోరాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 13 నుండి 16 వరకు పాత తాలూకా కేంద్రాలలో సదస్సులు నిర్వహించారు. 17 నుండి 22 వరకు ముఖ్యమంత్రికి 2 లక్షల ఉత్తరాలు పోస్ట్ చేశారు. 26 నుండి 28 వరకు జిల్లా కేంద్రాలలో సామూహిక నిరాహార దీక్షలు విజయవంతంగా నిర్వహించారు. అప్రెంటీస్ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాల నాయకులు శిబిరాలను సందర్శించి మద్దతు ప్రకటించారు. ప్రెస్, మీడియాలో మంచి ప్రచారం లభించింది. జిల్లా వారీగా వార్తా విశేషాలు అందిన మేరకు ప్రచురిస్తున్నాము.

రంగారెడ్డి జిల్లాలో

అప్రెంటీస్, స్పెషల్ విద్యావాలంటీర్ల సర్వీసును పెన్షన్‌కు వర్తింపచేసేందుకు అప్రెంటీస్ సర్వీస్‌కు 2 నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరీకై తక్షణం ప్రభుత్వం ఉత్తర్వులివ్వాలని అందు కోసం ప్రభుత్వం దిగివచ్చే దాకా పోరాటం కొనసాగించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్.నారాయణ పిలుపునిచ్చారు. నవంబర్ 26నాడు ఇందిరాపార్కు వద్ద ఏర్పాటు చేసిన రంగారెడ్డి జిల్లా నిరాహారదీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

అప్రెంటీస్ సర్వీసు తదితర సమస్యల కోసం 13రోజులు సాగిన సమ్మెను నిర్దాక్షిణ్యంగా విఘాతంకల్గించి ఉపాధ్యాయ సంఘాల మధ్యనే చిచ్చు పెట్ట చూస్తున్న ఈ ప్రభుత్వ వైఖరి ఉపాధ్యాయులు, విద్యారంగంపట్ల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తున్నదని అన్నారు. సిఐటియు హైదరాబాద్ జిల్లా సహాధ్యక్షులు రాధేశ్యాం శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. శిబిరానికి జిల్లా గౌరవాధ్యక్షులు యన్.పురుషోత్తమరావు అధ్యక్షత వహించగా, అధ్యక్షులు పి.మాణిక్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి డి.మల్లారెడ్డి, సహాధ్యక్షులు ఆర్.నర్సింహచారి, కోశాధికారి యం.ఆంజనేయులు కార్యదర్శులు, డి.ఎల్ ప్రసన్న కుమారి, జె.కైలాసం, గాలయ్య, రమేశ్‌కుమార్‌లతో పాటు మండలాల యుటిఎఫ్ బాధ్యులు 20 మంది నిరాహారదీక్షలో కూర్చోగా 100 మంది ఉపాధ్యాయులు వారికి మద్ధతుగా శిభిరంలో పాల్గొన్నారు.

గుంటూరులో

ఉపాధ్యాయుల అప్రెంటీస్ సర్వీసు సమస్య పరిష్కారానికై యుటిఎఫ్ ఆద్వర్యంలో చేపట్టిన 3 రోజుల నిరాహార దీక్షలు గుంటూరు జిల్లాలో విజయవంతమైనాయి. కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల నిరాహార దీక్షశిబిరాన్ని రెండవ రోజు యంఎల్‌సి కె.యస్.లక్ష్మణరావు ప్రారంభించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ప్రభుదాసు, జిల్లా గౌరవాధ్యక్షులు కె.యస్.వి. దుర్గారావు, జిల్లా అధ్యక్షులు యన్.తాండవకృష్ణ జిల్లా కోశాధికారి యం.హనుమంతరావు, సీనియర్ నాయకులు వి.విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో

అప్రెంటీస్ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట నవంబర్ 26 నుండి 28 వరకు సామూహిక రిలే నిరాహార దీక్షలు జరిగాయి. తెలుగుదేశం, తెరాస, సిపిఎం, సిఐటియు నేతలు దీక్షా శిభిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.స్వామిరెడ్డి, ఎ.వెంకట్, జిల్లా కార్యదర్శి, వై. రాంరెడ్డి, తదితరులు దీక్షలకు నాయకత్వం వహించారు.

ఒంగోలులో

ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అప్రెంటీస్ సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 26 నుండి 28 వరకు కలెక్టరు ఆఫీసు ఎదుట రిలే నిరాహారదీక్షలు చేశారు. తొలి రోజు 50 మంది పాల్గొన్నారు. శిభిరానికి జిల్లా కార్యదర్శి యస్.వి.సుబ్బయ్య అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యదర్శి కె. వెంకట్రావు ప్రారంభించారు. రెండవ రోజు నిరాహారదీక్ష శిభిరానికి జిల్లా కార్యదర్శి యం.కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా యుటిఎఫ్ సీనియర్ నాయకులుటి. నారాయణరావు శిభిరాన్ని ప్రారంభించారు. జిల్లా సహాధ్యక్షులు పి. జాన్ విలియం ప్రధాన ఉపన్యాసం గావించారు. కుండపోత వర్షంలో కూడా నిరాహారధీక్షల్లో పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యం.వెంకటేశ్వరరెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొని సదేశమిచ్చారు.

కడపలో

అప్రెంటీస్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కడపలో యుటిఎఫ్ 3 రోజుల సామూహిక నిరాహార దీక్షల శిభిరాన్ని నవంబర్ 26న సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎ. రఘునాధ రెడ్డి ప్రారభించారు. జిల్లా అధ్యక్షుడు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ అప్రెంటీస్ ఉపాధ్యాయుల సమస్యలు సాధించుకొనే వరక ఈ పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మిరాజా కార్యదర్శులు బి.రాజశేఖర్ రాహుల్, అమర్ బాబు, మదాలస, విజయలక్ష్మి వివిధ మండలాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంలో

విజయనగరం జిల్లాలో నవంబర్ 26న జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట సామూహిక నిరాహార దీక్షలు ప్రారంభించారు. మొదటి రోజు శిభిరాన్ని రాష్ట్ర కార్యదర్శి కె.విజయగౌరి ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు కె.శేషగిరి అధ్యక్షత వహించగా అప్రెంటీస్ టీచర్లు, స్పెషల్ విద్యావాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 3 రోజుల పాటు జరిగిన ఈ శిబిరంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, ప్రధానకార్యదర్శి డి. రాము, సహాధ్యక్షులు ఎస్.మురళీ మోహన్, కోశాధికారి జి.వెంకటరావు, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో

యుటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 26 నుండి 28 వరకు ఆర్డీవో కార్యాలయం ఎదుట సామూహిక రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రమేష్ అధ్యక్షత వహించారు. సి.పి.యం జిల్లా కార్యదర్శి ఓబుళకొండా రెడ్డి దీక్షలు ప్రారంభించారు. జె.ఎ.సి ఛైర్మన్ ముత్యాల రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని, ఉపాధ్యాయ నియామకాల్లో అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్.జి.ఓ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు, సహాధ్యక్షులు నాగేంద్రబాబు, మహమ్మద్ జిలాన్‌లు ప్రసంగించారు. తొలిరోజు నిరాహారదీక్షలలో 41 మంది దీక్షపూనారు. వీరికి మద్దతుగా వందమందికిపైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెండో రోజున సామూహిక నిరాహార దీక్షలో 48 మంది పాల్గొన్నారు. ఈ శిభిరానికి యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఓబుళపతి అధ్యక్షత వహించగా యన్.జి.ఓ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. జయరామప్ప దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు.

ఖమ్మంలో

అప్రెంటీస్ సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం జిల్లాలో నవంబర్ 12 నుండి 17 వరకు సమ్మె పరిణామాలపై 14 కేంద్రాలలో సదస్సులు నిర్వహించారు. నవంబర్ 16న ఖమ్మంలో జరిగిన సదస్సులో రాష్ట్ర కార్యదర్శి సి.రవి హాజరై ప్రసంగించారు. ఆందోళనా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలపునిచ్చారు. నవంబర్ 18 నుండి 25 వరకు ముఖ్యమంత్రికి డిమాండ్ చేస్తూ పోస్ట్ కార్డు క్యాంపెయిన్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 5000 కార్డులు పోస్టు చేశారు. నవంబర్ 26 నుండి 28 వరకు 3 రోజుల పాటు జిల్లా కేంద్రంలో సామూహిక నిరాహారదీక్షలు నిర్వహించారు. 26వ తేదీన ఖమ్మం యంఎల్ఎ తమ్మినేని వీరభద్రం 27వతేది రిటైర్డ్ ఉద్యోగుల

సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళాణ్యం కృష్ణయ్య, 28వ తేదీన మధిర యంఎల్‌ఏ కట్టా వెంకటనర్సయ్య నిరాహారదీక్షల శిభిరాన్ని ప్రారంభించారు. ఇతర ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల, జెఎసి తదితర సంఘాల నాయకులు హాజరై సంఘీభావం ప్రకటించారు. మూడు రోజుల నిరాహారదీక్షల్లో 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్‌లో

యుటిఎఫ్ దశలవారీ పోరాటంలో భాగంగా మహబూబ్‌నగర్ నవంబర్ 26న నుండి 28 వరకు కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరహారదీక్షలు నిర్వహించారు. తొలిరోజు జెఎసి కోశాధికారి రామకృష్ణారావు ప్రారంభించారు. యుటిఎఫ్ అధ్యక్షులు ఎ.పి. మల్లయ్య శిబిరానికి అధ్యక్షత వహించారు. సి.పి.యం. జిల్లా కార్యదర్శి కిల్లెగోపాల్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యన్. కిష్టయ్యలు మాట్లాడారు. రెండవ రోజు దీక్షలకు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఆర్.కృష్ణ అధ్యక్షత వహించగా యల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు తిరుపతయ్య దీక్షలను ప్రారంభించి మద్దతుగా ప్రసంగించారు. మూడవ రోజు జరిగిన దీక్షలకు రవి ప్రసాద్ గౌడ్ అధ్యక్షత వహించారు. పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు దీక్షలను ప్రారంభించారు. నిరహారదీక్షలకు పలువురు ప్రజా సంఘాల నేతలు సంఘీభావం ప్రకటించారు.

శ్రీకాకుళంలో

శ్రీకాకుళంలో నవంబర్ 26న మొదటి రోజు నిరాహార దీక్షలను యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రారంభించారు. రెండవ రోజు నిరాహార దీక్షలను జె.ఎ.సి. ప్రధాన కార్యదర్శి హనుమంతు సాయిరాం, మూడవ రోజు నిరాహార దీక్షలను సిఐటియు సీనియర్ నాయకులు విజికె మూర్తి ప్రారంభించారు. మొత్తంగా 230 మంది నిరాహార దీక్షలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు బి.భాస్కరరావు, చౌదరి రవీంద్ర, కె.కామేశ్వరరావు, బి.బుద్ధుడు, పి.అప్పారావు, జి.రామలక్ష్మి, ఎమ్.వాగ్దేవి, యు.ఎ.సూర్య నారాయణ, బొడ్డేపల్లి జనార్ధనరావు పాల్గొన్నారు. నిరాహార దీక్షలకు ఐద్వా పలు ప్రజా సంఘాలు సందర్శించి సంఘీభావం తెలిపారు.

తూర్పుగోదావరి జిల్లాలో

యుటిఎఫ్ దశల వారీ పోరాట కార్యక్రమాలను తూర్పుగోదావరి జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు. నవంబర్ 16 నుండి 18 వరకు జిల్లా వ్యాపితంగా 18 కేంద్రాల్లో చైతన్య సదస్సులు నిర్వహించారు. 3500 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నవంబర్ 17 నుండి 22 వరకు ముఖ్యమంత్రికి అప్రెంటీస్ టీచర్ల సమస్యలు పరిష్కారం కోసం జిల్లా వ్యాపితంగా 8 వేలు కార్డులు పోస్టు చేయించుట జరిగింది. నవంబర్ 26 నుండి 28 వరకు జరిగిన సామూహిక రిలే నిరాహార దీక్షా శిభిరాల్లో 3రోజుల్లో 850 మంది పాల్గొన్నారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద తొలిరోజు దీక్షలను యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. యస్.యస్. ప్రసాద్ ప్రారంభించగా, యంఎల్‌సి కె. జార్జివిక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.

రెండవరోజు జరిగిన నిరాహార దీక్షా శిభిరాన్ని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సిహెచ్. సుభాష్ చంద్రబోస్ ప్రారంభించారు. జిల్లా టిడిపి నాయకులు చిక్కాల రామచంద్రరావు కాకినాడ మాజీ ఎంఎల్‌ఏ విన్నమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యుటిఎఫ్ పోరాటానికి పూర్తి మద్దతు తెలియ జేసారు. 3వ రోజున నిరాహారదీక్షా శిభిరాన్ని జెఎసి జిల్లా చైర్మన్ ఆచంట రామారాయుడు, కార్యదర్శి బూరుగు ఆశీర్వాదం ప్రారంభించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. సత్తిరాజు, ప్రధాన కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, గౌరవాధ్యక్షులు పి.వి. రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలో

మెదక్ జిల్లా సంగారెడ్డిలో యుటిఎఫ్ మూడు రోజుల సామూహిక నిరాహారదీక్షలను నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి మాట్లాడారు. జిల్లా కోశాధికారి శంకర్, మోహిజోద్దీన్, ప్రసాద్ దుర్గయ్య భాస్కర్ మల్లేశం, రాములు తదితరులు పాల్గొన్నారు. రెండోరోజు దీక్షలో నారాయణఖేడ్ మనూర్, కల్హేర్ మెదక్, కంగ్టి మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దీక్షల ముగింపు సంధ్బంగా 3వ రోజున జిల్లా అధ్యక్షుడు వి. సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. యుటిఎఫ్ నాయకులు బి.సాయిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పి.సత్తయ్య, ఎ.వెంకట్‌రెడ్డి, వి.ఇంద్రసేనారెడ్డి, నాగభూషణం, దుర్గాప్రసాద్ రెడ్డి, బి.సాయిలు, సుధాకర్, పి.చంద్రమౌళి, టి.స్వప్న,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో

నవంబర్ 26 నుండి 28 వరకు కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించారు. దీక్ష శిబిరానికి యుటిఎఫ్ నాయకులు ఎ.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా జిల్లా శాఖ కోశాధికారి కె.ఎ. ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షులు యస్.పార్వతీశం మాట్లాడారు. పెదన, కృత్తివెన్ను, బంటుమిల్లి, మరియు గుడివాడ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు. రెండవ రోజు 50 మంది ఉపాధ్యాయులు దీక్షలో పాల్గొన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు యం.ఆరోగ్య స్వామి, జిల్లా కార్యదర్శి ఎ.కృష్ణ సుందరరావు మాట్లాడారు. డిటిఎఫ్ అధ్యక్షులు ఆర్. వరుణ్ కుమార్ శిబిరాన్ని సందర్శించారు.

3వ రోజు నిరాహార దీక్షల శిభిరాన్ని రాష్ట్ర కార్యదర్శి బి.నాగేశ్వరరావు సందర్శించి ప్రసంగించారు. జిల్లా కార్యదర్శి యంఎస్‌సి రాజు బందరు మండల, పట్టణ, గూడూరు, పెనమలూరు, విజయవాడ రూరల్ మండల అధ్యక్ష ప్రధానక్యాదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌లో

యుటిఎఫ్ వరంగల్ జిల్లా శాఖ కలెక్టరేట్ ఎదుట 3 రోజుల రిలే నిరహారదీక్షలను నిర్వహించింది. దీక్షా శిభిరాన్ని జిల్లా అధ్యక్షులు ఆవారి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి సదానంద్ మాట్లాడుతూ మొదటి దశలో జిల్లా వ్యాప్తంగా సదస్సులు నిర్వహించి ఉపాధ్యాయులను పోరాటానికి సిద్ధం చేశామని, రెండవ దశలో ముఖ్యమంత్రికి జిల్లా నుండి సుమారు 4000 ఉత్తరాలు వ్రాయటం జరిగిందని అన్నారు. ప్రభుత్వ స్పందన లేని కారణంగా 3 రోజుల నిరాహార దీక్షలు ప్రారంభించామని అన్నారు. దీక్ష శిబిరాన్ని వరంగల్ పార్లమెంటు సభ్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు టిడిపి జిల్లా అధ్యక్షులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, సిపియం జిల్లా కార్యదర్శి జి.నాగయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్‌లు బి.వెంకటేశ్వర్లు, ఎ.బస్వారెడ్డి, యస్. సమ్మారావు, మాజీ యంఎల్‌ఎలు యన్. సుధాకర్‌రావు, పి.సారయ్య తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు.

3వ రోజు రిలే నిరాహార దీక్షలను యంఎల్‌సి చుక్కా రామయ్య సందర్శించి శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా కార్యదర్శులతో పాటు జిల్లా నలుమూలల నుండి వచ్చిన కార్యకర్తలు మండల బాధ్యులు మరియు ఉపాధ్యాయులు దీక్షలో పాల్గొన్నారు.

నల్లగొండలో

నవంబర్ 26,27,28 తేదిలలో నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ముందు సామూహిక నిరాహార దీక్షలు జరిగాయి. మొదటి రోజు జిల్లా గౌరవాధ్యక్షులు పి.విద్యాసాగర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వై.మదుసూధన్ రెడ్డి, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ యం.మురళయ్య వివిధ మండలాల నుండి వచ్చిన నాయకులు దీక్షలో పాల్గొనగా, రాష్ట్ర కార్యదర్శి ఎ.నర్సిరెడ్డి, నక్రేకల్ శాసన సభ్యులు, సి.పి.యం. శాసన సభా పక్షనాయకులు నోముల నర్సింహ్మాయ్య, జిల్లా ప్రాదేశిక సభ్యులు బోళ్ళ నర్సింహ్మారెడ్డి శిబిరాన్ని సందర్శించి సందేశాలిచ్చారు. రెండవరోజు నిరాహారదీక్షలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పి.లక్‌పతినాయక్, జిల్లా కార్యదర్శి యం.లక్ష్మారెడ్డి, జిల్లా కోశాధికారి సిహెచ్.రాములు 3వ రోజు నిరాహార దీక్షలో జిల్లా కార్యదర్శులు వై.సైదులు, యన్.సరళ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఖాదర్ మరియు నల్లగొండ పట్టణ, మండల, తిప్పర్తి, కట్టంగూర్, మునుగోడు మండలాల నాయకులు పాల్గొన్నారు. నల్గొండ మాజీ యం.ఎల్.ఏ యన్. నర్సింహ్మారెడ్డిల శిబిరాన్ని సందర్శించి తమ మద్దతు తెలిపారు.

పశ్చిమగోదావరి జిల్లాలో

యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు పశ్చిమగోదావరి జిల్లాలోని 8 ప్రాంతాలలో తాలూకా స్ధాయిలో నవంబరు 12 నుండి 17 వరకు అప్రెంటీస్ టీచర్ల సదస్సులు జరిగాయి. 800 మందికి పైగా పాల్గొన్నారు. జిల్లా నుండి 12 వేల కార్డులు ముఖ్యమంత్రికి వ్రాయించి పోస్టు చేశారు. నవంబరు 26 నుండి 28 వరకు 3 రోజులు నిరాహార దీక్షలు ఏలూరు జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట జయప్రదంగా జరిగాయి. 26వ తేదీన నిరాహార దీక్షా శిబిరాన్ని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సిహెచ్. సుభాష్ చంద్రబోస్ ప్రారంభించారు. 27వ తేదిన నిరాహార దీక్షా శిభిరాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివిఎల్ నరసింహరావు ప్రారంభించారు. 28వ తేదిన జె.వి.వి.

జిల్లా నాయకులు జి.రామరాజు ప్రారంభించారు. సిఐటియు, జెవివి నాయకులు మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయుల నిజమైన ప్రతినిధిగా నిలిచిందని ప్రశంసించారు. నిరాహారదీక్షల శిబిరానికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అలగు ఇజ్రాయేల్ రాజు, జిల్లా అధ్యక్షులు కె. పార్ధసారధి, జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ సాబ్జీ, జిల్లా కార్యదర్శులు నాయకత్వం వహించారు.

నెల్లూరు జిల్లాలో

యుటిఎఫ్ నెల్లూరు జిల్లా శాఖ నిర్వహించిన దశల వారీ పోరాటాలలో అప్రెంటీస్ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసారు. సమ్మె పూర్వపరాలపై సమీక్ష సదస్సులు అయిదు కేంద్రాలలో జరిగినవి. శాసన మండలి సభ్యులు వి.బలసుబ్రహ్మణ్యం జిల్లా అధ్యక్షులు పి.బాబురెడ్డి ప్రధాన కార్యదర్శి కె. పరంధామయ్య ఈ సదస్సులలో పాల్గొని సమ్మె జరిగిన తీరును వివరించారు. 8200 పోస్టు కార్డులు ముఖ్యమంత్రికి పోస్టు చేయబడినవి.

నవంబర్ 26,27,28 తేదీలలో జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద జరిగిన సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమములో రోజుకి 16 మండలాల వంతున పాల్గొన్నారు. ఈ మూడు రోజులు తుఫాన్ వాతవరణము, ఎడ తెరిపిలేని వర్షము వున్నప్పటికి కార్యకర్తలు గొడుగుల చాటున కార్యక్రమాన్ని జయప్రదం చేసారు. మొదటి రోజు కార్యక్రమాన్ని శాసన మండలి సభ్యులు వి.బాలసుబ్రహ్మణ్యం ప్రారంభించారు. రాష్ట్ర కార్యదర్శి పి.బాబురెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. పరంధామయ్య గౌరవాధ్యక్షులు బి.రమణయ్య, కోశాధికారి జి.వి.భాస్కర్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల ద్వారానే ప్రభుత్వం కళ్ళు తెరిపించాలి పరిగి నిరాహార దీక్ష శిభిరంలో డా॥ నాగేశ్వర్

చారిత్రాత్మక సమ్మెను సైతం విచ్ఛిన్నం చేసి సమస్యల పరిష్కారాన్ని అటకెక్కించిన ఈ ప్రభుత్వానికి నిరంతర పోరాటాల ద్వారానే కళ్ళు తెరిపిపంచాలని శాసన మండలి సభ్యులు డా॥కె. నాగేశ్వర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా పరిగిలో నిరహార దీక్షలు ప్రారంభిస్తూ ప్రసంగించారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.మాణిక్‌రెడ్డి, డి.మల్లారెడ్డి, కార్యదర్శి యస్. రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల సమన్వయ లోపం వల్లనే జాక్టో సమ్మె విఫలం

జాక్టో నాయకత్వాన 13 రోజులు పాటు రాష్ట్ర వ్యాప్తంగా టీచర్లు నిర్వహించిన సమ్మె ఆశించిన మేరకు ఫలితాలు సాధించకుండానే అసంతృప్తితో ముగియడానికి కొన్ని ఉపాధ్యాయ సంఘాలు పోషించిన దుష్టపాత్రే ముఖ్యకారణమని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.మల్లేశ్వరరావు అన్నారు. తెనాలిలో ఇస్మాయిలు అధ్యక్షతన జరిగిన ప్రాంతీయ సమావేశంలో సమ్మె అనంతర పరిణామాలపై ప్రసంగించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎ.వి. సత్యనారయణ, జిల్లా కార్యదర్శి డి.వి.ఆర్.ప్రసాద్, దుగ్గిరాల, కొల్లిపర, కొల్లూరు, అమృతలూరు, చుందూరు, వేమూరు, తెనాలి పట్టణ మరియు మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సిహెచ్. సుభాష్ చంద్రబోస్ డిమాండ్ చేశారు. నవంబర్ 30న గుంటూరు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎ.తాండవ కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, నవంబర్ 15 నాటికి షెడ్యూల్ ప్రకటిస్తామన్న ప్రభుత్వం మాట నిలుపుకోలేక పోయిందన్నారు. అప్రెంటీస్ సమస్యలతో పాటు బదిలీలు, పదోన్నతుల కోసం నిరంతర పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ప్రభుదాసు, కోశాధికారి హనుమంతరావు, నాయకులు యన్.కుమారరాజా, డి.మాలకొండయ్య, సిహెచ్. పద్మావతి ఎ.వి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో కార్యకర్తల సమావేశం

నవంబర్ 17న యుటిఎఫ్ గుంటూరు జిల్లా కార్యకర్తల సమావేశము యన్. తాండవకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్. నారాయణ పాల్గొని ప్రసంగిస్తూ సమ్మె పరిణామాలను వివరించారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఇతర రూపాలలో పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఇతర రూపాలలో పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు.

ఈ సమావేశంలోనే యంజె మాణిక్యరావు సంతాప సభను నిర్వహించారు. ఈ సమావేశంలో యంఎల్‌సిలు చుక్కారామయ్య, డి.రామిరెడ్డి, కె.యస్.లక్ష్మణరావు, రాష్ట్ర నాయకులు సుభాస్‌చంద్రబోసు, సిహెచ్. రవి, జిల్లా నాయకులు కె.యస్.యన్. దుర్గారావు, యం.హనుమంతరావు, యన్. కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ నియంతృత్వ వైఖరి నాగర్ కర్నూల్ సదస్సులో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ

ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం నియంతృత్వ వైఖరి ప్రదర్శిస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ అన్నారు. నవంబర్ 14న నాగర్ కర్నూల్‌లో సమ్మె భవిష్యత్ కర్తవ్యాలు అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. 13 రోజులు నిరవదిక సమ్మెచేసి సాధించింది ఏమిటి అని ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు. సాధించింది పెద్దగా లేకపోగా ప్రభుత్వ నియంతృత్వ వైఖరితో సమ్మె విచ్ఛిన్నమైందన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులను మోసం చేసిందని ఆరోపించారు. రాబోయే కాలంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా కార్యక్రమాలు నిర్వహించి ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కిష్టయ్య, కృష్ణ, వహీద్‌ఖాన్, వెంకటయ్య, లక్ష్మీమనోహర్ రావు , సత్యనారాయణ, శ్రీనివాసులు, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్రెంటీస్ సమస్యపై పోరాటం ఆగదు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు స్వామిరెడ్డి

లక్షాడెబ్బై వేల మంది ఉపాధ్యాయుల అప్రెంటీస్ సర్వీస్ సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షుడు సి.స్వామిరెడ్డి అన్నారు. 13న ఆదిలాబాద్‌లోని సంఘం భవనంలో ఏర్పాటుచేసిన అప్రెంటీస్ సమస్య - కార్యచరణ సదస్సులో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో సమస్యలపై తాము పోరాటాలు కొనసాగిస్తామని చెప్పారు. సదస్సులో సంఘం జిల్లా కోశాధికారి నారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి వై.రాంరెడ్డి, వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడప జిల్లాలో ఉపాధ్యాయుల సమ్మె

అక్టోబర్ 22 నుండి నవంబర్ 3 వరకు కడప జిల్లాలో జరిగిన ఉపాధ్యాయుల సమ్మె విజయవంతమైంది రాష్ట్ర జాక్టో ఇచ్చిన అన్ని పోరాట కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా అమలు జరిపారు. యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా సమ్మె, పోరాట కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. సమస్యలు పరిష్కారం కాకుండానే సమ్మెను విరమించడం పట్ల జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యుటిఎఫ్ పిలుపు మేరకు నవంబర్ 4న నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైనారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు తీర్చక పోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 4న నారాయణ్‌ఖేడ్‌లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నోటికి నల్లగుడ్డలు కట్టుకుని మోటరు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఖేడ్, మనూరు, కంగ్జి, కల్హేర్ మండలాల బాధ్యులు ఏసుదాస్, సరేష్, మారుతి, బాలయ్య, సాయిలు, ఏశప్ప, సుకుమార్, సంగయ్య, యాదయ్య, హరికృష్ణ, సుభాష్, హరిసింగ్, అశోక్, కిషన్, కాశీనాథ్, శ్రీను, కాశీరాం, వినోద్, బస్వరాజ్, సాయితేజా, నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వెంటనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జహీరాబాద్‌లో

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అవలంభించిన వైఖరిని నిరసిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. జహీరాబాద్‌లోని ఎంఆర్‌సీ భవనం ఎదుట ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం జిల్లా సహాధ్యక్షుడు పి.బాలగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉపాధ్యాయుల సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. యటిఎఫ్ ప్రతినిధులు మాణిక్యప్ప, తులసీరాంరాథోడ్, ఎం.డి మోహిజోద్దీన్, హీరాలాల్ చౌహణ్, జగన్ మోహన్, కృష్ణారావ్ పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన యుటిఎఫ్ ఖమ్మం జిల్లా మహా సభలు

రాష్ట్రంలోనే మొట్ట మొదటగా ఖమ్మం జిల్లా యుటిఎఫ్ 11వ మహాసభలు నవంబర్ 29,30 తేదీల్లో ఖమ్మంలో అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. నవంబర్ 29న అమరజీవి పొరుపల్లి సత్యనారాయణ నగర్(జిల్లా యుటిఎఫ్ కార్యాలయం)లో ప్రతినిధుల సభ జరిగింది. 409 మంది ప్రతినిధులకుగాను 386 మంది హాజరయ్యారు. తొలుత మహాసభల ప్రారంభ సూచికగా సంఘ పతాకాన్ని యుటిఎఫ్ జిల్లా వ్యవస్థాపక కన్వీనర్ ఆర్. రాఘవయ్య ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.నరసింహ రావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ముఖ్య అతిథి, ఆహ్వాన సంఘం అధ్యక్షులు చుక్కా రామయ్య మాట్లాడుతూ ఈ కాలంలో విద్యారంగంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నీ దాన్ని ప్రైవేటీకరించే దిశగానే ఉన్నాయన్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని సంకుచిత దృష్టితో చూస్తున్నదని విమర్శించారు. యుటిఎఫ్ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ద్విముఖ కృషి చేస్తున్నదని, ఐక్య ఉద్యమాల్లో కూడా ఉపాధ్యాయుల అభిప్రాయాలకు అనుగుణంగా పనిచేస్తున్నదని అభినందించారు. ప్రతినిధుల సభను ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగంలో విద్యార్థులకు ఉపయోగం లేని అనేక ప్రయోగాలు చేస్తున్నదనీ, తద్వారా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ నిర్వహిస్తున్న పోరాటాలను వివరించారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజశేఖర్ గత రెండు సంవత్సరాల కార్యకలాపాల నివేదికను, కోశాధికారి జి.వి. నాగమల్లేశ్వరరావు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టగా 48 మండలాల నుండి వచ్చిన ప్రతినిధులు నివేదికలపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం నివేదికల్ని, తీర్మానాల్ని ఆమోదించారు. రాష్ట్ర కార్యదర్శి సి.రవి. జిల్లా ఉద్యమాన్ని, కమిటీ పనితీరును సమీక్షిస్తూ పలు సూచనలు అందించారు. జిల్లా సీనియర్ నాయకులు యస్.డి. జియావుద్దీన్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు సందేశాలిచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు ఎన్నికల అధికారిగా, ప్రధాన కార్యదర్శి యన్.నారాయణ పరిశీలకులుగా వ్యవహరించి 141 మందితో జిల్లా కార్యవర్గాన్ని, 28 మంది రాష్ట్ర మహాసభల ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గం నుండి 18 మంది ఆఫీస్ బేరర్లను, 7 మందితో ఆడిట్ కమిటీని ఎన్నుకున్నారు.

ఆఫీస్ బేరర్స్ : గౌరవాధ్యక్షులు కళ్యాణం నాగేశ్వరరావు, అధ్యక్షులు: బి.నరసింహరావు, సహాధ్యక్షులు: పి.నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి: జి.రాజశేఖర్, కోశాధికారి: జి.వి.నాగమల్లేశ్వరరావు, కార్యదర్శులు బి.రాందాసు, యన్.వీరబాబు, టి.వి. చలం, పి.కిష్టయ్య, యస్.కె. మహబూబ్ అలీ, యస్.నాగేశ్వరరావు, సిహెచ్. దుర్గాభవాని, బి.సీతారాములు, ఆర్,విక్రమ్‌రెడ్డి, ఎ.నరసింహారావు, జె. రాంబాబు, ఆర్.వీరాస్వామి, కె.యమున.

ఆడిట్ కమిటీ : కన్వీనర్: పి.శరత్ బాబు, సభ్యులు: యం.నరసింహారావు, టి.శేషయ్య, ఆర్.బ్రహ్మారెడ్డి, బి.రాజు, కెసి. వెంకటేశ్వర్లు, యస్.వెంకటేశ్వర్లు.

సబ్ కమిటీల కన్వీనర్లు : మహిళా సబ్‌కమిటీ: ఎ.రమాదేవి, సాంస్కృతిక కమిటీ టి.వి. చలం, అకడమిక్ సెల్ జి.గోపాలకృష్ణ, గిరిజన సంక్షేమ విభాగం బి.రాందాసు, జిల్లా వార్తల సంపాదకులు ఆర్.విక్రమ్‌రెడ్డి.

నిర్బంధాలకు ఎదురొడ్డి నిలిచిన యుటిఫ్ విద్యా సదస్సులో మాజీ మంత్రి తుమ్మల

ఖమ్మం జిల్లాలో యుటిఎఫ్, ప్రభుత్వాల నిర్బంధాలకు ఎదురొడ్డి నిలిచిందని మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. యుటిఎఫ్ జిల్లా మహసభల సందర్భంగా నవంబర్ 30న భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన విద్యాసదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వంలో ఏ పార్టీ ఉన్నా సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ సమరశీల పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. యుటిఎఫ్ చేసే పోరాటాలకు ఎళ్లవేళలా సహకరి-స్తామన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజశేఖర్ అధ్యక్షత వహించగా మాజీ రాజ్యసభ సభ్యులు వై. రాధకృష్ణమూర్తి సదస్సును ప్రారంభించి మాట్లాడుతూ యుటియఫ్‌తో 35 ఏళ్ళుగా తనకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం విద్యారంగం పెనుసవాళ్ళు ఎదుర్కొంటున్నదనీ, విద్యారంగం, ఉపాధ్యాయ ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించేందుకు యుటిఎఫ్ సమరశీల పోరాటాలు నిర్వహించాలని కోరారు.

కోదాడ ప్రభుత్వ కళాశాల రీడర్ అందె సత్యం మాట్లాడుతూ ఆర్థిక రంగ అభివృద్ధిలో ప్రభుత్వ రంగానిదే కీలకపాత్ర అని అన్నారు. అమెరికా బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాన్ని జాతీయీకరణ చేస్తుంటే భారత ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరిస్తున్నదని విమర్శించారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా సంక్షోభాన్ని నివారించాలని సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సాంబశివ రావు, సిపిఐయంఎల్ (యన్‌డి) జిల్లా కార్యదర్శి పి.రంగారావు, సిపియం జిల్లా కార్యదర్శి పి.సుదర్శన్‌రావు, తదితర ప్రముఖులు హాజరై సందేశాలిచ్చారు. మధ్యాహ్నం జరిగిన బహిరంగసభకు జిల్లా అధ్యక్షులు బి.నరసింహరావు అధ్యక్షత వహించగా రాజకీయ పరిణామాలు - మేధావుల కర్తవ్యం అంశంపై స్థానిక యంఎల్ఎ తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ రాజకీయ వర్గ ప్రయోజనాల్ని ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలని కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యన్.నారాయణ మాట్లాడుతూ తాజా విద్యారంగ, ఉపాధ్యాయ ఉద్యమం పరిణామాలను వివరించారు.

ఉపాధ్యాయుల మహా ప్రదర్శన: మహా సభల ముగింపు సందర్భంగా ఉపాధ్యాయులు ఖమ్మం పట్టణంలో మహాప్రదర్శన నిర్వహించారు. సంఘం జెండాలతో, ప్లకార్డులతో పట్టణాన్ని ఎరుపుమయం చేసారు. ఉపాధ్యాయుల నినాదాలతో పట్టణం హోరెత్తిపోయింది.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన: జెవివి సహకారంతో యుటిఎఫ్ అకడమిక్ విభాగం మహసభ ప్రాంగణంలో వైజ్ఞానిక ప్రదర్శన స్టాల్‌ను ఏర్పాటు చేసింది. యుటిఎఫ్ ఉద్యమ చరిత్ర, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక సంక్షోభం, తదితర అంశాలపై ఫోటో కార్టూన్‌లు, స్వల్పవ్యయ, వ్యయ రహిత బోధనోపకరణాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నది.

విజయనగరం జిల్లాలో జయప్రదం అయిన యుటిఎఫ్ సదస్సులు

యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నవంబర్ 11 నుండి 17 వరకు విజయనగరం జిల్లాలోని పాత తాలూకా కేంద్రాలలో ఉపాధ్యాయుల సదస్సులు జరిగాయి.

ఈ సదస్సులలో సమ్మె పూర్వ పరిస్థితులు, సమ్మె విరమణ తరువాత పరిస్థితులు, ఫలితాలు ఉపాధ్యాయ సంఘాల వైఖరులపై యుటిఎఫ్ సమ్మె అనంతరం దశలవారీ పోరాటాలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. యుటిఎఫ్ తీసుకున్న నిర్ణయం సరైనదేనని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. తెర్లాం, బొబ్బిలి, పార్వతీపురం సదస్సులలో రాష్ట్ర కార్యదర్శి విజయగౌరి, జిల్లా అధ్యక్షులు కె.శేషగిరి, సహాధ్యక్షులు ఎస్.మురళీ మోహన్, జిల్లా కార్యదర్శి ఎమ్. అప్పారావు, ఎస్.కోట, సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రాము, కోశాధికారి ఓ.వెంకటరావు, నెల్లిమర్ల సదస్సులో కె.శేషగిరి, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరావు, చీపురుపల్లి సదస్సులో ఓ. వెంకటరావు, జిల్లా కార్యదర్శులు ఓ. లక్షంనాయుడు, ఎమ్.కృష్ణారావు, సాలూరు సదస్సులో కె.శేషగిరి, జిల్లా కార్యదర్శులు జి.వెంకటరావు, ఐ.గున్నరాజులు పాల్గొని ప్రసంగించారు.

చురుకుగా సాగిన పోస్టుకార్డు క్యాంపెయిన్

విజయనగరం జిల్లా వ్యాప్తంగా 34 మండలాలలో, 4 మున్సిపాల్టీలలో 17వ తేదీ నుండి యుటిఎఫ్ పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించింది. మొదటిరోజే వందలాది ఉత్తరాలు పోస్టు చేసారు. జిల్లా వ్యాప్తంగా 3000 కార్డులు పోస్టు చేసారు. 130 స్కూలు కాంప్లెక్సులలో ఉత్తరాలు రాయించారు.

అనంతలో శాంతి ర్యాలీ

దేశ వాణిజ్య రాజధాని ముంబాయిలో ఉగ్రవాదుల పైశాచిక చర్యలను ఖండిస్తూ ప్రపంచశాంతి వర్ధిల్లాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నగరంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. శాంతి ర్యాలీ సందర్భంగా యుటిఫ్ జిల్లా నాయకులు ప్రసంగిస్తూ ఉగ్రవాదులు అక్రమంగా దేశంలో చొరబడి అమాయక ప్రజలపై పైశాచికంగా కాల్పులు జరపడం హేయమైన చర్య అన్నారు. దేశరక్షణలో ప్రాణాలర్పించిన వీర జవాన్లకు యుటిఎఫ్ జోహార్లు అర్పిస్తున్నదని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు నాగేంద్రబాబు, సహాధ్యక్షులు మహమ్మద్ జిలాన్, కోశాధికారి ఓబులపతి, నగర అధ్యక్షులు, రామకృష్ణ తదితరులతో పాటు వంద మంది దాకా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూడేరులో విజయవంతమైన విద్యాసదస్సు

అనంతపురం జిల్లా కూడేరు యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో "ప్రగతిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం" అనే అంశంపై విద్యా సదస్సు నిర్వహించబడింది.

ముఖ్యఅతిధిగా జిల్లా విద్యాశాఖాధికారి మునెయ్య పాల్గొన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 500పైబడి మార్కులు సాధించిన విద్యార్థులను, వారికి బోధించిన ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. సదస్సుకు హాజరైన ప్రధాన వక్త యుటిఎఫ్, రాష్ట్ర కార్యదర్శి వెంకటరావు ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలేమి వున్నప్పటికీ ఉపాధ్యాయుల కృషి ఫలితంగానేఅత్యుత్తమ మార్కులు సాధించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తీసిపోరని నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కూడేరు మండల శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, జిల్లా నాయకులు తదితరులతో పాటు అధిక సంఖ్యలో ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం జిల్లా సమ్మెలో యుటిఎఫ్ పాత్ర అనంతర పరిణామాలు

శ్రీకాకుళం జిల్లాలో ప్రణాళికా బద్ధంగా నిర్వహించిన కార్యక్రమాలలో సమ్మె విజయవంతమైంది. జాక్టో భాగస్వామ్య సంఘాలు మండలాలకు ఇన్చార్జీలుగా మండలాలలో సమావేశాలు నిర్వహించి సమ్మెకు సన్నద్ధం చేశారు. జిల్లాలో జరిగిన పోరాట కార్యక్రమాలన్నింటిలో సగటున 6000 మంది టీచర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి శ్రీకాకుళం జిల్లా రోడ్ షో సందర్భముగా నరసన్న పేట వద్ద యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు జాక్టో స్టీరింగ్ కమిటీ సభ్యుడు గొంటి గిరిధర్ నాయకత్వం వహించారు. ఉపాధ్యాయుల అరెస్టులతో పికెటింగ్ ముగిసింది. ఉపాధ్యాయులు ముఖ్యమంత్రిని అడ్డుకొని, సమస్యలు పరిష్కరించాలని నినాదాలిస్తూ, నిరసన కార్యక్రమం చేశారు. గ్రాడ్యుయేట్ యంఎల్‌సి యంవియస్ శర్మ పోరాట కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రదర్శన జరిపారు. ఉపాధ్యాయులు పోరాట స్ఫూర్తిని చూపించారు. సమ్మె ఫలితాలను ఇవ్వకుండానే ముగియడం పట్ల ఉపాధ్యాయులు యుటిఎఫ్ మినహా ఇతర సంఘాల వైఖరిపై తీవ్ర నిరసన తెలిపారు. నవంబర్ 4న యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్ల బాడ్జీలతో విధులను నిర్వహించి సాయంత్రం నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

శ్రీకాకుళంలో అప్రెంటీస్ పోరాటం విజయవంతం

అప్రెంటీస్, యస్.వి.వి సర్వీసు సమస్యలపై శ్రీకాకుళం జిల్లాలో 12 కేంద్రాలలో సదస్సులు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. జిల్లా ప్రధాన కార్యదర్శి గొంటి గిరిధర్ జిల్లా అధ్యక్షులు బి.భాస్కరరావులు పలు కేంద్రాలకు హాజరై సమ్మె, ప్రభుత్వ వైఖరి ఇతర ఉపాధ్యాయ సంఘాల తీరుపై ప్రసంగించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల నిర్వహణలో ఈ సదస్సులు జరిగాయి.
కార్డు క్యాంపెయిన్‌లో భాగంగా జిల్లాలో మొత్తంగా 4 వేల పోస్టు కార్డులను ముఖ్యమంత్రికి పోస్టు చేశారు.

పదవీ విరమణ సన్మానం

అక్టోబర్ 31న పదవీ విరమణ చేసిన రాజీవ్ గాంధీ మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు బొమ్మన భాస్కరరావును పెద్దాపురం పట్టణ యుటిఎఫ్ శాఖ ఘనంగా సన్మానించింది. పెద్దాపురం పట్టణ యుటిఎఫ్ అధ్యక్షుడు జి.వెంకట్రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముప్పనశ్యామలాంబ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది. తల్లి తండ్రుల తర్వాత ఉపాధ్యాయునికే ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వబడిందని అన్నారు. మున్సిపల్ కమీషనర్ దాసరి గోపాలకృష్ణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బిక్కిన వీర్రాజు, మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఎమ్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డివై. డిఈఓగా ఎంపికైన ఉపాధ్యాయినికి సన్మానం

తూర్పుగోదావరి జిల్లా కేశనకుర్రు పాలెం జడ్‌పి హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బస్వా వెంకటనర్సమ్మ ఎపిపియస్‌సి ద్వారా డివై. డిఈఓగా ఎంపికయ్యారు. తొలుత 98 డిఎస్‌సిలో యస్‌జిటిగా ఎంపికై పని చేస్తూ 2000 డిఎస్‌సిలో స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికైనారు. నవంబర్ 23న జరిగిన ఐ. పోలవరం యుటిఎఫ్ మండల మహాసభలో వెంకటనర్సమ్మను ఘనంగా సత్కరించారు. యుటిఎఫ్ సంక్షేమ పథకం జిల్లా గౌ॥ అధ్యక్షులు జి.చిట్టి బాబు, జిల్లా అధ్యక్షులు కె.సత్తిరాజు, జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసరావు, ఐ. పోలవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అప్పలస్వామి, బాలాజీ, సీనియర్ నాయకులు కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ కార్యకర్తలే ఉద్యమానికి ఊపిరి

యుటిఎఫ్ ఐ.పోలవరం మండల మహసభ సందర్భంగా చైతన్య సదస్సు పి.కృష్ణంరాజు అధ్యక్షతన మురమళ్ళ నందు జరిగింది. తూర్పుగోదావరి జిల్లా కుటుంబ సంక్షేమ పథకం గౌరవాధ్యక్షులు జి. చిట్టిబాబు "యుటిఎఫ్ ఉద్యమం కార్యకర్తల కర్తవ్యాలు" అనే అంశంపై ప్రసంగించారు. యుటిఎఫ్ ప్రత్యేకత గూర్చి వివరించారు. జిల్లా అధ్యక్షులు కె.సత్తిరాజు జాక్టో సమ్మె పరిణామాలు అనే అంశంపై మాట్లాడారు. జాక్టోలోని కొన్ని సంఘాలు ప్రభుత్వమాయలో పడి, ఉపాధ్యాయుల సమ్మెను నిర్వీర్యం చేశాయని ఆరోపించారు. సమస్యలు పరిష్కారమయ్యే దాకా యుటిఎఫ్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. అనంతరం మండల మహాసభ నిర్వహించబడింది.

నల్లగొండ జిల్లాలో పోరాట కార్యక్రమాలు

సమ్మె తదనంతర కర్తవ్యాలను వివరిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉపాధ్యాయుల సమ్మె తక్షణకర్తవ్యాలు అనే అంశంపై నల్లగొండ జిల్లాలోని 12 తాలూకా కేంద్రాలలో సదస్సులు జరిగాయి. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ పి. కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి ఎ. నర్సిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎన్. బలరాం, జిల్లా గౌరవాధ్యక్షులు పి.విద్యాసాగర్‌రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లక్‌పతినాయక్, కోశాధికారి సిహెచ్. రాములు తదితర జిల్లా కార్యదర్శులు పాల్గొని సమ్మె ఫలితాలు-తదనంతర పరిణామాలను వివరించారు. 17 నుండి 22 వరకు ముఖ్యమంత్రికి సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా నుండి 5,000 కార్డులు పోస్టు చేయించారు.

అప్రెంటీస్ సమస్యలు సాధించి తీరుతాం దాచూరి రామిరెడ్డి, యంఎల్‌సి

సమ్మె విరమించినా పోరాటం ఆపేదిలేదని యంఎల్‌సి రామిరెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా, పీలేరులో ప్రస్తుత విద్యారంగ పరిస్థితులు, నూతన సవాళ్ళు అనే అంశంపై జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వై. శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామిరెడ్డి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం ఉత్తుత్తి హామీలు ఇస్తూ కాలం గడిపేస్తోందని సమస్యలు మాత్రం బుట్ట దాఖలవుతున్నాయని అన్నారు. అందుకే సహనం కోల్పోయిన ఉపాధ్యాయులు సమ్మె బాట పట్టవలసి వచ్చిందని అన్నారు. 13 రోజులు సమ్మె చేసి ఏ ఒక్క సమస్య పరిష్కారం కాకుండా సమ్మె విరమించడాన్ని యుటిఎఫ్ వ్యతిరేకించిందని అన్నారు. విద్యా వ్యవస్థను నాశనం చేసే విధానాలపై పోరు సాగించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

వచ్చే ఎన్నికలలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, అప్రెంటీస్ కాలానికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాల్సిందేనని రామిరెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు రామచంద్ర రెడ్డి, కోశాధికారి కోదండరెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు డివిజన్‌లో సమ్మె

ప్రకాశం జిల్లా కందుకూరు డివిజన్‌లో ఉపాధ్యాయులు 13 రోజుల సమ్మె విజయవంతంగా నిర్వహించబడింది. జాక్టో డివిజన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు పి.జాన్ విలియం నేతృత్వంలో యుటిఎఫ్ కార్యకర్తలు సమ్మె సందర్భంగా నిర్వహించిన అన్ని పోరాట కార్యక్రమాలను విజయవంతం చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. వెంకట్రావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యం.వెంకటేశ్వరెడ్డి, యంఎల్‌సి వి.బాలసుబ్రహ్మణ్యంలు కందుకూరు సందర్శించి సమస్యలు, ప్రభుత్వ వైఖరిని వివరించి ఉపాధ్యాయులలో పోరాటా స్ఫూర్తిని నింపారు. వివిధ రాజకీయ పక్షాల నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు ఉపాధ్యాయులు పోరాట కార్యక్రమాలకు పూర్తి ఘీభావం ప్రకటించారు.

కడపలో అప్రెంటీస్ ఉపాధ్యాయుల సదస్సులు

కడప జిల్లాలో అప్రెంటీస్ ఉపాధ్యాయుల సదస్సులు రాయచోటి, రాజంపేట, జమ్మలమడుగు, కడప, పోరుమామిళ్ళ 5 ప్రాంతాలో నిర్వహించ బడినవి. ఈ సదస్సులలో అప్రెంటీస్_ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మిరాజా, కార్యదర్శులు వెంకట సుబ్బయ్య, భూషణయ్య, మృత్యుంజయ రాజు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమాన్ని చీల్చే కుట్రను తిప్పికొట్టండి ఆదిలాబాద్ జిల్లా మహాసభలో చుక్కా రామయ్య

సమస్యల సాధన కోసం ఉపాధ్యాయులు చేస్తున్న ఉద్యమానికి రాజకీయ రంగు పులిమి విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను సంఘటితంగా తిప్పి కొట్టాలని శాసన మండలిలో పిడిఎఫ్ చైర్మన్ ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య పిలుపునిచ్చారు. నవంబర్ 22న నిర్మల్‌లో జరిగిన ఆదిలాబాద్ జిల్లా విద్యా మహాసభలలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయ యంఎల్‌సిలు మాత్రమే మాట్లాడాలనటం తప్పని, గ్రాడ్యుయేట్ యంఎల్‌సిలు కూడా ఉపాధ్యాయుల ఓట్లతో గెలిచారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఉపాధ్యాయుల ఉద్యమాలకు పిడిఎఫ్ యంఎల్‌సిలు అండగా వుంటామన్నారు. వెనుక బడిన జిల్లాగా పేరున్న ఆదిలాబాద్ జిల్లాలో అపారమైన సహజ సంపద ఉన్నదని, వాటిని వెలికి తీసి వినియోగించడం ద్వారా ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచాలన్నారు. పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ యంఎల్‌సి డా॥ కె. నాగేశ్వర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా విద్యారంగంలో అభివృద్ధి సాధించటానికి ప్రత్యేక విద్యామండలిని ఏర్పాటు చేయాలన్నారు. సమాజానికి దిశా నిర్దేశం చేసే ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు జిల్లాలోని వనరులు, అవకాశాలను అధ్యయనం చేసి ప్రజలను చైతన్య పరచాలన్నారు. పార్లమెంటు సభ్యులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా విద్యాప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో సైతం విద్యాప్రమాణాల పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, వీరి సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహ-రించాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు, సమ్మె ఫలితాలు అనంతర పరిణామాలను వివరించారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు సిహెచ్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ సమ్మె విరమించినా సమస్యలు పరిష్కారమయ్యే దాకా పోరాటం ఆపేది లేదన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సి.కమల కుమారి నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఎ.అనురాధ జెఎసి డివిజన్ అధ్యక్షులు ఎం.సి.లింగన్న, ఆహ్వాన సంఘం అధ్యక్షులు షుకూర్, జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.స్వామిరెడ్డి, ఎం.వెంకట్, సహాధ్యక్షులు రాజేశ్వర్‌లు పాల్గొని మాట్లాడారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు మహాసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన టిఎల్ఎం ప్రదర్శన ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నది. అక్టోబర్ 31న ఉద్యోగ విరమణ పొందిన రాష్ట్ర కార్యదర్శి సి.కమల కుమారిని ఈ వేదికపై ఘనంగా సత్కరించారు. నిర్మల్ పట్టణంలో యుటిఎఫ్ కార్యాలయ భవనానికి శంఖుస్థాపన చేశారు. సాయంత్రం పట్టణంలో ఉపాధ్యాయులు భారీ ప్రదర్శన నిర్వహించారు.

మహబాద్ ప్రాంతీయ సదస్సు

నవంబర్ 13న యుటిఎఫ్ డోర్నకల్ అధ్యక్షులు నామా వెంకటేశ్వరరావు అధ్యక్షతన మహబూబాద్ ప్రాంతీయ మండలాల స్థాయి సదస్సు మహబూబాబాద్‌లో నిర్వహించబడింది. యుటిఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.సదానంద్ హాజరై సమస్యలు పరిష్కారమయ్యే వరకు యుటిఎఫ్ పోరాటం నిర్వహిస్తుందని అన్నారు.

ప్రభుత్వం కుయుక్తులు పన్ని జాక్టో సమ్మెను విరమింపజేసినా అప్రెంటీస్ ఉపాధ్యాయుల ఆగ్రహం చల్లారలేదని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఆవారి శ్రీనివాస్ మాట్లాడుతూ పోరాటాల మీద విశ్వాసంలేని వారే జాక్టోను సమ్మెనుండి విరమింపజేశారని అన్నారు. యుటిఎఫ్ అభిప్రాయాన్ని ముక్త కంఠంతో అప్రెంటీస్ ఉపాధ్యాయులు అభినందిస్తున్నారని అన్నారు. మహబూబాద్, డొర్నకల్, కురవి, కేసముద్రం మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబాద్‌లో మండల మహాసభలు

నవంబర్ 23న మహబూబాద్, కురవి, కేసముద్రం మండలాల మహాసభల సందర్భంగా మహబూబాద్ పట్టణంలో సదస్సు నిర్వహించబడింది. యుటిఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.సదానంద్ సభను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హజరైన యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి ప్రసంగిస్తూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని చీల్చటానికి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. సమ్మె సందర్భంగా ప్రభుత్వంతో జరిపిన చర్చల్లో విభేదించిన 3 సంఘాల పట్ల వివక్ష చూపటం సరికాదని అన్నారు. బదిలీలు, పదోన్నతులు వంటి ఉపాధ్యాయులందరికీ సంబంధించిన అంశాలపై అన్ని సంఘాలతో ఉమ్మడి సమావేశం నిర్వహించాల్సి యుండగా జాక్టోను, జాక్టోలో లేని మొత్తం 23 సంఘాలను ఒకసారి యుటిఎఫ్, డిటిఎఫ్, టి.ఎన్‌యుఎస్‌లతో మరోసారి, చర్చలు జరపాలని నిర్ణయించటం ప్రభుత్వ దుర్మార్గానికి నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం పన్నిన కుట్రలో పావులుగా మారొద్దని ఇతర సంఘాలకు హితవు పలికారు. జిల్లా అధ్యక్షులు ఎ. శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా సమ్మె

పశ్చిమ గోదావరి జిల్లాలో 13 రోజుల సమ్మె 90 శాతానికిపైగా జయప్రదం అయింది. జిల్లాలోని ఎయిడెడ్ ఉపాధ్యాయులు పాక్షికంగా పాల్గొన్నారు. మండల పరిషత్ పాఠశాలలు నూటికి నూరుశాతం సమ్మెలో పాల్గొన్నారు. ఉన్నత పాఠశాలలో 95 శాతానికి పైగా పాల్గొన్నారు. 25వ తేదిన జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద ఉపాధ్యాయ ఉద్యమ జిల్లా చరిత్రలో ఎన్నడు లేని విధంగా 4 వేలమందితో కలెక్టరేట్ ముట్టడి అపూర్వంగా జరిగింది. 26వ తేదిన అధికార పక్ష యంఎల్ఎలు 12 మంది ఇళ్ళముందు ధర్నాలు జరిగాయి. పెదపాడుపాడులో మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి మాగంటి బాబును ఘెరావ్ చేసారు. 27,28 తేదీల్లో యంఆర్ఓ కార్యాలయాలు వద్ద ధర్నాలు జరిగాయి. 29వ తేదిన ఆర్‌డిఓ కార్యాలయం వద్ద పికెటింగ్ జరిగింది. నాయకులను అరెస్టు చేశారు. 30వ తేదీన ముఖ్యమంత్రి పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటన సందర్భంగా ప్రివెంటివ్ యాక్ట్ కింద యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్‌సాబ్జీని అరెస్టు చేసి సాయంత్రం విడుదల చేసారు. సమ్మె 13 రోజులు యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు అగ్రభాగాన ఉండి సమ్మె జయప్రదం చేయడంలో ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు పొందారు.

గిరిజన ఉపాధ్యాయుడిని కాల్చి చంపిన మావోయిస్టులు

వరంగల్ జిల్లా ఏటూరు నాగారం మండలం యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి, గిరిజన ఉపాధ్యాయుడు కె. పగిడిరాజును నవంబర్ 27 రాత్రి కన్నాయిగూడెం గ్రామంలో మావోయిస్టులు దారుణంగా కాల్చి చంపారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల శంకర్రాజుపల్లిలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పగిడిరాజు గిరిజనుల హక్కుల రక్షణకోసం నిజాయితీగా పనిచేస్తున్న చురుకైన యువకుడు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రూపొందించిన అటవీ హక్కుల చట్టం ప్రయోజనాలపై గిరిజనులను చైతన్య వంతులను చేయటానికి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చేత మండల రిసోర్స్ పర్సన్‌గా నియమించబడ్డారు.



గిరిజనుల సాగులో గల పోడు భూముల వివరాలను సర్వే చేసి ఐటిడిఎకి అందజేసే పనిలో ఉన్నారు. గిరిజనుల కోసం పని చేస్తున్న గిరిజన ఉపాధ్యాయుడిని పోలీస్ ఇన్ఫార్మర్ అనే ముద్రవేసి మావోయిస్టులు హత్య చేయడాన్ని యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ అమానుష హత్యను నిరసిస్తూ ఏజన్సీ మండలాల ఉపాధ్యాయులు పాఠశాలలు మూసి వేసి హర్తాళ్ పాటించారు. హత్య వార్త తెలిసిన వెంటనే యంఎల్‌సి చుక్కా రామయ్య, యటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.సదానంద్, జిల్లా కార్యదర్శులు వాసుదేవ రెడ్డి, సమ్మారావులు ఏటూరు నాగారం వెళ్ళి పగిడిరాజు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడాల్సిన యువ కార్యకర్తను హత్య చేయడం తొందరపాటు చర్యగా పేర్కొన్నారు. అనంతరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారితోను, యస్‌పితోను చర్చించారు. పగిడి రాజు కుటుంబాన్ని ఆదుకోవాలని, ఆర్థిక సహాయం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అమెరికా కంటే హైదరాబాద్‌లోనే భూములు ప్రియం

ఎమ్మెల్సీ కె.నాగేశ్వర్

అమెరికాలో కంటే హైదరాబాద్‌లోనే భూములు కాని ఇళ్ళుకాని అధిక ప్రియమని ఎమ్మెల్సీ నాగేశ్వర్ అన్నారు. అమెరికాలో ఏర్పడ్డ ఆర్థిక సంక్షోభం కారణంగా అక్కడ ఇలాంటి పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. "ప్రపంచ ఆర్థిక సంక్షోభం పరిణామాలు" అనే అంశంపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తాండూరులో నవంబర్ 11న జరిగిన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. అమెరికా ఆర్థిక సంక్షోభ ప్రభావం మనదేశంపై తీవ్రంగా ఉందన్నారు. డాలర్ ధర పెరుగుతుంటే స్టాక్ మార్కెట్ పడి పోతుందన్నారు. పెట్రోల్ ధరలు తగ్గించాల్సిన ప్రభుత్వం సాకులు చెపుతోందని విమర్శించారు. ఆర్థిక సంక్షోభం ఎదురుకాకుండా విదేశి పెట్టుబడులను తగ్గించాలని సూచించారు. యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి నారాయణ, జిల్లా అధ్యక్షులు మాణిక్‌రెడ్డి, కార్యదర్శి మల్లారెడ్డి, స్థానిక విద్యావేత్తలు ప్రసంగించారు. యుటిఎఫ్ స్థానిక నాయకులు సి.పి.ఐ. సి.పి.ఎం. నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అప్రెంటీస్ సమస్య పరిష్కారమయ్యేంత వరకు నిరంతర పోరాటం

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షా 88 వేల మంది ఉపాధ్యాయుల అప్రెంటీస్ సర్వీసు పరిష్కారమయ్యేంత వరకు నిరంతర పోరాటం చేసి, సమస్య సాధించి తీరుతామని కలిసివచ్చే సంఘాలతో ఐక్య ఉద్యమానికి సిద్దమని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణ తెలిపారు. కర్నూల్‌లో నవంబర్ 16న జిల్లా అధ్యక్షుడు ఎన్.నరసింహుదు అధ్యక్షతన జిల్లా సదస్సు జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.నారాయణ మాట్లాడుతూ 13 రోజుల పాటు అప్రెంటీస్ టీచర్లందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేస్తే ప్రభుత్వానికి వత్తాసు పలికే కొంత మంది ఎమ్మెల్సీలు కొన్ని సంఘాలను ప్రభావితం చేసి సమ్మెను నీరుగార్చారని, అందుకే ప్రభుత్వ వైఖరితో యుటిఎఫ్ విభేధించిందని, అయినా రాజీపడకుండా సమస్య పరిష్కారమయ్యేదాక పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సురేష్ కుమార్ సహాధ్యక్షులు డి.రామశేషయ్య, కోశాధికారి బి.మాణిక్యం శెట్టి, జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు.

"మాజీ ప్రధాని వి.పి.సింగ్ అస్తమయం"



దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భారత మాజీ ప్రధాని విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ నవంబర్ 27న మరణించారు. 1931 జూన్ 25న దైయా జమీందారు కుటుంబంలో జన్మించిన వి.పి.సింగ్ దాదాపు ఏడాది పాటు అంటే 1989 డిసెంబర్ 2న 10వ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 1990 నవంబరు 10న ఆయన ప్రభుత్వం రాజకీయ కారణాలతో పతనమైంది. దేశంలో సంచలనం సృష్టించిన మండల్ కమీషన్‌ను విపిసింగ్ హయాంలోనే కేంద్రం ఏర్పాటు చేసింది. బిసిలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన ఈ కమిషన్ సిఫార్సులను కూడా విపిసింగ్ ప్రభుత్వమే ఆమోదించింది. సింగ్ మంచి చిత్రకారుడు, కవికూడా! విపిసింగ్ మృతికి యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

యుటియఫ్‌లో చేరిక

శ్రీకాకుళం జిల్లాలో సమ్మె తదనంతరం యుటిఎఫ్ వైఖరి పట్ల ఆకర్షితులైన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో యుటిఎఫ్‌లో చేరారు. కొత్తూరు, వీరఘట్టం, సరుబుజ్జిలి తదితర మండాలాలలో పిఆర్‌టియు, ఎపిటియఫ్, ఎపిపిటిఎ తదితర సంఘాల నుండి నాయకులు బి.అప్పలనాయుడు, ఆర్ఆర్ఎమ్. కొండలరావు, ఎస్. ధర్మారావు, ఎమ్.రమణయ్య, జె.జనార్ధనరావు తదితరుల నాయకత్వంలో 136 మంది ఉపాధ్యాయులు యుటిఎఫ్‌లో చేరారు. వారందరినీ యుటిఎఫ్ జిల్లా శాఖ అభినందించింది.

చెన్నుపాటి వర్ధంతి సభలు జరపండి

ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య 1968 డిసెంబర్ 9న మరణించారు. ఉన్నతమైన ఆశయాలతో ఉపాధ్యాయ సంఘాన్ని స్థాపించి, తన జీవితాన్నంతా పీడితోపాధ్యాయుల సంక్షేమం కోసం ధారబోసిన ధన్యజీవి కామ్రేడ్ లక్ష్మయ్య. రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ నెలాఖరుదాకా చెన్నుపాటి 40వ వర్ధంతి సభలను జరపడం ద్వారా ఆ మహనీయుని త్యాగాలను నేటి యువతరం ఉపాధ్యాయులకు ఎరుకపరుస్తూ స్ఫూర్తిని కలిగించేందుకు, ఆయన ఆశయాలు, పోరాటాల వారసత్వాన్ని కొనసాగించేందుకు పూనుకోవాలి.

జనవరి 12న మైనేని వర్ధంతి

ఐక్య ఉపాధ్యాయ వ్యవస్థాపక ప్రధాన సంపాదకులు, యుటియఫ్ అగ్రనాయకులు అమరజీవి మైనేని వెంకటరత్నం 1990 జనవరి 12న మరణించారు. రచయితగా, సాహిత్యకారునిగానే గాక, మంచి ఉద్యమ నాయకునిగా మైనేని సేవలు చిరస్మరణీయం. మైనేని 19వ వర్ధంతి సభలను 2009 జనవరి 12న అన్ని జిల్లా శాఖలు నిర్వహించాలి. ఆ సందర్భంగా ఔత్సాహిక రచయితలతో సాహిత్య గోష్టులు కూడా నిర్వహించే ప్రయత్నం చేయాలి.

రోడ్డు ప్రమాదంలో యుటిఎఫ్ సీనియర్ కార్యకర్త మృతి

రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం యుటిఎఫ్ శాఖ మాజీ అధ్యక్షులు ఇ.సత్తిరెడ్డి నవంబర్28న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గత సంవత్సరం రిటైరైన సత్తిరెడ్డి అంతకు ముందు 8 సంవత్సరాల పాటు మండల శాఖ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించి జిల్లాలో అత్యధిక సభ్యత్వం కలిగిన మండలంగా తీర్చి దిద్దారు. 2000 సంవత్సరంలో జిల్లా రజతోత్సవాలను ఆ మండలంలో నిర్వహించటంలోను, ప్రతి సంవత్సరం జనరల్‌ఫండ్ సేకరణలోను మంచి కృషి చేశారు. సత్తిరెడ్డి మరణం పట్ల యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.మాణిక్‌రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు పరుషోత్తమరావు, ప్రధానకార్యదర్శి డి.మల్లారెడ్డి, మండల అధ్యక్ష, ప్రధానకార్యర్శులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

2009
యుటియఫ్ డైరీ విడుదల

2009 సంవత్సరం యుటియఫ్ డైరీ సిద్ధమైంది. నాణ్యమైన పేపరు. అందమైన ప్రింటింగు, మన్నికైన బైడింగ్‌తో అవసరమైన సమాచారం పొందుపరచబడింది. డైరీతో పాటు పెద్దసైజు రంగుల వాల్ క్యాలెండర్, 2008లో విడులైన జి.ఓ.ల సంపుటి (అధ్యాపక దర్శిని 25) ఉచితం. కావలసిన వారు పూర్తి సొమ్ముకు ఐక్య ఉపాధ్యాయ ప్రచురణలు పేరిట తీసిన డిడిలను, ఇండెంటును యుటియఫ్ జిల్లా శాఖల ద్వారా చెన్నుపాటి భవన్ విజయవాడకు పంపితే కోరిన చిరునామాకు పార్సిల్ సర్వీస్ ద్వారా పంపగలము.

డైరీ వెల 85/-

పెద్ద వాల్ క్యాలెండర్ (విడిగా) వెల 10/-

స్టిక్కర్ క్యాలెండర్ వెల 2.50/-

మండల శాఖల ఆఫీస్ బేరర్లు - 2008-09

జిల్లా	మండలం పేరు	గౌరవాధ్యక్షులు	అధ్యక్షులు	[illegible]	ప్రధానకార్యదర్శి	కోశాధికారి
పశ్చిమగోదావరి	ఆకివీడు	ఎం. గోపాలరాజు	చందన ప్రభాకరరావు	పి. విజయకుమార్	గోడి శామ్యూల్‌రాజు	బి.ఎన్.వి.సత్యన్నారాయణ
కడప	పెనగలూరు	వై.వి. రమణారెడ్డి	ఎం. రామక్రిష్ణ	కె. శ్రీధర్ రావు	జి. ప్రేమ్‌కుమార్	ఎన్. గంగారాజు
ఖమ్మం	ఖమ్మం (టౌన్)	బి. వెంకన్న	ఎస్.కె. ఉద్దండు	బి. ఉదయశ్రీ	డి. కిషోర్	ఎం. ఉప్పలయ్య
	ఖమ్మం (అర్బన్)	బి. చార్లెస్	జె. కృష్ణరెడ్డి	కె. నాగేశ్వర్ రావు	ఎం. ఉపేందర్‌రావు	కె. లక్ష్మీనారాయణ
	తిరుమలపాలెం	ఎన్. సత్యనారాయణ	బి. వెంకన్న	కె. కృష్ణాప్రసాద్	ఎం. రవి కుమార్	పి. ప్రభాకర్
	కూసుమంచి	వి. అప్పారెడ్డి	బి. యాదగిరి	ఎన్.వి.కె.ప్రసాద్	డి. వెంకటేశ్వర్లు	పి. నిర్మల
	ఖమ్మం (రూరల్)	ఎం. నాగచందర్ రావు	కె. మంగయ్య	ఎ. లోకేశ్వర్ రావు	ఎ. రంగయ్య	కె. వేణు గోపాల కృష్ణ
	నేలకొండపల్లి	వి. భాస్కర రావు	టి. గిరీష్	ఎం. శేషగిరి	ఆర్.అరవింద్ కుమార్	టి. రమణ
	మధిర	ఎస్.కె. మీరాఖాన్	బి.వి. రాజేశ్వర్‌రావు	టి. వెంకటేశ్వర రావు	ఎస్.కె. నాగూర్ వలీ	పి. సత్యనారయణ
	బోనకల్	ఎన్. లక్ష్మీనారాయణ	జి. రామకృష్ణ	కె. పుల్లయ్య	వి. రాంబాబు	ఆర్. శ్రీనివాసరావు
	ఎర్రుపాలెం	టి. సాంబయ్య	బి. రామారావు	ఇ. వీరయ్య	ఆర్. బ్రహ్మారెడ్డి	ఎస్.కె. చాంద్‌పాషా
	చింతకాని	ఎస్.కె. హుసేన్‌సాహెబ్	పి. ముత్తయ్య	కె. అండమ్మ	బి. లక్ష్మీనారాయణ	బి. కోటేశ్వరరావు
	వైరా	ఎస్.వి. రమేష్	సిహెచ్. కృష్ణారావు	కె. భిక్షపతి	సర్వర్ బాబు	ఎస్.కె. రంజాన్
	కొణిజర్ల	బి. వీరన్న	ఎ. మన్మధరావు	కె. సత్యనారాయణ	జయరాజు	ఆర్. వెంకటేశ్వరరావు
	ఏన్కూరు	వై. మధుసూదన్‌రావు	యస్. నాగేశ్వర రావు	టి. భిక్షమయ్య	ఎస్.కె.ఎం.డి.గౌసుద్దీన్	కె. వెంకటరత్నం
	జూలూరుపాడు	బి. అబ్రహాం	అప్పారావు	ఎన్. లక్ష్మణరావు	సుధాకర్	కె. జమలయ్య
	సత్తుపల్లి	బి. బాలయ్య	ఆర్. వీరస్వామి	-	కె. సాంబశివరెడ్డి	సిహెచ్. శ్రీనివాసరావు
	వేంసూరు	బి. నరసింహారావు	యం.రాంప్రసాద్	యస్. వెంకటేశ్వర్లు	రంగారావు	జి. చంద్రశేఖర్
	పెనుబల్లి	డి. కృపానందం	యస్. వెంకటేశ్వర్‌రెడ్డి	కె.ఎల్. కాంతారావు	వి. వి. రామారావు	బి. కృష్ణారావు
	కల్లూరు	కె.సి. వెంకటేశ్వర్లు	బి. బాలాజీ	ఎం. రామచంద్రు	జిడిఎస్‌వి. రమణ	టి. వీరాస్వామి
	అశ్వారావుపేట	యువై.సుబ్రహ్మణ్యం	జె. మురళీమోహన్	ఆర్. రమేష్‌కుమార్	ఎ. రాములు	జె.వి. రామకృష్ణ
	దమ్మపేట	ఆర్. అజయ్ కుమార్	బాల నాగేశ్వరరావు	ఆర్. పద్మావతి	ఎ.ఎస్. ప్రకాశరావు	ఎఎల్‌వి. రాంబాబు
	ములకలపల్లి	డి. జోగయ్య	టి. శ్రీధర్	బి. శంకర్	బి. జానకి రాములు	ఎస్.కె.రహీముద్దీన్
	కుక్కునూరు	జి. వెంకటరెడ్డి	ఐ. నాగేశ్వర రావు	ఎన్. రమణయ్య	సత్యేంద్ర	పెంటయ్య
	చంద్రుగొండ	పి. రామనాథం	జి.ఎ.జయకర్	ఎం. విజయకుమార్	కె. సురేష్	వీరన్న
	ఇల్లందు	ఎస్. నాగేశ్వర రావు	రాములు	బి. ఇందిర	ఆర్. రామకృష్ణంరాజు	కె. శేషగిరి
	కామేపల్లి	కె.సి. దాస్	కె. శ్రీనివాసరావు	జి. ఉమాదేవి	వై. సుదర్శన్	టి.వి.నరసింహాస్వామి
	బయ్యారం	కె. సుధాకర్‌రావు	జె. రాంబాబు	డి. నాగేశ్వర రావు	బి. కృష్ణమూర్తి	వి.రమేష్
	టేకుపల్లి	జి. లింగానాయక్	డి. చరణ్‌దాస్	సిహెచ్. మంగతాయి	కిషోర్‌సింగ్	ఎస్. సురేష్
	కొత్తగూడెం(టౌన్)	ఎం. శ్రీనివాసరావు	జి. లక్ష్మణాచారి	ఎన్. యుగంధర్	షేక్. దస్తగిరి	ఏ. చందర్‌రావు
	కొత్తగూడెం (రూరల్)	డివిఎస్ఎన్. రెడ్డి	కె. రాంబాబు	ఎన్. కృష్ణ	ఎం. వెంకటేశ్వర్లు	ఎం. శ్రీనివాసరావు
	పాల్వంచ	జి. శ్రీనివాసరావు	ఎ. నర్సింహారావు	డి. శ్రీనివాస్	ఎస్. సురేష్ కుమార్	ఎస్.కె. లాల్‌సయ్యద్
	పినపాక	కె. ముత్తయ్య	సిహెచ్. లక్ష్మీనారాయణ	డి. వెంకటేశ్వర్లు	నందా	సిహెచ్. వెంకన్న
	గుండాల	బి. పాపారావు	ఎం. వెంకటేశ్వర్లు	ఇ. రాంబాబు	రాందాస్	డి. ఈర్యా
	మణుగూరు	పి. నాగేశ్వర రావు	కె. జగదీశ్వర్ రెడ్డి	బి. భద్రు	కె. సీతారామయ్య	హాతీరామ్
	అశ్వాపురం	బి. నాగేశ్వర రావు	ఎం. సత్యనారాయణ	బి. రాము	ఎస్. వెంకటేశ్వర్లు	బి. బావ్‌సింగ్
	బూర్గంపాడు	ఎం. కాంతయ్య	ఎం. జయరావు	బి. బాలు	సిహెచ్. రఘుకుమార్	బి. తారాచంద్
	దుమ్ముగూడెం	ఏ. కామేశ్వర రావు	వి. రంగయ్య	జె. గంగరాజు	బి. మంగ్యానాయక్	జి.వి. వ్యాస్
	చర్ల	ఇ.ఎన్. రాజు	ఎన్. వెంకటేశ్వర్లు	పి. నరసింహారావు	అనిల్ కుమార్	జె. బన్సీలాల్
	వెంకటాపురం	పి. అనంతరాములు	జి.వి. సత్యనారాయణ	డి. రామారావు	బి. శ్రీనివాస్	బి. లాల్‌సింగ్
	వాజేడు	పి. జనార్ధాన్ రావు	బి. జయేందర్	డి. శ్రీను	యస్. రవిబాబు	బి. బాలాజీ
	చింతూరు	కె. ప్రభాకర్	కె. నాగరాజు	కె. హరినాథ్	కె. వాసు	కె. ముత్తయ్య
	కూనవరం	వి. సైదులు	బి. రాజు	జి. భూషణ రావు	కె. సత్యనారాయణ	పి. కన్నారావు
	వి. ఆర్. పురం	పి. సత్యనారాయణ	యన్. రామకృష్ణ	ఎం. వెంకటేశ్వర్లు	బి. రవికుమార్	ఎం. రాంబాబు
నల్లగొండ	దేవరకొండ	జి. దామోదర్ రెడ్డి	ఎం. ధావుర్య	ఎం. అంజయ్య	మేదరి దీపక్	ఆర్. స్వామినాయక్
	గుండ్లపల్లి(డిండి)	జి. వాసుదేవులు	డి. రాజేందర్ రెడ్డి	పి. శ్రీను	పల్లె వెంకటయ్య	కె. లక్ష్మయ్య
	చందంపేట	దొడ్డి ఎల్లయ్య	పి. నాగేంద్రమ్మ	డి. శ్రీనివాస్	పి. మధుసూదన్ రెడ్డి	ఎల్. రాంరెడ్డి
	పి.ఏ. పల్లి	డి. బుచ్చయ్య	ఎం. రామస్వామి	డి. స్వామి	ఐ. శ్రీనివాస రవి	వై. శ్రీనివాస్
	చింతపల్లి	కె. భూపాల్‌రెడ్డి	వై. శ్రీరాములు	ఇ. హన్మంతు	పి. మురళి	బి. వెంకటేష్
	బొమ్మల రామారాం	డి.వి. ఋషి	ఎం. ఉపేందర్ రెడ్డి	పి. బిక్షమయ్య	ఇటికాల మల్లేశం	డి. ప్రసాదరావు
	సూర్యాపేట(ఎం)	బి. ఆడమ్	వై. వెంకటేశ్వర్లు	సిహెచ్. వెంకటేశ్వర్లు	జి.వి.రమణారావు	ఎన్. శ్రీనివాసరెడ్డి
	సూర్యాపేట(టి)	జి. రాజు	ఎం. నారాయణరెడ్డి	వి. భిక్షం	డి. యాకయ్య	కె. చినరుశురాములు
	చివ్వెంల	పి. నర్సరాజు	కె. వెంకన్న	వి. గంగారాజు	ఆర్. సత్యనారాయణ	బి. శ్రీరాములు
	పెన్‌పహాడ్	వై. అంజయ్య	ఏ. శ్రీనయ్య	పి. రమేష్	పి. వెంకట్‌రెడ్డి	టి. పూర్ణాచారి
	ఆత్మకూర్(ఎస్)	పి.జె.శిరీన్	వి. శ్రీనివాసు	సిహెచ్. మంగారెడ్డి	పి. నర్సయ్య	జి. నర్సయ్య
	జాజిరెడ్డిగూడెం	ఎస్. నర్సయ్య	ఆర్. నర్సయ్య	ఎన్. వెంకటయ్య	కె. కిషన్‌ప్రసాద్	వి. వెంకన్న

ప్రభుత్వ ఉత్తర్వులు

ఉపాధ్యాయుల నియామక నిబంధనలు -2008

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

The Andhra Pradesh Direct Recruitment of Teachers (Scheme of Selection) Rules, 2008 – Orders – Issued.

EDUCATION (SERVICES–VI) DEPARTMENT

G.O.Ms.No. 161 **Dated.06.12.2008**

ORDER:

The following notification shall be published in the Andhra Pradesh Gazette.

NOTIFICATION

In exercise of the powers conferred by Article 309 of the Constitution of India read with Sub Section (3) and (4) of section 26, Sub-section (3) and (4) of Section 51 and Section 59 of The Andhra Pradesh Panchayat Samithi's and Zilla Praja Parishads Act, (Andhra Pradesh Act XXXV of 1959) and third proviso to section 74 of the Andhra Pradesh Municipalities Act, 1965 and in exercise ofthe powers conferred in Section 78 and Section 99 of Act 1 of 1982, the Governor of Andhra Pradesh hereby makes the following rules for Direct Recruitment to the posts of Teachers in the schools of Andhra Pradesh.

RULES

1. SHORT TITLE AND APPLICATION:

1) These rules may be called the Andhra Pradesh Direct Recruitment for the posts of Teachers (Scheme of Selection) Rules, 2008.
2) These rules shall apply to all categories of teachers posts in Government, Zilla Praja Parishad, Mandal Praja Parishad, Integrated Tribal Development Agency, Municipalities, Municipal Corporation Schools and to such other categories of teacher posts in such other schools as may be notified by the Government from time to time.

2. DEFINITIONS:

In these rules, unless the context otherwise requires:

(1) "Appointing Authority" means.

(i) The District Educational Officer of the district concerned in respect of posts of teachers in Government Schools and Chief Executive Officers of Zilla Praja Parishad for the posts of teachers in Mandal Praja Parishads and Zilla Praja Parishads.

(ii) The Commissioner concerned Municipality/ Municipal Corporation in respect of posts of teachers in Municipality or Municipal Corporation Schools.

(iii) The Project Officer of the Integrated Tribal Development Agency concerned in respect of posts of teachers in ITDA Schools.

(2) "Chief Executive Officer" means the Chief Executive Officer of Zilla Praja Parishad appointed under section 186 of the Andhra Pradesh Panchayat Raj Act 1994 (Andhra Pradesh Act 13 of 1994); (3) "Collector" means any officer in-charge of a Revenue District;

(4) "Director of School Education" means the Officer in-charge of general education which includes Pre-Primary, Primary, Secondary, Non-formal and Teacher Education in the State;

(5) "District" means Revenue District;

(6) "District Educational officer" means the Officer in-charge of general Education which includes Pre-primary, Primary, secondary, Nonformal and teacher Education in the District;

(7) "Government" means the state Government of Andhra Pradesh.

(8) "Malpractice" means in relation to an examinee appearing for the written test, the unauthorized help from any person in any manner or from any material or from any source whatsoever or the unauthorized use of any telephonic, wireless or electronic or other instrument of gadget in any manner;

(9) "Mandal Praja Parishad" means a Mandal Praja Parishad constituted under section 148 of the Andhra Pradesh Panchayat Raj Act, 1994 (Andhra Pradesh Act 13 of 1994);

(10) "Mandal Praja Parishad Development Officer" means the officer appointed by that designation under section 168 of the Andhra Pradesh Panchayat Raj Act, 1994 (Andhra Pradesh Act 13 of 1994);

(11) "Municipality" means a municipality constituted under the Andhra Pradesh Municipalities Act 1965;

(12) "Municipal Corporation" means a municipal corporation constituted or deemed to have been constituted under any law relating to Municipal Corporation for the time being in force;

(13) "School" means a Primary School or Upper Primary School or a High School or a Special School for disabled; and

(14) "Zilla Praja Parishad" means a Zilla Praja Parishad constituted under the provisions of the Andhra Pradesh Panchayat Raj Act, 1994 (Act 13 of 1994).

3. METHOD OF RECRUITMENT:

The Recruitment shall be through a selection process consisting of Written Test, and other criteria stipulated by the Government from time to time. The total marks shall be 100 (One Hundred). The details of allocation of marks for written test and weight-age to different aspects for different categories of posts shall be as decided by the Government from time to time.

4. QUALIFICATIONS

(1) A candidate for selection to these posts shall possess academic and professional/ Training qualifications as mentioned in Rule 4, Rule 5 and Rule 6 as the case may be.

(2) The certificate issued by an institution/University shall not be taken into consideration if the said institution/ University does not have Permission/Recognition of NCTE/UGC respectively as per Law.

School Assistants:-

(a) **School Assistant (Mathematics)**:-

Must possess a Bachelor's Degree with Mathematics as the main subject OR one of three equal optional subjects and a B.Ed degree with Mathematics as a methodology subject. The certificate or degree awarded to Single Subject candidates shall not be regarded as equivalent to Bachelors Degree.

(b) School Assistant (Physical Sciences) :-

A Bachelors Degree with Physics and Chemistry as optional subjects or one of the two as main and the other as subsidiary/ancillary Subject and a B.Ed. Degree with Physical Science / Physics / Chemistry as a methodology subject.

(c) School Assistant (Biological Science) :-

A Bachelors Degree with Botany and Zoology as optional subjects or one of the two as main and the other as subsid-

iary subject and a B.Ed. Degree with Biological Science or Natural Sciences / Botany / Zoology as a methodology subject.

(d) School Assistant (Social Studies) :-

A Bachelors Degree with two of the following subjects as optional one of them as a main and the other one as a subsidiary subject -

i) History ii) Economics iii) Geography iv)Political Science v) Public Administration vi)Sociology vii) Commerce and a B.Ed. Degree with Social Studies/ Geography/ History/ Social Sciences as a methodology subject.

(e) School Assistant (English) :-

A Bachelors Degree with English as the main subject or one of the optional subjects or a Post Graduate Degree in English and a B.Ed Degree with English as methodology subject or Post Graduate certificate in Teaching of English or Post Graduate Diploma in Teaching of English.

(f) School Assistant (Telugu) :-

Must possess a Bachelor's Degree with Telugu as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language in Telugu (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Telugu and B.Ed with Telugu as methodology Subject or Telugu Pandit Training or its equivalent.

(g) School Assistant (Hindi) :-

Academic qualifications :-

Must posses Bachelor's degree with Hindi as one of the full elective subject or Bachelor's Degree in Oriental Language in Hindi (B.O.L) or Praveena of Dakshina Bharat Hindi Prachar Sabha or Vidwan of Hindi Prachara Sabha, Hyderabad or any other equivalent recognized qualification in Hindi (BA degree Standard) or Post Graduate Degree in Hindi and along with any one of the following training qualifications.

TRAINING QUALIFICATIONS:

Sl. No.	Course Title	Institution	Govt. Order
1. -	B.Ed with Hindi as Methodology	Any recognized university and NCTE	----
2.	B.Ed (HindiMedium)	Dakshina Bharata Hindi Prachar Shabha, Hyd.	GO.No.68 Dt. 10.03.95
3.	Pracharak Degree and Bachelor of Edn.	Dakshina Bharata Hindi Prachar Shabha, Madras.	GO.No.90 Edn.Dt. 6.2.74
4.	Pracharak (including Praveena) Diploma	Dakshina Bharata Hindi Prachar Shabha, Madras.	As per A.P. Edn. Rules.
5.	Pracharak Diploma	Hindistani Prachara Shabha, Wardha.	-do-
6.	Sikshana Kala Praveena-Diploma	Akhila Bharateeya Hindi Parishad Agra.	-do-
7.	Hindi Shikshak (including Hindi Vidwan Diploma)	Hindi Prachara Sabha Hyderabad.	-do-
8.	Hindi Pandits Training Certificate	Issued by the Commissioner for Govt.Examination, A.P.	-do-
9.	Hindi Shikshan Parangat Shikshan Nishnat	Kendriya Hindi Shikshnak	GO.No.1504 Edn.Dt.11.6.64

(h) School Assistant (Urdu) :-

Must possess a Bachelor's Degree with Urdu as the main subject or one of the three equal optional subjects or a Bachelor's Degree in Oriental Language with Urdu (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Urdu and B.Ed with Urdu as methodology or Urdu Pandit Training or equivalent.

(i) School Assistant (Kannada) :-

Must possess a Bachelor's Degree with Kannada as the main subject or one of the three equal optional subjects or Bachelor's degree in Oriental Language with Kannada (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Kannada and B.Ed with Kannada as methodology or Kannada Pandit Training or its equivalent.

(i) School Assistant (Tamil) :-

Must possess a Bachelor's Degree with Tamil as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language with Tamil (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Tamil and B.Ed with Tamil as methodology or Tamil Pandit Training or its equivalent.

(k) School Assistant (Oriya) :-

Must possess a Bachelor's Degree with Oriya as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language with Oriya (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Oriya and B.Ed with Oriya as methodology or Oriya Pandit Training or its equivalent.

(l) School Assistant (Marati) :-

Must possess a Bachelor's Degree with Marati as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language with Marati (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Marati and B.Ed with Marati as methodology or Marati Pandit Training or its equivalent.

(l) School Assistant (Bengali) :-

Must possess a Bachelor's Degree with Bengali as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language with Bengali (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Bengali and B.Ed with Bengali as methodology or Bengali Pandit Training or its equivalent.

(n) School Assistant (Sanskrit) :-

Must possess a Bachelor's Degree with Sanskrit as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language with Sanskrit (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Sanskrit and B.Ed with Sanskrit as methodology or Sanskrit Pandit Training or its equivalent.

(o) School Assistant (Physical Education) :-

Must possess a Bachelor's Degree or its equivalent and a Bachelor's Degree in Physical Education or its equivalent or M.P.Ed.

Secondary Grade Teachers and equivalent cadres

(a) Secondary Grade Teacher :-

Must possess Intermediate Certificate issued by the Board of Intermediate Education, Andhra Pradesh and D.Ed. Certificate issued by the Director of Government Examinations, Andhra Pradesh.

OR

Must possess a Bachelor's Degree and a B.Ed. (**Subject to the outcome of Review Petition filed in W.P.M.P.No.3030/2008 in W.P.No.12800/2007 & batch in the High Court of Andhra Pradesh and SLP No, 27031/2008) filed in the Supreme Court**

(b) Language Pandit (Telugu) :-

Must possess a Bachelor's Degree with Telugu as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language in Telugu (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Telugu and B.Ed with Telugu as methodology or Telugu Pandit Training or its equivalent.

(c) Language Pandit (Hindi) :-

Academic qualifications :-

Must posses Bachelor's degree with Hindi as one of the full elective subject or Bachelor's Degree in Oriental Language in Hindi (B.O.L) or Praveena of Dakshina Bharat Hindi Prachar Sabha or Vidwan of Hindi Prachara Sabha, Hyderabad or any other equivalent recognized qualification in Hindi (BA degree Standard) or Post Graduate Degree in Hindi and along with any one of the training qualifications.

Sl. No.	Course Title	Institution	Govt. Order
A	Madhyama	Hindi Sahitya Sammelan (Visarada) Alahabad	GO.No.1415 Edn.Dt:22.07.70.
B	Ratna	Rashtrabhash Prachar Samiti, Warda	-do-
C	Praveen	Dakshina Bharata Hindi Prachar Sabha, Madras	-do-
D	Sahityalankar	Hindi Vidyapeet, Deoghar	-do-
E	Pandit	Maharashtra Bhasha Sabha, Poona	-do-
F	Vidwan	Hindi Prachar Sabha,Hyderabad	-do-
G	Sevak	Gujarat Vidyapeeth, Ahmedabad.	-do-
H	Visharad Diploma	Dakhina Bharata Hindi Prachar Sabha, Madras.	**As per A.P Educational Rules**
I	Sahitya Ratna Diploma	Hindi Sahitya Sammelan,Allahbad	-do-
J	Vidwan	Madras University	-do-
K	Bhasha Praveena Title (Hindi)	Andhra University	-do-
L	Sahitya Bhushan	Hindi Vidyapeet Deoghar	-do-
M	Sastry Degree	Sri Kasi Vidya Peeth,Benaras.	-do-
N	Hindi Kovid Degree	Sri Kasi Vidya Peeth,Benaras	-do-
O	Bharatiya Hindi Parangat Diploma	Akila Bharateeya Hindi Parishad, Agra	-do-
P	Hindi Bhushan Diploma	Hindi Prachar Sabha, Hyderabad	-do-
Q	B.A. or Bachelor in Oriental Language in Hindi (B.O.L.)or M.A in Hindi.	Any recognized university with Hindi as special subject	

TRAINING QUALIFICATIONS :

B.Ed with Hindi as methodology	Any recognized university and NCTE	
B.Ed (Hindi Medium)	Dakshina Bharata Hindi Prachar Sabha,Hyderabad	GO.Ms.No.68 Edn.Dt 10-3-95
Prachrak (including Praveena) Diploma	Dakshina Bharat Hindi Prachar Sabha, Madras.	As per **A.P Edn. Rules**
Pracharak Diploma	Hindistani PracharSabha, Wardha.	-do-
Sikshana Kala Praveena -Diploma	Akhila Bharateeya Hindi Parishad, Agra	-do-
Hindi Shikshak (including Hindi Vidwan Diploma)	Hindi Prachara Sabha Hyderabad	-do-
Hindi Pandits Training Certificate	Issued by the Commissioner for Government Examinations, Andhra Pradesh	-do-
Hindi Shikshan Parangat Hindi Shikshan Nishnat	Kendriya Hindi Shikshnak	GO.No. 1504, Edn Dt:11-6-1964

(d) Language Pandit (Urdu) :-

Must possess a Bachelor's Degree with Urdu as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language in Urdu (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Urdu and B.Ed with Urdu as methodology or Urdu Pandit Training or its equivalent.

(e) Language Pandit (Kannada) :-

Must possess a Bachelor's Degree with Kannada as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language in Kannada (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Kannada and B.Ed with Kannada as methodology or Kannada Pandit Training or its equivalent.

(f) Language Pandit (Oriya) :-

Must possess a Bachelor's Degree with Oriya as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language in Oriya (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Oriya and B.Ed with Oriya as methodology or Oriya Pandit Training or its equivalent.

(g) Language Pandit (Marati) :-

Must possess a Bachelor's Degree with Marati as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language with Marati (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Marati and B.Ed with Marati as methodology or Marati Pandit Training or its equivalent.

(h) Language Pandit (Gujarathi) :-
Must possess a Bachelor's Degree with Gujarathi as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language with Gujarathi (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Gujarathi and B.Ed with Gujarathi as methodology or Gujarathi Pandit Training or its equivalent.

(i) Language Pandit (Tamil) :-
Must possess a Bachelor's Degree with Tamil as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language with Tamil (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Tamil and B.Ed with Tamil as methodology or Tamil Pandit Training or its equivalent.

(j) Language Pandit (Bengali) :-
Must possess a Bachelor's Degree with Bengali as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language with Bengali (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Bengali and B.Ed with Bengali as methodology or Bengali Pandit Training or its equivalent.

(k) Language Pandit (Sanskrit) :-
Must possess a Bachelor's Degree with Sanskrit as the main subject or one of the three equal optional subjects or Bachelor's Degree in Oriental Language with Sanskrit (B.O.L) or its equivalent or a Post Graduate Degree in Sanskrit and B.Ed with Sanskrit as methodology or Sanskrit Pandit Training or its equivalent.

(l) Physical Education Teacher :-
Must possess Intermediate Certificate issued by the Board of Intermediate Education, Andhra Pradesh and an under graduate diploma in Physical Education (U.G.D.P.Ed.)

OR

Must possess a Bachelor's Degree and a B.P.Ed or M.P.Ed.

- 10 -

ADDITIONAL QUALIFICATIONS FOR THE POSTS NOTIFIED IN SCHOOLS FOR BLIND / DEAF AND DUMB:
Must possess a certificate / Diploma/Degree in Teaching for Blind / Deaf and Dumb in addition to the academic qualifications prescribed for the said posts.

NOTE:- (1) The candidates who have passed SSC Examination in the concerned medium or with the concerned Language as First Language are eligible to apply to the posts in the concerned medium or the candidates who have passed the examination of Higher standards in the concerned first language / medium are also eligible to apply to the posts in that medium.

(2). Candidate with higher qualifications may also be eligible for selection, Provide he/she studied the required subjects for the posts he/she applied at Bachelor degree level.

Example1: A candidate who intends to apply for the post of SA(Biological science) should have studied both Botany and Zoology subjects either at graduation level or **one of the above two at graduation level and the other subject at Post graduation level.**

Example2: A candidate who intends to apply for the post of SA (Social Studies) should have studied at least one of the following mentioned subjects at graduation level and the other at Post graduation level. either at graduation level or one of the above two at graduation level and the other subject at Post graduation level.

i) History ii) Economics iii) Geography iv) Political science v) Public Administration vi) Sociology.

5. SELECTION COMMITTEE:
There shall be a District Selection committee for each district, consisting of the following:

(1) District Collector	Chairman
(2) District Educational Officer	Secretary
(3) Chief Executive Officer, Zilla Praja Parishad One of the Commissioners of Municipalities / Municipal Corporation In the District nominated by the District Collector, Project Officer, Integrated Tribal Development Agency (ITDA) (in the District having Scheduled areas) as the case may be	Members

6. TIME SCHEDULE FOR RECRUITMENT OF TEACHERS:
The Director of School education shall issue the time schedule and notification and publish the results of written test of recruitment of teachers under these rules.

7. NOTIFICATION OF VACANCIES:
